# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | TGTEL/25/A1737 | వాస్తవాలే వార్తలుగా..

29.8.2025 శుక్రవారం Friday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 78 | పేజీలు : 16 Pages : 16 | వెల రూ. 2.00 | Published from : Hyderabad Circulated to : Telangana



రిపోర్టర్లు కావలెను

జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి నేటి సాక్షి ఆహ్వానం పలుకుతుంది.

తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిలో రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లకు కాల్ చేసి సంప్రదించగలరు.

9119949944

7897222788 - 7897222789


# జలవిలయం



## గోదావరి జలాల తరలింపులో శ్రీపాద కీలకం

- మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారంలలో నీరు నిల్వ అసాధ్యం
- ఈ మూడింట్లో నిర్మాణ, నిర్వహణ లోపాలు ఉన్నాయి
- కూలిపోయిన ప్రాజెక్టు, నిలబడిన ప్రాజెక్టుకు మధ్య తేడా అదే
- అల్లుడు స్వాతిముత్యం.. మామ ఆణిముత్యం అంటూ సెటైర్లు
- వరద ప్రభావిత ప్రాంతాల్లో సీఎం రేవంత్ ఏరియల్ సర్వే

**పెద్దపల్లి, ఆగస్టు 28:** గోదావరి జలాలను తెలంగాణలో ఎక్కడికి తరలించాలన్నా ఎల్లంపల్లి ప్రాజెక్టు కీలకమైనదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్‌తో కలిసి వరదప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహించారు. కామారెడ్డి, మెదక్, సిద్దిపేట, నిజామాబాద్, పెద్దపల్లి జిల్లాల్లో వచ్చిన వరదలతో పలువురు చిక్కుకుపోయారు. ఈ నేపథ్యంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గురువారం ఏరియల్ సర్వే నిర్వహించారు. అనంతరం శ్రీపాద ఎల్లంపల్లిని పరిశీలించారు.

మిగతా 2 లో



## వరదల్లో చిక్కుకున్న ఐదుగురిని కాపాడిన ఆర్మీ



- అల్పపీడనంతో అతలాకుతలం
- కామారెడ్డి, మెదక్ జిల్లాల్లో తీరని నష్టం
- రోడ్లు, కల్వర్టులకు గండ్లు..రాకపోకలు అంతరాయం
- నీట మునిగిన దాదాపు అన్ని పంటలు
- ఊళ్లన్నీ చెరువుల్లా మారడంతో ప్రజల అవస్థలు
- డ్రోన్ల ద్వారా ఆహార పొట్లాల అందచేత
- ముమ్మరంగా సహాయక కార్యక్రమాలు
- జంటజలాశయాలకు భారీగా వరద
- హిమాయత్ సాగర్ నాలుగు గేట్లు ఎత్తివేత
- నిండుకుండలా హుస్సేన్ సాగర్

వివరాలు లోపలి పేజీల్లో

అల్పపీడనం అతలాకుతలం చేసింది. అల్పపీడన ప్రభావంతో కామారెడ్డి, మెదక్, నిర్మల్ జిల్లాల్లో మంగళవారం రాత్రి నుంచి బుధవారం రాత్రి వరకు కుంభవృష్టి కురియడంతో భారీ నష్టం జరిగింది. చెరువుల, కాలువులు పొంగిపొర్లాయి. కల్వర్లు, రోడ్లు తెగాయి. ముఖ్యంగా కామారెడ్డి, మెదక్ జిల్లాలు భారీ వర్షాలతో ఉక్కిరిబిక్కిరి అయ్యాయి. తెలంగాణలోని పలు ప్రాంతాల్లోనూ అత్యంత భారీ వర్షాలు కురిశాయి. భారీ వర్షాల నేపథ్యంలో కామారెడ్డి, మెదక్ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేశారు. కామారెడ్డి జిల్లాలో కురిసిన భారీ వర్షాలు బీభత్సం సృష్టించాయి. వాగులు, వంకలు పొంగిపొర్లాయి. పంట పొలాలు, నివాస ప్రాంతాలు చెరువులను తలపించాయి. దాదాపు పంటలన్నీ దెబ్బతిన్నాయి.

## ప్రతి జంటా ముగ్గురిని కనాలి

జనాభా తగ్గకుండా కాపాడుకోవాలి

ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్



## రేవంత్ నీరో చక్రవర్తి



- ప్రజలు ఇబ్బందులు పడుతున్నా పట్టింపులేదు
- వరదలు ముంచెత్తుతున్నా మూసీ, క్రీడలపై సమీక్షలా?
- సీఎంపై కేటీఆర్‌ఫైర్

## బాధితులకు తక్షణ సాయం అందించాలి



- కామారెడ్డి వరద ప్రాంతాల్లో మంత్రి సీతక్క పర్యటన
- స్థానిక ప్రజలతో మాట్లాడి పరిస్థితి సమీక్ష



## హైదరాబాద్‌కు బీచ్

రూ.225కోట్ల వ్యయంతో త్వరలో తీసుకరాబోతున్న సీఎం

**హైదరాబాద్, ఆగస్టు 28 :** రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో ఆర్టిఫిషియల్ బీచ్‌ను ఏర్పాటు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తుంది. ఈ క్రమంలోనే నగర శివారులోని కొత్వాల్‌గూడలో ఆర్టిఫిషియల్ బీచ్ నిర్మాణానికి ప్రభుత్వం ఆమోదం తెలిపింది. సుమారు 35 ఎకరాల్లో రూ. 225కోట్ల వ్యయంతో డిసెంబర్ నుంచి దీని నిర్మాణం మొదలుకానున్నట్లు సమాచారం. బీచ్‌లో ఫ్లోటింగ్ విల్లాస్, లగ్జరీ హొటళ్లు, వేవ్ పూల్స్, థియేటర్లు, ఫుడ్ కోర్టులు వంటివి చేర్చనున్నట్లు తెలుస్తోంది. ఈ బీచ్ నిర్మాణం వల్ల నగరానికి మరింత మంది పర్యాటకులు వచ్చే అవకాశం ఉంది. ఇది హైదరాబాద్‌కు ఒక కొత్త అధ్యాయాన్ని ప్రారంభిస్తుందని చెప్పవచ్చు.



## గేట్లపై నుంచి వరద ప్రవాహం

- వరదను తట్టుకున్న 103 ఏళ్ల నాటి పోచారం ప్రాజెక్టు
- డ్యామ్ తెగిపోతుందేమోనని రాత్రంతా టెన్షన్
- వరద తగ్గడంతో తప్పిన ముప్పు
- ఇది గర్వించదగ్గ సమయం అన్న మంత్రి ఉత్తమ్ ప్రకటన

**కామారెడ్డి ,ఆగస్టు 28:** కామారెడ్డి జిల్లా నాగిరెడ్డిపేట మండలంలోని పోచారం డ్యామ్ సామర్థ్యానికి మించి వరద పోటెత్తడంతో గేట్లు తెరిచి ఉంచినా డ్యాంపై నుంచి వరద ఉప్పొంగింది. భయానకంగా ప్రవహిస్తున్న వరదతో బుధవారం రాత్రి అంతా పరిసర ప్రాంతాల ప్రజలు టెన్షన్‌తో గడిపారు. కట్ట తెగే ప్రమాదం పొంచి

మిగతా 3 లో

## తెలంగాణ సీఎస్ సర్వీసు పొడిగింపు

- తెలంగాణ ప్రభుత్వం విజ్ఞప్తి
- కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు
- మార్చి వరకు రామకృష్ణారావు కొనసాగింపు



నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# అల్పపీడనంతో అతలాకుతలం



### కామారెడ్డి, మెదక్ జిల్లాల్లో తీరని నష్టం
### రోడ్లకు గండ్లు.. రాకపోకలు అంతరాయం
### ముమ్మరంగా సహాయక కార్యక్రమాలు

**నిజామాబాద్, ఆగస్ట్ 28:** అల్పపీడనం అతలాకుతలం చేసింది. అల్పపీడన ప్రభావంతో కామారెడ్డి, మెదక్, నిర్మల్ జిల్లాల్లో మంగళవారం రాత్రి నుంచి బుధవారం రాత్రి వరకు కుంభవృష్టి కురియడంతో భారీ నష్టం జరిగింది. చెరువుల, కాలువులు పొంగిపొర్లాయి. కల్వర్లు, రోడ్లు తెగాయి. ముఖ్యంగా కామారెడ్డి, మెదక్ జిల్లాలు భారీ వర్షాలతో ఉక్కిరిబిక్కిరి అయ్యాయి. తెలంగాణలోని పలు ప్రాంతాల్లోనూ అత్యంత భారీ వర్షాలు కురిశాయి. భారీ వర్షాల నేపథ్యంలో కామారెడ్డి, మెదక్ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేశారు. కామారెడ్డి జిల్లాలో కురిసిన భారీ వర్షాలు బీభత్సం సృష్టించాయి. వాగులు, వంకలు పొంగిపొర్లాయి. పంట పొలాలు, నివాస ప్రాంతాలు చెరువులను తలపించాయి. దాదాపు పంటలన్నీ దెబ్బతిన్నాయి. కామారెడ్డి -భిక్కనూర్ మార్గంలో రైలు పట్టాల కింద వరద పోటెత్తడంతో భారీ గండిపడింది. దీంతో అధికారులు రైళ్ల రాకపోకలను నిలిపివేశారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో వాగు పొంగడంతో కార్లు వరద ప్రవాహంలో కొట్టుకుపోయాయి. హౌసింగ్ బోర్డు కాలనీలో ఇళ్లలోకి నీరు చేరడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. కామారెడ్డి, మెదక్ జిల్లాలో భారీ వర్షాల నేపథ్యంలో గురువారం ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు అధికారులు సెలవులు ప్రకటించారు. మెదక్, నిర్మల్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణశాఖ పేర్కొంది. మరోవైపు భారీ వర్షాల దృష్ట్యా తెలంగాణ వర్సిటీ పరిధిలో పరీక్షలు వాయిదా పడ్డాయి. శుక్రవారం యథాతథంగా పరీక్షలు నిర్వహించనున్నట్లు వీసీ యాదగిరిరావు పేర్కొన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో అధికంగా వరద రావడంతో పోచారం ప్రాజెక్టు కట్ట కోతకు గురి అయింది. దోమకొండ మండలం సంగమేశ్వర్ ఎడ్లకట్ట వాగు సమీపంలో వరదలో చిక్కుకొని కారుతో సహా తండ్రీకొడుకులు వాగులో కొట్టుకుపోయారు. దోమకొండకు చెందిన ఆర్ఎంపీ డాక్టర్ మేక చిన్న హరిశంకర్, ఆయన కుమారుడు మహేశ్ తమ కారులో.. గోడకూలి మృత్యువాత పడ్డ తన మేనల్లుడి అంత్యక్రియల కోసం వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. కారుపై కూర్చొని సాయం చేయాలంటూ సైగలు, అరుపులు చేశారు. ఇది గమనించిన సంగమేశ్వర్ గ్రామస్థులు జేసీబీ సాయంతో కాపాడేందుకు ప్రయత్నించారు. కానీ సాధ్యం కాలేదు. ప్రవాహంలో కొట్టుకుపోతూ చివరకు చెట్టును పట్టుకొని అలాగే ఉండిపోయారు. దాదాపు 9 గంటల నరకయాతన అనుభవించిన అనంతరం వరద ఉధృతి తగ్గడంతో వ్యవసాయ భూముల నుంచి పాక్కుంటూ బయటకు వచ్చారు. వారు సురక్షితంగా బయటపడటంతో గ్రావ స్థులు ఊపిరి పీల్చుకున్నారు. కామారెడ్డి-ఎల్లారెడ్డి మార్గంలో లక్ష్మాపూర్ గ్రామం వద్ద రోడ్డు కోతకు గురైంది. రాజంపేట మండల కేంద్రంలో వర్షానికి గోడ కూలి యువ వైద్యుడు మృతి చెందాడు. రాజంపేటకు చెందిన వినయ్ (28) గుండారం పల్లె దవాఖానాలో వైద్యుడిగా పని చేస్తున్నారు. భారీ వర్షానికి రాజంపేటలోని దేవుని చెరువు కట్ట తెగి వినయ్ ఇంట్లోకి వరద నీరు చేరింది. నీటిని బయటకు మళ్లించేందుకు గడ్డపారతో గోడకు రంధ్రం చేస్తుండగా ప్రమాదవశాత్తూ గోడ కూలి మీద పడటంతో వైద్యుడు వినయ్ అక్కడికక్కడే మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.కామారెడ్డి జిల్లా తిమ్మారెడ్డిలోని కల్యాణి వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. వాగుపై బొగ్గు గుడిసె సమీపంలో బ్రిడ్జి నిర్మాణ పనులు చేపడుతున్న ఆరుగురు కార్మికులు వరదలో చిక్కుకున్నారు. ఈ వరద కారణంగా కామారెడ్డి- భిక్కనూర్ సమీపంలో రైలు పట్టాల కింద గండిపడింది. దీంతో రైళ్ల రాకపోకలు నిలిచిపోయాయి. గురువారం ఆదిలాబాద్, నిర్మల్, కుమురంభీం జిల్లాల్లోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలకు అధికారులు సెలవులు ప్రకటించారు. కడెం ప్రాజెక్టు నాలుగు గేట్లు ఎత్తి 20వేల క్యూసెక్కుల నీటిని కిందికి విడుదల చేస్తున్నారు. సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం ఎగువ మానేరు ప్రాజెక్టు వద్ద చిక్కుకున్న వారికోసం డ్రోన్ సహాయంతో ఆహార పదార్థాల చేరవేత చేపట్టారు. అల్పపీడన ప్రభావంతో మెదక్ జిల్లాలో భారీ వర్షాలు దంచికొట్టాయి. దీంతో వరద ఉధృతికి వాగులు, వంకలు పొంగిపొర్లాయి. హవేలిఘనపూర్ మండలం రాజపేటతండాలోని వాగులో 10 మంది స్థానికులు చిక్కుకుపోయారు. అధికారుల సూచనతో లెఫ్టినెంట్ కల్నల్ నిఖిల్ ఆధ్వర్యంలో ఆర్మీ బృందం రంగంలోకి దిగింది. 30 మంది జవానులు రాజాపేటకు చేరుకొని సహాయ చర్యలు చేపట్టారు. పాపన్నపేట మండలం ఎల్లాపూర్ వంతెన వద్ద మంజీరా నది ఉధృతంగా ప్రవహిస్తోంది. నది ప్రవాహదాటికి వంతెన పైకి వరద నీరు చేరింది.

### వరద ముంచెత్తడంతో గ్రామాలు ఖాళీ

భారీ వర్షాల కారణంగా కామారెడ్డి జిల్లాలోని పలు గ్రామాలను వరద ముంచెత్తుతోంది. ఈక్రమంలో దోంగ్లి మండలంలోని సిర్పూర్, హాసన్ టాక్లి, పెద్దటాక్లి గ్రామాల్లోని ప్రజలు ఇళ్లు ఖాళీ చేసి ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయారు. పొరుగు గ్రామాల్లోని తమ బంధువుల ఇళ్లలో తలదాచుకుంటున్నారు. చిన్నారులు, వృద్ధులు మద్నూర్ మండలంలోని మిర్జాపూర్ (సలాబత్ పూర్) ఆంజనేయస్వామి ఆలయంలో తలదాచుకున్నారు. పెద్ద టాక్లీలోని కొన్ని కుటుంబాలు దోంగ్లి మండల కేంద్రానికి వెళ్లాయి. సిర్పూర్‌లో 246, పెద్దటాక్లిలో 190, హాసన్ టాక్లిలో 120 కుటుంబాల వారు తమ ఇళ్లకు తాళాలు వేశారు. పిట్లం మండలం కుర్తి గ్రామం పూర్తిగా జల దిగ్బంధంలో చిక్కుకుంది. జుక్కల్ ఎమ్మెల్యే బాధితులకు పునరావాస కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు. ఇళ్లు వదిలి ఆలయాల్లో తలదాచుకున్న వాళ్లతో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

# గోదావరి జలాల తరలింపులో శ్రీపాద కీలకం

మొదటి పేజీ తరువాయి

ఎల్లంపల్లి ప్రాజెక్టు వద్ద వరద ప్రవాహాన్ని పరిశీలించిన అనంతరం సీఎం మీడియాతో మాట్లాడారు. స్ట్రాటజిక్ లోకేషన్‌తో కట్టిన ప్రాజెక్టు శ్రీపాద ఎల్లంపల్లి అని.. కూలిపోయిన ప్రాజెక్టు, నిలబడిన ప్రాజెక్టుకు మధ్య తేడా ఉందన్నారు. నిపుణులు కట్టిన ప్రాజెక్టు కాబట్టే ఎల్లంపల్లి దశాబ్దాలుగా నిలబడిందని పేర్కొన్నారు. మేడిగడ్డ పనికిరాకుండా పోయింది. మేడిగడ్డ రిపేరు చేయకుండా.. అన్నారం, సుందిళ్లలో నీరు నిల్వ చేయొచ్చు కదా? అని మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు సీఎం సమాధానమిచ్చారు. అతి తెలివితేటలతో మామ, అల్లుడు.. ఒకరు స్వాతి ముత్యం, మరొకరు ఆణిముత్యం అనుకుంటారు. మేడారం, అన్నారం, సుందిళ్ల.. మూడు బ్యారేజీలు ఒకే రకమైన సాంకేతిక నైపుణ్యంతో నిర్మించారు. మేడిగడ్డ నుంచి నీటిని ఎత్తి అన్నారంలో పోయాలి, అక్కడి నుంచి సుందిళ్ల, శ్రీపాద ఎల్లంపల్లిలో పోయాలి. 3 బ్యారేజీల డిజైన్‌లో, నిర్మాణంలో, నిర్వహణలో లోపం ఉంది. ఏదైనా ప్రమాదం జరిగేతే గ్రామాలకు గ్రామాలు తుడిచిపెట్టుకుపోతాయి. మేం.. 80వేల పుస్తకాలు చదవలేదు. 80 వేల పుస్తకాలు చదివిన మేధావిని సలహా అడుగుతున్నాం ఏం చేద్దామని. మేడిగడ్డ విషయంలో సాంకేతిక కమిటీ- సూచనల ప్రకారం వెళ్తాం. కాళేశ్వరం



కమిషన్ నివేదికపై అసెంబ్లీలో చర్చించి ముందుకెళ్తాం అని సీఎం స్పష్టం చేశారు. వరద పరిస్థితిపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్న సీఎం.. పలు సూచనలు చేశారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు పడుతున్నాయి. కుండపోతగా కురుస్తున్న వానలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అంతకుముందు కామారెడ్డి జిల్లాలో భారీ వర్షాలపై సమీక్షించారు సీఎం రేవంత్‌రెడ్డి. అనంతరం మెదక్, పెద్దపల్లి జిల్లాలో సీఎం బృందం ఏరియల్ సర్వే చేసింది. అనంతరం వరదలపై అధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుకు గోదావరి జలాలు గుండెకాయ అని ఉద్ఘాటించారు. కాళేశ్వరం ఘోష్ నివేదికపై అసెంబ్లీలో చర్చిస్తామని, మామ అల్లుడు ఎన్ని కుట్రలు చేసిన పాపాలు పోవని విమర్శించారు. అల్లుడు స్వాతిముత్యం.. మామ ఆణిముత్యమని ఎద్దేవా చేశారు. నీళ్లు నింపితే గ్రామాలే కొట్టుకపోతాయని చెప్పుకొచ్చారు. మేడిగడ్డ అన్నారం, సుందిళ్ల ప్రాజెక్ట్‌లో లోపాలు ఉన్నాయని వెల్లడించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో సాంకేతిక వైఫల్యం ఉందని తెలిపారు. డిజైన్లు, నిర్మాణం, నిర్వహణ లోపం ఉందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. సిఎం, ఎల్లంపల్లి ప్రాజెక్టు వద్ద నుంచి కామారెడ్డికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ బయలు దేరారు. కామారెడ్డిలో ముంపు పరిస్థితులను పరిశీలించారు. 3 బ్యారేజీల్లో నీటినిల్వ, ఎత్తిపోత క్షేమం కాదని ఎన్డిఎస్ఎ చెప్పిందని, నిర్మాణం, నిర్వహణలో లోపం ఉందని నిపుణుల కమిటీ- చెప్పిందని అన్నారు. నీరు నిల్వ చేశాక మొత్తం కూలిపోతే.. గ్రామాలు కొట్టు-కుపోతాయని, కాళేశ్వరం కమిషన్ నివేదికపై అసెంబ్లీలో చర్చించి ముందుకెళ్తామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# భారీ వర్షాలపై ప్రభుత్వం అప్రమత్తం

### తక్షణ చర్యలకు సీఎం రేవంత్ ఆదేశం



**హైదరాబాద్, ఆగస్టు 28:** హైదరాబాద్ నగరంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా వర్షాల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. పురాతన ఇళ్లలో ఉన్న వారిని ఖాళీ చేయించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సీఎం అధికారులను ఆదేశించారు. వినాయక మండపాల సమీపంలో ఉన్న విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ ఫార్మర్లతో భక్తులకు ప్రమాదం వాటిల్లకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ట్రాన్స్ కో సిబ్బందిని ఆదేశించారు. హైదరాబాద్‌లో హైడ్రా, జీహెచ్ఎంసీ, ఎస్డీఆర్ఎఫ్, అగ్నిమాపక, పోలీసు సిబ్బంది సమన్వయం చేసుకుంటూ ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సీఎం పేర్కొన్నారు. నదులు, వాగులపై ఉన్న లోతట్టు- కాజ్‌వేలు, కల్వర్టులపై నుంచి నీటి ప్రవాహాలు ఉంటే అక్కడ రాకపోకలు నిషేధించాలని సీఎం ఆదేశించారు. చెరువులు, కుంటలకు గండి పడే ప్రమాదం ఉన్నందున నీటి పారుదల శాఖ అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున నగర పాలక, పురపాలక, గ్రామ పంచాయతీ పారిశుధ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి నిల్వ నీటిని తొలగించడంతో పాటు ఎప్పటికప్పుడు పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. వైద్యారోగ్య శాఖ సిబ్బంది ఆసుపత్రుల్లో సరిపడా మందులు అందుబాటులో ఉంచుకోవడంతో పాటు అవసరమైన చోట వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. వర్షాలు ఎక్కువగా కురుస్తున్న కామారెడ్డి, మెదక్ జిల్లాల కలెక్టర్లను అలర్ట్ చేసిన రేవంత్ రెడ్డి. వెంటనే అక్కడ అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని, ఎలాంటి విపత్కర పరిస్థితులు వచ్చినా ఎదుర్కునేందుకు అన్ని విభాగాల అధికారులు సిద్ధంగా ఉండాలని, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాల సాయం తీసుకోవాలని సీఎస్‌కు ఆదేశాలు.



# సిరిసిల్లలో వరద సందర్శనలు

### ఎదురుపడ్డ కేటీఆర్, బండి.. పలకరింపులు

**రాజన్న సిరిసిల్ల, ఆగస్టు 28:** రాజన్న సిరిసిల్ల జిల్లా నర్మాలలో ఆసక్తికర ఘటన చోటు చేసుకుంది. నర్మాలలో వరద బాధితులను పరామర్శించి వస్తుండగా కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎదురుపడ్డారు. బండి సంజయ్‌ను చూడగానే ఆయన కాన్వాయ్ వద్దకు కేటీఆర్ వచ్చారు. వాహనం దిగి కేటీఆర్ వద్దకు వచ్చిన బండి సంజయ్ అభివాదం చేశారు. బాగున్నారా అంటూ ఒకరికొకరు పలుకరించుకున్నారు. కష్టపడుతున్నవంటూ ఈ సందర్భంగా బండి సంజయ్‌ను ఉద్దేశించి కేటీఆర్ వ్యాఖ్యానించారు. అనంతరం నర్మాల బాధితులను పరామర్శించేందుకు కేటీఆర్ వెళ్లిపోయారు.

# ఐదుగురిని కాపాడిన ఆర్మీ

**కరీంనగర్, ఆగస్ట్ 28:** సిరిసిల్ల జిల్లాలో వరదలో చిక్కుకున్న ఐదుగురిని ఆర్మీ సిబ్బంది రక్షించారు. గంభీరావుపేట మండలం నర్మాల వద్ద ఎగువ మానేరు ప్రాజెక్టుకు అవతలివైపు పశువులను మేపేందుకు బుధవారం ఐదుగురు వ్యక్తులు వెళ్లారు. ఒక్కసారిగా వరద రావడంతో వారంతా అక్కడే చిక్కుకున్నారు. విషయం తెలుసుకున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ తక్షణమే స్పందించారు. కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో మాట్లాడి రెండు హెలికాప్టర్లను తెప్పించారు. ఈక్రమంలో వరదలో చిక్కుకున్న వారిని గురువారం ఆర్మీ అధికారులు రెండు హెలికాప్టర్ల ద్వారా సురక్షిత ప్రాంతానికి తరలించారు. సహాయక చర్యలను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కలెక్టర్, ఎస్పీ పరిశీలించారు.

# విద్యాసంస్థలకు సెలవులు ప్రకటన

**హైదరాబాద్, ఆగస్టు 28:** రాష్ట్రంలోని పలు జిల్లాల్లో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో 13 జిల్లాల్లో పాఠశాలలకు విద్యాశాఖ సెలవులు ప్రకటించింది. నల్లగొండ, యాదాద్రి భువనగిరి, కరీంనగర్, సిద్దిపేట, జగిత్యాల, సిరిసిల్ల,కామారెడ్డి, మెదక్, నిర్మల్, ఆదిలాబాద్, కొమురం భీమ్ ఆసిఫాబాద్, నిజామాబాద్, ఖమ్మం జిల్లాల్లో జిల్లాల్లో ప్రభుత్వ, ప్రైవేటు- విద్యాసంస్థలకు అధికారులు సెలవు ప్రకటించారు. భారీ వర్షాల నేపథ్యంలో అత్యవసరమైతే తప్ప ప్రజలు బయకు రాకూడదని అధికారులు సూచించారు. వర్ష ప్రభావం కారణంగా కామారెడ్డి జిల్లాలోని అన్ని విద్యాసంస్థలకు ఆగస్టు 29, 30 వరకు సెలవులు ప్రకటించినట్లు- ప్రభుత్వం తెలిపింది. భారీ వర్షాల పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం సెలవులను మరో రెండు రోజులు పొడిగించింది. అందువల్ల పాఠశాలలు, కళాశాలలు బంద్ కానున్నాయి.సిద్దిపేట జిల్లాలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల ప్రభావంతో కామారెడ్డి, మెదక్ జిల్లాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి.

# ఉత్తర భారతంలో భారీ వర్షసూచన

**న్యూఢిల్లీ,ఆగస్టు 28 :** దేశ వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిం చింది. ఉత్తరాఖండ్‌లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని చెప్పింది. చమోలీ, భా గేశ్వర్, పథోరాగర్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. అదే విధంగా ఉత్తర కాశీ, తెహ్రీ గర్వాల్, రుద్రప్రయాగ్, హరిద్వార్, అల్మోరా, నైనీతాల్ ఉదంసింగ్ నగర్ కు యెల్లో అలర్ట్ జారీ చేసింది. అదే విధంగా హిమాచల్ ప్రదేశ్ లోనూ భారీ వర్షాలు కురుస్తాయన్న ఐఎండీ.. సోలన్, సిర్మౌర్ ప్రాంతాలకు యెల్లో అలర్ట్ జారీ చేసింది. పంజాబ్ లోని గురుదాస్పుర్, పఠాన్ కోట్ జిల్లాలకు భారీ వరద ముంపు ఉందన్న హెచ్చరికలతో ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్ సహా ఇతర అన్ని విభాగాల సిబ్బందిని మోహరించారు.

# మూసీలో పడి వ్యక్తి గల్లంతు

**హైదరాబాద్,ఆగస్టు 28 :** రంగారెడ్డి, హైదరాబాద్‌లో కురుస్తున్న వర్షాలకు మూసీ నది ఉధృతంగా ప్రవహిస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో ఒక వ్యక్తి మూసీ నదిలో పడి గల్లంతవ్వడం కలకలం రేపింది. గురువారం సాయంత్రం మూసీనదిలో పడిపోవడంతో ప్రమాదం చోటు- చేసుకుంది. చాదర్‌ఘాట్ శంకర్‌నగర్ దగ్గర జరిగింది ఈ ఘటన. సలీం అనే వ్యక్తి ప్రమాదవశాత్తు మూసీ నదిలో పడిపోవటం కలకలం రేపింది. స్థానికుల సమాచారంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. గల్లంతైన సలీం కోసం హైడ్రా, బృందాలు గాలిస్తున్నాయి. ఘటనా స్థలానికి స్థానికులు పెద్ద ఎత్తున చేరుకున్నారు. కుటు-ంబ సభ్యులు ఆందోళనకు గురవుతున్నారు. ఇప్పటి వరకు వ్యక్తి ఆచూకీ దొరకలేదు. రాత్రి సమీపిస్తుండటంతో గాలింపు చర్యలకు ఇబ్బంది కలిగే అవకాశం ఉంది.

# కాకతీయ పరిధిలో పరీక్షలు వాయిదా

### డిగ్రీ, పిజి పరీక్షలు వాయిదా వేస్తూ ప్రకటన

**వరంగల్, ఆగస్టు 28:** పలు జిల్లాల్లో ఇప్పటికే పాఠశాలలు, కళాశాలలకు సెలవులు ప్రకటించారు. ఈ నేపథ్యంలో కాకతీయ విశ్వవిద్యాలయం పరిధిలో ఆగస్టు 28, 29 తేదీల్లో జరగాల్సిన డిగ్రీ, పీజీ పరీక్షలను వాయిదా వేస్తున్నట్లు- రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రాజేందర్ ప్రకటించారు. వర్షాల కారణంగానే ఈ నిర్ణయం తీసుకున్నామని, మిగిలిన పరీక్షలు షెడ్యూల్ ప్రకారం యథావిధిగా కొనసాగుతాయని తెలిపారు. వాయిదా వేసిన పరీక్షల కొత్త తేదీలను త్వరలో ప్రకటిస్తామని స్పష్టం చేశారు. అదేవిధంగా, కరీంనగర్‌లోని శాతవాహన విశ్వవిద్యాలయం పరిధిలో గురువారం జరగాల్సిన బీఎడ్, ఎంఎడ్ పరీక్షలు కూడా వాయిదా పడ్డాయి. వర్షాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నామని అధికారులు వెల్లడించారు. మిగతా పరీక్షలు యథావిధిగా జరుగుతాయని స్పష్టంచేశారు. ఇక రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ మోడల్ స్కూల్స్‌లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కోసం స్పాట్ అడ్మిషన్లు చేపట్టనున్నట్లు పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ తెలిపారు. 2025-26 విద్యాసంవత్సరానికి ఆరు నుంచి పదో తరగతి వరకు అడ్మిషన్ల కోసం ప్రవేశ పరీక్షలు నిర్వహించినా, ఇంకా సుమారు 48,630 సీట్లు ఖాళీగా ఉన్నట్లు గుర్తించామని ఆయన వెల్లడించారు. ఇంటర్ రెండో సంవత్సరం 13,256 సీట్లు, ఇంటర్ ఫస్ట్ ఇయర్ 12,668 సీట్లు, ఆరో తరగతి 7,543 సీట్లు, ఏడో తరగతి 5,192 సీట్లు, ఎనిమిదో తరగతి 3,936 సీట్లు, తొమ్మిదో తరగతి 2,884 సీట్లు, పదో తరగతి 3,151 సీట్లు ఖాళీగా ఉన్నట్లు వివరించారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు నేరుగా సంబంధిత మోడల్ స్కూల్ ప్రిన్సిపల్‌ను సంప్రదించి అడ్మిషన్లు పొందవచ్చని సూచించారు.

# వరదలతో అప్రమత్తంగా ఉన్నాం

### ఇప్పటికే పదిమంది మృతి చెందినట్లు సమాచారం



**హైదరాబాద్, ఆగస్టు 28:** ఉత్తర తెలంగాణను భారీ వర్షాలు ముంచెత్తాయి. వరదల కారణంగా ఇప్పటి వరకు 10 మంది చనిపోయినట్టు- సమాచారం ఉందని తెలంగాణ డీజీపీ జితేందర్ తెలిపారు. రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై పూర్తి అప్రమత్తంగా ఉన్నట్టు- చెప్పారు. ఇప్పటి వరకు వరదల్లో చిక్కుకున్న దాదాపు 2వేల మందిని రక్షించినట్టు- చెప్పారు. ఇండియన్ ఎయిర్ ఫోర్స్, ఆర్మీ సాయంతో రెండు హెలికాప్టర్ల ద్వారా బాధితులను రక్షించినట్టు డీజీపీ వివరించారు. రెండు వేల మంది సిబ్బందితో ఎస్డీఆర్ఎఫ్ ఏర్పాటు- చేసి రెస్క్యూ ఆపరేషన్ నిర్వహిస్తున్నట్టు- చెప్పారు. ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు వరద ప్రభావిత ప్రాంతాల్లో కలిసి పనిచేస్తున్నాయన్నారు. ఒకవైపు గణేష్ ఉత్సవాలు ఉన్నప్పటికీ.. వరదలపై పోలీసు శాఖ పోరాటం చేస్తోందని తెలిపారు. వరద ప్రాంతాల్లో సహాయక చర్యల కోసం తరలించేందుకు డీజీపీ కార్యాలయంలో కూడా అత్యవసర బృందాలను సిద్ధంగా ఉంచామని డీజీపీ తెలిపారు. హైదరాబాద్‌లో భారీ వర్షాలు వచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శుక్రవారం 29 ఆగస్టు 2025 కరీంనగర్


# క్రీడా ప్రపంచానికి హైదరాబాద్ వేదికగా మారాలి

- గ్రామస్థాయి నుంచి క్రీడాకారులకు తర్ఫీదు
- తెలంగాణ స్పోర్ట్స్ హబ్ బోర్డు మొదటి సమావేశంలో సిఎం రేవంత్



**హైదరాబాద్, ఆగస్ట్ 28:** క్రీడా ప్రపంచానికి హైదరాబాద్ వేదికగా మారాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. తెలంగాణకు ఐటీ సంస్కృతి ఉందని... రాష్ట్రంలోని ప్రతి కుటుంబం తమపిల్లలు ఐటీ రంగంలో ఉండాలని కోరుకుంటున్నారని.. అలానే క్రీడా సంస్కృతి రావాలని తాను అభిలషిస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఖేలో ఇండియా, కామన్ వెల్త్, ఒలింపిక్స్ ఇలా ఏ పోటీలు నిర్వహించినా వాటిలో తెలంగాణకు అవకాశం కల్పించాలని తెలంగాణ స్పోర్ట్స్ హబ్ తీర్మానం చేసింది. రాష్ట్రంలో స్టేడియాల నిర్వహణ, వసతులు మెరుగుపర్చడం, కోచ్‌లు, -ట్రైనర్‌లకుశిక్షణ, క్రీడా పాలసీలో వివిధ అంశాలపై ప్రణాళికరూపకల్పన, అమలుకు సబ్‌మిటీల ఏర్పాటుకు బోర్డు తీర్మానాలు చేసింది. తెలంగాణ స్పోర్ట్స్ హబ్ బోర్డు మొదటి సమావేశం హైదరాబాద్‌లో గురువారం జరిగింది. సమావేశంలోముఖ్యమంత్రి మాట్లాడుతూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో క్రీడా విధానం, క్రీడల ప్రోత్సాహం విషయంలో ప్రతిఒక్కరూ హైదరాబాద్ గురించి మాట్లాడుకోవాలనేదే తన లక్ష్యమన్నారు. క్రీడా రంగం ప్రోత్సాహానికి గానూ గతంతో పోల్చితే 16రెట్లు-బడ్జెట్ పెంచామని సీఎం వివరించారు. హైదరాబాద్‌తో పాటు- తెలంగాణ వ్యాప్తంగా పెద్ద ఎత్తున స్టేడియాలు, అధునాతనపరికరాలు అందుబాటులో ఉన్నా ఆశించిన స్థాయిలో ఫలితాలులేవని, వాటిని సమగ్రంగా సద్వినియోగం చేసుకోవడం తో పాటు క్రీడా రంగంలో తెలంగాణను అగ్రగామిగా నిలిపేందుకు బోర్డు తగిన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సీఎం కోరారు. ఇప్పటివరకు ఉన్న క్రీడా పోటీల విధానాన్ని మార్చుతూ గ్రామ, మండల, శాసనసభ నియోజకవర్గ స్థాయి పోటీలు నిర్వహిస్తామన్నారు. క్రీడా సామగ్రిపై ఉన్న పన్నుల తగ్గింపునకు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడతామని... తమ స్థాయిలో అవసరమైన ప్రోత్సాహకాలు అందిస్తామని తెలిపారు. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీలో ఫిజియోథెరపీ, ఇతర క్రీడా సంబంధిత కోర్సులు ప్రవేశపెడతామని బోర్డు సభ్యులకు తెలియజేశారు. స్టేడియాలు పెద్ద సంఖ్యలో ఉన్నా తగిన సంఖ్యలో కోచ్‌లు లేరని, ఉన్న కోచ్‌లకుఅంతర్జాతీయ స్థాయి ప్రమాణాలకు తగినట్లు శిక్షణ ఇప్పించాల్సి ఉందన్నారు. ఇండియా క్రికెట్ టీమ్ మాజీ కెప్టెన్ కపిల్ దేవ్ మాట్లాడుతూ తొలుత క్రీడా సంస్కృతిని పెంపొందిం చాలని... ప్రతి విద్యార్థి ఏదో ఒక క్రీడలోపాల్గొనేలా చూస్తే ఫలితాలు వాటంతటవే వస్తాయని అభిప్రాయపడ్డారు. ప్రముఖ షూటర్ అభినవ్ భింద్రా మాట్లాడుతూ ప్రతిపాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడు, వ్యాయామ సంచాలకుడు ఉండేలా చూడాలన్నారు. ఆధాని ఫౌండేషన్ శతాధానీ మాట్లాడుతూ పాఠశాల స్థాయిలోనే క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలని... వ్యాయామ అక్షరాస్యత పై అవగాహన పెంపొందించాల్సి ఉందన్నారు. బ్యాడ్మింటన్ క్రీడాకారుడు పుల్లెల గోపీచంద్ మాట్లాడుతూ గ్రామ స్థాయి నుంచి క్రీడా పోటీలు దశలవారీగా ఉండాలని.. అప్పుడు మెరుగైన క్రీడాకారుల ఎంపిక సాధ్యమవుతుందన్నారు. హబ్ కో ఛైర్‌పర్సన్ ఉపాసన కొణిదెల మాట్లాడుతూ ఫిజియోథెరపిస్టు కోర్సులను క్రీడా యూనివర్సిటీలో ప్రారంభించాలని కోరారు. అలాగే స్పోర్ట్స్ సామగ్రిపై పన్నుల భారం భారీగా ఉందని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు. సమావేశంలో క్రీడా వ్యవహారాల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, ప్రభుత్వప్రత్యేక ముఖ్య కార్యదర్శిజయేశ్రంజన్, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ- ఛైర్మన్శివసేనా రెడ్డి, ఎండీ సోని బాల దేవి తదితరులు పాల్గొన్నారు.



## బాధితులకు తక్షణ సాయం అందించాలి

కామారెడ్డి వరద ప్రాంతాల్లో మంత్రి సీతక్క పర్యటన

**కామారెడ్డి,ఆగస్ట్28:** జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాలను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క పరిశీలించారు. లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి అన్ని సదుపాయాలు కల్పించాలని అన్నారు. పునరావాస కేంద్రాల్లో ఆహారం, మంచినీరు, వైద్య సేవలు నిరంతరం అందుబాటులో ఉంచాలని, అధికారులు క్షేత్రస్థాయిలో ఉండి ప్రజలకు భరోసా కల్పించాలని అధికారులకు సూచించారు. ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యతనిస్తుందని అధికారులు వరద ప్రభావిత ప్రాంతాల్లో ఉండి ప్రతి కుటుంబానికి అవసరమైన సాయం అందించాలన్నారు. ఈ పర్యటనలో ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్ జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ పాల్గొన్నారు. వరుసగా కురుస్తున్న అధిక వర్షాల కారణంగా ముంపునకు గురైన కామారెడ్డి పట్టణంలోని జి.ఆర్ కాలనీని మంత్రి స్వయంగా పరిశీలించారు. స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ వరద ప్రభావిత ప్రాంతాల్లో రవాణా అంతరాయాలు, విద్యుత్ సమస్యలు, త్రాగునీటి సరఫరాను పునరుద్ధరించాలన్నారు. సహాయక చర్యలు నిరంతరంగా కొనసాగుతాయన్నారు. ప్రభుత్వం, అధికారుల అప్రమత్తత వల్ల ప్రాణనష్టాన్ని నివారించగలిగామని, వరద ముంపులో చిక్కుకున్న చాలామందిని రక్షించామని సీఎం గారు వర్షాలు వరదల మీద వరుస సమీక్షలు నిర్వహిస్తూ మంత్రులను, అధికార యంత్రాంగాన్ని గైడ్ చేస్తున్నారన్నారు. అర్ధరాత్రి అకస్మాత్తుగా క్లౌడ్ బరస్ట్ జరగటం వల్ల వరద ఉధృతి పెరిగిందని, వర్షాల వల్ల జరిగిన నష్టాన్ని అంచనావేస్తున్నామని బాధితులు ఆందోళన చెందకుండా ధైర్యంగా ఉండాలని ప్రభుత్వం తప్పకుండా ఆదుకుంటుందన్నారు. ప్రభుత్వం వరద బాధితులకు స్థానిక అధికారుల ద్వారా ఆహారాన్ని సరఫరా చేస్తున్నామని ప్రకృతి విపత్తుల సమయంలో రాజకీయాలు చేయకుండా ఎవరికి తోచినట్టుగా వారు బాధితులకు అండగా ఉండాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలు దయచేసి పునరావాస కేంద్రాల్లోకి వెళ్లాలని కోరారు. ఎలాంటి విపత్కాల పరిస్థితులు తలెత్తిన ఎదుర్కొనేందుకు ప్రభుత్వ యంత్రాంగమంతా సిద్ధంగా ఉందన్నారు.

## సీఎస్ రామకృష్ణారావు సర్వీసు పొడిగింపు

వచ్చే ఏడాది మార్చి వరకు కొనసాగింపే



**హైదరాబాద్, ఆగస్టు 28:** తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) రామకృష్ణారావు సర్వీసును పొడిగిస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సీఎస్ రామకృష్ణారావు పదవీకాలం ఈ నెల 31తో ముగియనుంది. పదవీ విరమణ చేయవలసి ఉండగా, ఆయన సర్వీసును పొడిగించాలని డీవోపీటీని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కోరింది. రాష్ట్ర ప్రభుత్వం చేసిన విజ్ఞప్తి మేరకు కేంద్రం మరో ఏడు నెలల పాటు రామకృష్ణారావు సర్వీసును పొడిగిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. దీనితో 2026 మార్చి వరకు రామకృష్ణారావు తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా కొనసాగనున్నారు.

## పలురైళ్లు రద్దు.. పలు దారిమళ్లింపు

**హైదరాబాద్, ఆగస్టు 28:** తెలంగాణలో భారీ వర్షాల నేపథ్యంలో పలు రైళ్లను దక్షిణ మధ్య రైల్వే రద్దు చేసింది. దీంతో పాటు కొన్ని రైళ్లు దారి మళ్లించినట్లు-, మరికొన్నింటిని పాక్షికంగా రద్దు చేసినట్లు- దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్‌వో శ్రీధర్ తెలిపారు. 36 రైళ్లు రద్దు, 25 రైళ్లు దారి మళ్లింపు, 14 రైళ్లను పాక్షికంగా రద్దు చేసినట్లు- ఆయన వివరించారు. కామారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాల్లో భారీ వర్షాలు కురు-స్తున్నాయి. పలుచోట్ల రైలు మార్గంలో వరద నీరు ముంచెత్తింది. దీంతో రైల్వే శాఖ ఈ నిర్ణయం తీసుకుంది.

# ముఖ్యమంత్రి రేవంత్ నీరో చక్రవర్తి

- ప్రజలు ఇబ్బందులు పడుతున్నా పట్టింపులేదు
- వరదలు ముంచెత్తుతున్నా మూసీ, క్రీడలపై సమీక్షలా?
- సీఎంపై కేటీఆర్‌ఫైర్



**సిరిసిల్ల,ఆగస్టు 28 :** భారీ వర్షాల కారణంగా ప్రజలు ఇంత అవస్థలు పడుతుంటే సిఎం రేవంత్ రెడ్డికి పట్టింపులేనట్లుగా ఉందని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మండిపడ్డారు. దోమకొండ చెరువు తెగిపోయి కామారెడ్డి రాకపోకలు నిలిచిపోయాయన్నారు. ఈ సందర్భంగా కెటిఆర్ సిరిసిల్లలో మీడియాతో మాట్లాడుతూ.. రోమ్ నగరం తగలపడుతుంటే నీరో చక్రవర్తి ఫిడేల్ వాయించినట్లుగా ఉందని, వరదలు ముంచెత్తుతుంటే మూసీ సుందరీకరణ గురించి, ఒలింపిక్స్ క్రీడల గురించి సమీక్ష చేస్తున్నారని ఎద్దేవా చేశారు. గతంలో ఖమ్మంలో వరదలు వస్తే కూడా ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. మృతుల కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 25 లక్షల చొప్పున పరిహారం ప్రకటించాలని, రైతులకు ఎకరాకు 25 వేల చొప్పున పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం పనిచేయక పోయినా.. అధికారులు, పోలీసులు అప్రమత్తంగా ఉన్నారని కెటిఆర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డిపై కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్ర వ్యాప్తంగా వరదలు ముంచెత్తుతుంటే.. మూసీ సుందరీకరణపై సమీక్షనా.. అంటూ రేవంత్ రెడ్డిపై కేటీఆర్ నిప్పులు చెరిగారు. సిరిసిల్లలో వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. రాబోయే నాలుగు రోజుల పాటు- వర్షాలు విస్తారంగా కురుస్తాయని వాతావరణ శాఖ చెబుతుంది. ప్రస్తుతం పంట నష్టం ఎంత జరిగింది..? ఆస్తి, ప్రాణ నష్టం ఎంత జరిగింది? ఎంత మంది విపత్తుల్లో ఉన్నారు? అని చూడడం ముఖ్యమా అని కేటీఆర్ ప్రశ్నించారు. కేసీఆర్ హయాంలో మంచిర్యాల, భూపాలపల్లి జిల్లాల్లో వరదలో చిక్కుకున్న వారిని కాపాడేందుకు హెలికాప్టర్‌లను పంపి సామాన్యుల ప్రాణాలను కాపాడడం జరిగింది. ఇవాళ మన రాష్ట్రానికి చెందిన హెలికాప్టర్లు బీహార్ ఎన్నికల ప్రచారంలో తిరుగుతున్నాయి. ఇంకా ఎక్కడెక్కడ్నో తిరుగుతున్నయ్ తప్ప సామాన్యులకు అందుబాటులో లేవు. ఖమ్మంలో వరదలు వస్తే పట్టించున్న నాథుడు లేడు. ముగ్గురు మంత్రులున్నా ఖమ్మం జిల్లాకు హెలికాప్టర్‌ను పంపలేదు. చివరకు ఇవాళ నర్మాలలో చిక్కుకున్న ఐదుగురిని ఎన్డీఆర్‌ఎఫ్ హెలికాప్టర్ వచ్చి కాపాడింది. ఒక వ్యక్తి వరదలో కొట్టుకుపోయాడు. కొంత ఆస్తి నష్టం, పంట నష్టం కూడా జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం మేల్కొని ఉంటే ఇంత నష్టం జరిగి ఉండకపోయేది. ప్రభుత్వానికి ముందస్తు ప్రణాళిక లేదు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మేల్కొని ఎక్కడైతే పంట నష్టం జరిగిందో అక్కడ ఎకరానికి రూ. 25 వేలు పరిహారం ఇవ్వాలి. ప్రాణ నష్టం జరిగిన కుటుంబాలకు రూ. 25 లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలి. కూలిపోయిన ఇండ్లకు వాటి స్థానంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి అని కేటీఆర్ డిమాండ్ చేశారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో మా నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా పర్యటిస్తూ సహాయక చర్యల్లో నిమగ్నమయ్యారని కేటీ-ఆర్ పేర్కొన్నారు. వరద బాధితులకు ఆహారం, వైద్య సదుపాయాలు అందించేందుకు కృషి చేస్తున్నాం. ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ ప్రజలను ఆదుకునే ప్రయత్నం చేస్తాం. రెవెన్యూ, పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండి సహాయక చర్యలు చేపడుతున్నారు. ఈ సందర్భంగా వారిని అభినందిస్తున్నానని కేటీఆర్ తెలిపారు.

## గేట్లపై నుంచి వరద ప్రవాహం

వరదను తట్టుకున్న 103 ఏళ్ల నాటి పోచారం ప్రాజెక్టు

**కామారెడ్డి ,ఆగస్టు 28:** కామారెడ్డి జిల్లా నాగిరెడ్డిపేట మండలంలోని పోచారం డ్యామ్ సామర్థ్యానికి మించి వరద పోటెత్తడంతో గేట్లు తెరిచి ఉంచినా డ్యాంపై నుంచి వరద ఉప్పొంగింది. భయానకంగా ప్రవహిస్తున్న వరదతో బుధవారం రాత్రి అంతా పరిసర ప్రాంతాల ప్రజలు టెన్షన్‌తో గడిపారు. కట్ట తెగే ప్రమాదం పొంచి ఉండటంతో అధికారులు సైతం స్థానిక ప్రజలను అప్రమత్తం చేశారు. అయితే పోచారం డ్యామ్ విషయంలో నరాలు తెగే ఉత్కంఠతో బిక్కుబిక్కుమంటూ గడిపినా భారీ వరదను ఈ డ్యామ్ తట్టుకుని నిలబడింది. గురువారం ఉదయం వరద తగ్గడంతో పరిస్థితి అంతా చేతులోనే ఉందని అధికారులు చెబుతున్నారు. పోచారం డ్యామ్ వరదను తట్టుకుని నిలబడడంపై తాజాగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. 103 సంవత్సరాల పురాతన పోచారం ప్రాజెక్ట్ 1,82,000 క్యూసెక్కుల భారీ వరద ప్రవాహాన్ని త ట్టుకుని సురక్షితంగా నిలబడిందని ఉత్తమ్ పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు ఎంఎఫ్ డీ 70,000 క్యూసెక్కుల కంటే ఈ వరద చాలా ఎక్కువ అని తెలిపారు. బుధవారం ఉద్రిక్త క్షణాల తర్వాత, ప్రాజెక్ట్ బలంగా నిలబడటం, చూడటం తనతో పాటు మా నీటి పారుదల శాఖ సహచరులకు గొప్ప ఉపశమనం కలిగించిందని.. నిజంగా ఇది గర్వించదగ్గ మరియు భావోద్వేగ సమయం అన్నారు.

### నిజాం నాటి కట్టడం..

మెదక్ పట్టణానికి సమీపంలో ఉన్న ఈ పోచారం డ్యామ్‌కు ఘనమైన చరిత్ర ఉంది. చివరి నిజాం రాజు మీర్ ఉస్మాన్ అలీఖాన్ కామారెడ్డి జిల్లాలోని మంచిప్ప చెరువుపై నాగిరెడ్డిపేట మండలం పోచారం గ్రామంలో 1917లో పోచారం ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. నాగిరెడ్డిపేట, ఎల్లారెడ్డి మండలాలు, మెదక్ జిల్లాలోని మెదక్ మండలాల నీటి అవసరా. లను తీర్చేందుకు రూ.27.11 లక్షల వ్యయంతో 2.423 టీఎంసీల సామర్థ్యంతో నిర్మించిన ఈ ప్రాజెక్టు నిర్మాణం 1922లో పూర్తయింది. గత 103 ఏళ్లుగా నిజామాబాద్, మెదక్ జిల్లాల ప్రజల సాగు, తాగునీటి అవసరాలను ఈ పోచారం డ్యామ్ తీరు స్తోంది. సున్నపురాయితో నిర్మించిన ఈ ప్రాజెక్టు పొ డవు 1.7 కిలోమీటర్లు, మంచిప్ప వాగుపై 21 అడు గుల ఎత్తైన కట్ట, దాని చుట్టూ 58 కిలోమీటర్ల పొడ వైన కాలువలు తవ్వారు. ఈ ప్రాజెక్టుకు 73 డిస్ట్రి బ్యూటరీలు ఉన్నాయి. ఇదీలా ఉండగా అప్పట్లో నిజాం రాజు మీర్ ఉస్మాన్ అలీఖాన్ హైదరాబాద్ నుంచి విడిది కోసం పోచారం డ్యామ్ వద్దకు వచ్చే వారని స్థానికులు అంటున్నారు. అప్పట్లోనే డ్యామ్ వద్ద రెండు అతిథి గృహాలను నిర్మించారు. డ్యాము. సమీపంలోనే పోచారం అభయారణ్యం ఉంది. అభయారణ్యంలో వేటకు వచ్చి డ్యామ్ వద్ద రాజు సేద తీరేవాడని చెబుతున్నారు.

## నష్టాలపై ప్రాథమిక అంచనా వేయండి

సంబంధిత శాఖల అధికారులకు సిఎస్ సూచన

**హైదరాబాద్, ఆగస్ట్ 28:** రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలు, వరదల వల్ల జరిగిన నష్టాన్ని అంచనా వేసి ప్రాథమిక నివేదికను వెంటనే సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామ కృష్ణారావు సంబంధిత శాఖల కార్యదర్శులను ఆదేశించారు. రాష్ట్రంలో గత కొద్దీ రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలవలన జరిగిన నష్టాలపై వివిధ శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులతో గురువారం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు అరవింద్ కుమార్, వికాస్ రాజ్, సబ్యసాచి ఘోష్, ముఖ్య కార్యదర్శులు రాహుల్ బొజ్జ, రఘునందన్ రావు, శ్రీధర్ , పోలీస్ శాఖ ఉప మరియు అడిషనల్ డీజీ మహేష్ భగవత్ తదితర ఉన్నతాధికారులు ఈ టెలీ కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రధానంగా నిర్మల్, కామారెడ్డి, మెదక్, సిరిసిల్ల జిల్లాలు అధికంగా నష్టాన్ని చవి చూశాయని, వీటితో పాటు- ఇతర జిల్లాల్లో కూడా గణనీయమైన నష్టం వాటిల్లిందని అన్నారు. ఈ నష్టాలకు సంబంధించి ప్రాథమిక నివేదికను వెంటనే సమర్పించాలన్నారు. ఈ ప్రాథమిక నివేదికలతో పాటు- జరిగిన నష్టాలను తెలియచేసే ఫోటోలు,వీడియో క్లిప్పింగులు, పత్రిక క్లిప్పింగులు కూడా జతపర్చాలని సి.ఎస్ పేర్కొన్నారు. వివిధ శాఖల కార్యదర్శులు, సంబంధిత జిల్లా కలెక్టర్లు నష్టాలపై పంపిన ఈ ప్రాథమిక నివేదికలను సంకలనం చేయాలని విపత్తుల నిర్వహణ శాఖ కు తెలిపారు. ఇప్పటికే పలు జిల్లాల్లో భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు, చెరువులు, విద్యుత్ లైన్లను యుద్ధ ప్రాతిపదికన పునరుద్దరించాలని రామకృష్ణారావు ఆదేశించారు. వర్షాలు మరికొన్ని రోజులు వచ్చే అవకాశం ఉన్నందున మరింత అప్రమత్తతతో ఉండాలని స్పష్టం చేశారు. దురదృష్టవశాత్తు మరణించిన వారి కుటుంబాలకు నిబంధనలను అనుసరించి ఎక్స్ గ్రేషియా ను అందచేయాలని అన్నారు. గౌరవ ముఖ్యమంత్రివర్యులు పూర్తి స్థాయిలో సమీక్షించనున్నందున సంబంధిత శాఖలన్ని వివరాలతో, తీసుకున్న చర్యల నివేదికలతో సిద్ధంగా ఉండాలని కోరారు.

## ఆలస్యంగా విధులకు ఉద్యోగులు

చర్యలు తప్పవని హెచ్చరించిన మంత్రి తుమ్మల

**హైదరాబాద్, ఆగస్టు 28:** ఉద్యోగులు తరచూ ఆలస్యంగా విధులకు రావడంపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. సచివాలయంలో తన మంత్రిత్వ శాఖ పరిధిలోని శాఖలు, కార్పోరేషన్ల ఉద్యోగుల హాజరుపై మంత్రి తుమ్మల సమీక్ష నిర్వహించారు. ఉదయం 10.40 వరకు కూడా తమ విధులకు హాజరుకాక పోవడంపై మంత్రి తుమ్మల ఆగ్రహం వ్యక్తం చేశారు. హాజరుకాని ఉద్యోగుల నుండి వివరణ తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రేపటి నుండి ఉద్యోగులంతా ఉదయం 10.30 గంటలకు వరకు విధులకు హాజరుకావాలని, హాజరుకాని ఉద్యోగులపై శాఖ పరమైన చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఉద్యోగులంతా రైతులకు అందుబాటులో ఉండేవిధంగా పనిచేయాలని, రైతులకు కావాల్సిన టార్పలిన్లు అందుబాటులో ఉంచాలని, పంటలు తడవకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. యూరియా పరిస్థితులపై సమీక్ష నిర్వహించిన మంత్రి.. రాష్ట్రానికి వస్తున్న యూరియాను డిమాండ్ ఎక్కువగా ఉన్న జిల్లాల వారిగా కేటాయించాలని, అలాగే నిన్న జిల్లాలలో కురిసిన భారీ వర్షాలకు జరిగిన పంట నష్టం వివరాలు త్వరగా సేకరించాలని వ్యవసాయశాఖ డైరెక్టర్ గోపిని ఆదేశించారు.



# వరద బాధితులను ఆదుకుంటాం

- పంట నష్టపోయిన రైతులకు అండగా ఉంటాం
- కేంద్రం నుంచి తక్షణ సాయం పొందేలా చర్యలు
- వరద నష్టంపై వెంటనే నివేదికలు రూపొందించాలి
- మెదక్‌లో సమీక్షించిన సిఎం



**మెదక్,ఆగస్ట్ 28:** వరదల్లో చిక్కుకొని మృతిచెందిన బాధిత కుటుంబాలకు, పంట నష్టపోయిన రైతులకు సహాయం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీనిచ్చారు. పరిహారానికి సంబంధించి పూర్తి నివేదికలను సిద్ధం చేయాలని ఫోన్‌లో చీఫ్ సెక్రటరీకి ఆదేశాలు ఇచ్చారు. వర్షాలు- వరదలపై మెదక్ ఎస్పీ కార్యాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. కేంద్రం నుంచి అత్యవసరంగా నిధులు కోరేలా రిపోర్ట్ తయారు చేయాలని జిల్లా అధికారులను సీఎం రేవంత్ ఆదేశించారు. వరద తగ్గగానే పంట నష్టంపై క్షేత్రస్థాయిలో పర్యటించి నివేదిక తయారు చేయాలని ఆజ్ఞాపించారు. ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలల భవనాలను గుర్తించి, వాటిల్లో ఉన్న విద్యార్థులను వేరే చోటకు మార్చాలని సూచించారు. రామాయంపేట ఎస్సీ మహిళా డిగ్రీ కళాశాలకు పక్కా భవనం కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. వర్షాలు, వరదల నేపథ్యంలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వరదల్లో నష్టపోయిన వారిని ప్రభుత్వం తప్పకుండా ఆదుకుంటుం దని హామీనిచ్చారు. ఇదే కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సీతక్క కూడా వరదలపై సమీక్షించారు. కామారెడ్డిలో జరిగింది ప్రకృతి విపత్తని, వర్షాలు తగ్గగానే పంట నష్టాన్ని అంచనా వేసి అందరినీ ఆదుకుంటామని అన్నారు. నష్టంపై సీఎంకు నివేదిక ఇస్తామని, కేంద్రం కూడా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. రెండు, మూడ్రోజుల్లో రవాణా మెరుగుపరుస్తామని మంత్రి సీతక్క తెలిపారు. కాగా, వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి బృందం పెద్దపల్లి, మెదక్ జిల్లాల్లో ఏరియల్ సర్వే నిర్వహించారు. కామారెడ్డిలోనూ పర్యటించాల్సి ఉండగా.. చివరి నిమిషంలో పర్యటన రద్దు అయ్యింది.

## సంపాదకీయం



# కేసుల విచారణ.. తీర్పుల్లోనూ గడువు విధించాలి!

మన న్యాయవ్యవస్థ ఇంకా బ్రిటిష్ కాలంనాటి పరిస్థితులకు అనుగుణంగానే సాగుతోంది. న్యాయ వ్యవస్థతో పాటు చట్టాలు, శిక్షల్లో భారతీయీకరణ జరగాల్సి ఉంది. కొత్త చట్టాలు ప్రవేశ పెట్టిన దరిమిలా దీనిపై చర్చ చేయాలి. రాజకీయ నాయకుల నేరాలకు సంబంధించి ఇటీవల పార్లమెంటులో రాజ్యాంగ సవరణ ప్రవేశ పెట్టిన దరిమిలా అనేక అంశాలపై చర్చించాలి. అలాగే గవర్నర్లు, రాష్ట్రపతి బిల్లుల ఆమోదంలో కాల పరిమితి విధించిన సుప్రీం కోర్టు, తన విషయంలోనూ పరిమితి విధించుకోవాలి. ఏళ్ల తరబడి కేసులు నడవడం, తీర్పులు వచ్చే సరికి కొందరు మరణించడం జరుగుతోంది. ఒక్కో కేసు పరిమిత కాలంలో ముగించేలా సంస్కరణలు రావాలి. ఏ కేసయినా ఏడాదికి మించకుండా చూడాలి. సిబిఐ, ఇడి దాడుల కేసుల్లో కూడా సత్వర విచారణ జరగడం లేదు. ఎపికి సంబంధించి వివేకా హత్య కేసు ఆరేడేళ్లుగా ఎటూ తేలలేదు. సిబిఐ విచారణ జరిపినా దోషులు ఎవ్వరన్నది తేల్చలేదు. ఇకపోతే జగన్ ఐదేళ్లు బెయిల్ మీద ఉంటూ పాలన చేశారు. అనేక కేసులు ఇంకా కొలిక్కి రాలేదు. కెసిఆర్ అవినీతిపై విమర్శలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికీ ఎలూ తేల్చలేదు. సత్వరంగా కేసులను విచారించి దోషులకు కేసు పడేలా చేయాలి. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేసులో పరస్పర విరుద్ధ తీర్పులు ఇవ్వడమే గాకుండా 17 ఏళ్లుగా కోర్టులో నానింది. రాజకీయ నాయకుల కేసుల విషయంలో మరీ త్వరగా తీర్పులు రావాలి.ఎందుకంటే పెరుగుతున్న నేరాలు, కొత్తకొత్త మోసాలు, ఐటి మోసాలు, అత్యాచారాలు వంటి వాటిని పరిశీలించి చట్టాల ను మార్పు చేసుకోవాల్సి ఉంది. హత్యాచారం ఘటనలు మళ్లీ మ్లీ జరుగుతూనే ఉన్నాయి. అత్యాచారాలపై ప్రజల్లో భయం లేకుండా పోతున్నది. లిక్కర్ కేసులో సత్వర విచారణ సాగడం లేదు. నేతల అవినీతిపైనా విచారణ సాగడం లేదు. ఇప్పటివరకు పనిచేసిన న్యాయమూర్తులు ఆయా సందర్భాల్లో తమ విలువైన సూచనలు చేశారు. వాటిని సలహాలుగా తీసుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు సాగాలి. ప్రజలకు ఏంచేస్తే సత్వర న్యాయం అందుతుందో ఆలోచించాలి. అవసరమైతే మాజీ ప్రధాన న్యాయమూర్తులు, న్యాయమూర్తుల సలహాలు తీసుకోవాలి. ప్రతిపేదవాడికి న్యాయం అందించడమే న్యాయమూర్తి ప్రధాన లక్ష్యం కావాలి. దేశంలో న్యాయం పట్ల జరుగుతున్న ఆలస్యాన్ని గుర్తించి సత్వర న్యాయం అందేందుకు అసవరమైన చర్యలను చేపట్టాలి. నిర్ణత కాలంలోగా న్యాయ విచారణలు, తీర్పులు వచ్చేలా నట్టబద్దం చేసుకోవాలి. ఇదే సందర్భంలో పెండింగ్ కేసులు సమస్యగా మారాయని కూడా గుర్తించి వాటిని వెంటనే పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకోవాలి. ప్రతి తీర్పులోనూ ప్రజలకు న్యాయం జరిగిందన్న భావన కలగించాలి. రాజకీయ నాయకుల కేసుల విషయంలో త్వరగా విచారణ జరిపి శిక్షలు వేస్తే మంచిది. కోర్టు తీర్పులను అమలు చేయని ప్రభుత్వాలపై కఠిన చర్యలకు అవకాశం ఉండాలి. ఇటీవల పలువురు సుప్రీం చీఫ్ జస్టిస్‌లుగా పనిచేసిన వారు న్యాయవ్యవస్థలో అనేక మార్పులకు శ్రీకారం చుట్టారు. ఇవన్నీ కూడా పేదలకు సత్వర న్యాయం అందాలన్న తపనతో చేసినవే తప్ప మరోటి కాదు. భారత న్యాయ వ్యవస్థ సాధారణ ప్రజలకు ఎంతో దూరంలో నిలిచిందన్న ఆరోపణల్లో వాస్తవాలను గుర్తించాలి. ఇప్పటికీ కోట్ల మంది అణగారిన వర్గాల ప్రజలకు న్యాయ సహాయం అవసరం ఉంది. తమకు అన్యాయం జరిగిందని భావించిన ప్రతి వారూ కోర్టులకు వెళ్లడం లేదు. ఎందుకంటే కోర్టులకు వెళితే తేలేదేమీ లేకపోగా అనవసర కాలయాపన, డబ్బులు దండగ అన్న భావనలో ప్రజలు ఉన్నారు. అవసరమైన వెంటనే న్యాయ వ్యవస్థను ఆశ్రయించడానికి ఇంకా వారు జంకుతూనే ఉన్నారు. న్యాయవ్యవస్థ రాజ్యాంగబద్ధమైన విధులు నిర్వర్తి స్తున్నప్పటికీ నిర్ణీత కాలవ్య వధిలో కోర్టుల్లో కేసులు తేలడంలేదు. తీర్పులు వచ్చాక అమలు కావడం లేదు.అంబేద్కర్ మహాశయుడి ఆలోచనలకు అందని విధంగా మన రాజకీయాలు మారుతున్నాయి. సామాన్యులకు న్యాయం అందకుండా పోతోంది. నిరంతరం రాజకీయ కేసులు తప్ప సామాన్యుల పక్షాన న్యాయవ్యవస్థ బలంగా నిలబడడం లేదు. నేటికీ ఎందరో చేయని నేరాలకు జైళ్లలో మగ్గుతున్నారు. ఇలాంటి వారిని ఎలా బయటకు తీసకుని వస్తారన్నది కూడా ముఖ్యం. అలాగే ఎలాంటి కేసునైనా కనీసం 3నెలల్లో ముగించి తీర్పును ఇచ్చేలా కఠిన చట్టాలను అమలు చేయాలి. తెలంగాణలో పలువురు ఎమ్మెల్యేలపై అనర్హత కేసును మూడు నెలల్లో తేల్చాలని సుప్రీం ఆదేశించింది. నిజానికి ఎన్నికలయిన ఓ నెలరోజుల్లోగా ఎన్నికైన ప్రజాప్రతినిధులపై ఏవైనా కేసులు ఉంటే తేల్చేయాలి. ఏళ్లతరబడి కేసునలు నాన్చేయడం వల్ల ఐదేళ్ల పుణ్యకాలం గడిచిపోతోంది. చిట్టచివరకు ఎన్నికల ముందు తీర్పులు వ్యతిరేకంగా వచ్చినా చేయగలిగేది ఏమీ లేదు. కనుక వీటిపైనా దృష్టి సారించాల్సి ఉంది. న్యాయవ్యవస్థలో సమూల మార్పులు జరగాలని గుర్తు చేసుకోవాలి. ప్రధానంగా స్థానిక భాషల్లో కోర్టు కార్యకలాలపాలు సాగాలి. కోర్టుల్లో న్యాయ చర్చలను స్థానిక భాషల్లో చర్చించేలా చట్టం చేసుకోవాలి. గతంలో ప్రధాని మోడీ కూడా ఇదే అభిప్రాయం వ్యక్తం చేశారు. కాబట్టి ఇప్పుడీ విషయంపై చర్చించాల్సిన అవసరం ఉంది. ప్రజలకు అర్థంకాని భాషలో కాకుండా ప్రజలకు అర్థం అయ్యే భాషలో న్యాయచర్చలు సాగాలి. కోర్టుతీర్పులు స్థానిక భాషల్లో విడుదల చేయాలి. పాలకులు పేదలకు న్యాయన్ని చేరువ చేసే ప్రక్రియను వేగవంతం చేయాలి. అనేక సంస్కరణలు తీసుకుని వచ్చామని చెబుతున్న ప్రధాని మోడీ ఈ న్యాయవ్యవస్థలో ఉన్న లోటుపాట్లను గుర్తించి తక్షణ చర్యలకు పూనుకోవాలి. పార్లమెంట్ వేదికగా దీనికి శాశ్వత పరిష్కారం చూపాలి. వివేకానందరెడ్డి హ్యతకేసు, కోడికత్తి కేసులు తీసుకుంటే ఎంతలా జాప్యం జరుగుతుందో చూడవచ్చు. పోలీసుల విచారణలో జాప్యం.. కోర్టుల్లో జాప్యం వంటివన్నీ పోవాలి. కేసు తీవ్రతను బట్టి సత్వర విచారణ, తీర్పులు రావాలి. ఇందుకు అవసరమైతే.. మనదేశం వేల ఏళ్లుగా అనుసరించిన రాజ్యాంగ వ్యవస్థలను, న్యాయవ్యవస్థలను, ఇతర దేశాల్లో అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేయాలి. నిజానికి కోర్టులు, రాజ్యాంగం పట్ల ప్రజలకు సరైన అవగాహన లేదు. ప్రజలను కోర్టులకు చేరువ చేయడం రాజ్యాంగ విధి కావాలి. రాజ్యాంగం అంటే పాలకులకు సంబంధించిన వ్యవహారంగా ఉండరాదు. న్యాయ వ్యవస్థపై అవగాహన కల్పించేందుకు, విశ్వాసం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలి. ప్రజలకు న్యాయవ్యవస్థ పట్ల విశ్వాసం కలిగించాలి. లోకల్ కోర్టులను పెంచి సత్వర న్యాయం కలిగించాలి. మన న్యాయవ్యవస్థ, ప్రొసీడింగ్స్ ఇంకా ఆంగ్లేయులనాటి విధానాలనే అవలంబిస్తోందన్న ఆరోపణల నుంచి బయటపడి పటిష్టమైన న్యాయ చట్టాలను రూపొందిం చాలి. దీనిని ప్రాతిపదికగా తీసుకుని మన పాలకులు న్యాయవ్యవస్థలో సంస్కరణలకు శ్రీకారం చుట్టాలి. సత్వర న్యాం అందడం కోసం అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలి. ఎలాంటి కేసయినా ఓ యేడాదిలోగా ముగిస్తే మంచిదన్న భావనలో విచారణలు సాగాలి.



# 20 ఏళ్లలో ఎప్పుడూ ఇంతటి వర్షం చూడలేదు

### సిద్దిపేటలో భారీ వర్షంతో కాలనీల్లోకి నీరు

### ముంపుప్రాంతాల్లో హరీష్ రావు పర్యటన

**సిద్దిపేట, ఆగస్టు 28:** గత 20 సంవత్సరాలలో సిద్ధిపేటలో ఇలాంటి వర్షం ఎప్పుడు పడలేదని బిఆర్ఎస్ సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. సిద్ది పేట పట్టణంలో కురిసిన వర్షాలకు కోమటి చెరువు నాల వరద ఉదృతికి గురైన ముంపు ప్రాంతాలు శ్రీనగర్ కాలనీ, శ్రీనివాస్ నగర్ ప్రాంతాల్లో పర్యటించారు. క్షేత్రస్థాయి లో పర్యటించి చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ ను, మున్సిపల్ అధికారులను హరీష్ రావు ఆదేశించారు. సిద్ది పేట పట్టణ కేంద్రంలో లోతట్టు ప్రాంతాలను పరిశీలించారు. తొగుట మండలంలో 20 సెంటీమీటర్ల వర్షం పడి ప్రజలు ఇబ్బంది పడ్డారని బిఆర్ఎస్ మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు తెలిపారు. ఈ సందర్భంగా హరీష్ రావు సిద్దిపేటలో మీడియాతో మాట్లాడుతూ.. భారీ వర్షం వల్ల సిద్దిపేటలో పలు కాలనీలు జలమయమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. సిద్దిపేటలో వచ్చిన వరదను తగ్గించడానికి నర్సాపూర్ చెరువుకు ఒక మీటర్ తొలిగించామని, నర్సాపూర్ చెరువు నీటిని శనిగరం వాగు, మందపల్లి వాగు వైపు నీళ్లు మళ్లించామని తెలియజేశారు. భవిష్యత్తులో వరద వచ్చినపుడు ఎలా చర్యలు చేపట్టాలో ఇంజనీరింగ్ అధికారులు ప్రణాళికలు చేయాలని సూచించడం జరిగిందని, ప్రజలు కూడా సహకరించాలని నాలాలు కబ్జాలు చేసి సెట్ బ్యాక్ లేకుండా ఇల్లు కట్టడం వల్ల ఇలాంటి ఇబ్బందులు వస్తాయని హెచ్చరించారు. నాలాలు కబ్జాలు చేసి ఇల్లు నిర్మించుకున్నాక వరదలు వస్తే బాధపడితే ఎలా? అని లోతట్టు- ప్రాంతాలలో తక్కువ ధరకు వస్తున్నాయని ఇల్లు నిర్మాణం విషయంలో ప్రజలు ఆలోచించు కోవాలని అన్నారు. రానున్న రోజుల్లో ప్రజలు సెట్ బ్యాక్ లేకుండా ఇల్లు నిర్మించుకోకూడదని చెప్పారు. లోతట్టు- ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మున్సిపల్ అధికారులు ఎప్పటికప్పుడు పరవేక్షణ చేయాలని సూచించారు. ప్రజలు ఆందోళన చెందొద్దు అని హరీష్ రావు తెలిపారు.

# ప్రతి జంటా ముగ్గురు పిల్లలను కనాలి

### జనాభా తగ్గకుండా కాపాడుకోవాలి

### ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్



**న్యూఢిల్లీ,ఆగస్ట్28 :** ప్రతి భారతీయ జంటకు ముగ్గురు పిల్లలు ఉండాలని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ అన్నారు. ప్రతి మహిళకు 2.1 మంది పిల్లలు అనే ప్రత్యామ్నాయ జనన రేటును ఆయన వెల్లడించారు. గురువారం ఆయన ఢిల్లీలో విలేకరుల సమావేశంలో జనాభా అంశంపై మాట్లాడారు. మూడు కంటే తక్కువ జనన రేటు ఉన్న సమాజాలు నెమ్మదిగా అంతరించిపోతున్నాయని నిపుణులు చెబుతున్నారని భగవత్ అన్నారు. కావున, మూడు కంటే ఎక్కువ జనన రేటును కొనసాగించాలని, ఇది అన్ని దేశాలలో జరుగుతోందని మోహన్ భగవత్ అన్నారు. సరైన వయస్సులో వివాహం చేసుకుని, ముగ్గురు పిల్లలను కనడం వల్ల తల్లిదండ్రులు, పిల్లలు ఇద్దరూ ఆరోగ్యంగా ఉంటారని వైద్యులు చెబుతున్నారు. ముగ్గురు తోబుట్టువులు ఉన్న ఇళ్లలోని పిల్లలు చక్కని నడవడిక నేర్చుకుంటారు. భవిష్యత్తులో వారి కుటుంబ జీవితంలో ఎటువంటి ఆటంకాలు ఉండవు. వైద్యులు చెప్పింది ఇదే... మన దేశ జనాభా 2.1 జనన రేటును సిఫార్సు చేస్తోంది. ప్రతి భారతీయ జంట, దేశ ప్రయోజనాల దృష్ట్యా ముగ్గురు పిల్లలను కనడానికి ప్రయత్నించాలని అయితే, దీనిలో ఒక ఆందోళనకరమైన అంశం ఉంది. జనాభా ఒక వరం కావచ్చు లేదా భారం కూడా కావచ్చు. అందరికీ ఆహారం పెట్టాలి. అందుకే జనాభా విధానం ఉంది. కావున, జనాభా నియంత్రణలో ఉండేలా చూసుకోవడానికి అదే సమయంలో తగినంతగా ఉండేలా చూసుకోవడానికి ప్రతి కుటుంబానికి ముగ్గురు పిల్లలు ఉండాలి. కానీ అంతకంటే ఎక్కువ మంది ఉండకూడదు. వారి పెంపకం సరిగ్గా ఉండేలా చూసుకోవడానికి ఇది అందరూ అంగీకరించాల్సిన విషయం అని అన్నారు.

# చనిపోయిన వారి కుటుంబాలను ఆదుకోవాలి

### వరదనష్ట బాధితులకు తోణ సాయం అందించాలి

### పునరావాస బాధితులను పరామర్శించిన రఘునందన్

**మెదక్,ఆగస్ట్28:** వరదల్లో చనిపోయిన వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని మెదక్ ఎంపీ రఘునందన్‌రావు డిమాండ్ చేశారు. వరదల్లో నష్టపోయిన వారిని కూడా ఆదుకోవాలన్నారు. విద్యుత్ పునరుద్ధరణ పనులు తోణం చేపట్టాలన్నారు. మెదక్‌లోని జీకేఆర్ ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలో వరద బాధితులను పరామర్శించిన అనంతరం మాట్లాడారు. పోచారంలో ఇద్దరు వ్యక్తులు గల్లంతయ్యారు. వారిలో ఒకరి మృతదేహం లభ్యమైంది.. మరొకరి కోసం ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు గాలిస్తున్నాయి. మెదక్‌జిల్లాలో పునరుద్ధరణ పనుల కోసం జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి వివేక్ రూ. కోటి వరద సాయం ప్రకటించారు.అనేక మంది ఇళ్లు కోల్పోయి నిరాశ్రయులయ్యారు. లోతట్టు ప్రాంతాలన్నీ ఇంకా జలదిగ్బంధంలోనే ఉన్నాయి. విపత్తు సాయం పెంచాలని, మృతుల కుటుంబాలకు రూ. 50లక్షల చొప్పున పరిహారం, వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేసారు. రాష్ట్ర ప్రభుత్వం హెలికాప్టర్ పంపడంలో ఆలస్యం కావడం వల్లే ఆ ఇద్దరు చనిపోయారని గ్రామస్థులు బాధపడుతున్నారు.



# భారీ వర్షాలతో రోడ్లకు గండ్లు

### తక్షణ పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలి : మంత్రి కోమటిరెడ్డి

**హైదరాబాద్,ఆగస్ట్28:** భారీ వర్షాలతో పలుచోట్ల రోడ్లకు గండ్లు పడ్డందున, రోడ్లు దెబ్బతిన్న ప్రాంతంలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని, తక్షణ పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా అధిక వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఆర్ అండ్ బి అధికారులను అలెర్ట్ గా ఉండాలని ఆదేశించారు. గురువారం నాడు ఆర్ అండ్ బి అధికారులతో మంత్రి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. క్షేత్ర స్థాయి పరిస్థితులను ఆర్ అండ్ బి శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా మెదక్, సంగారెడ్డి, కామారెడ్డి, సిరిసిల్ల, నిర్మల్ జిల్లాల్లో పరిస్థితులపై సమీక్షించిన మంత్రి, కాజ్ వే లు, కల్వర్టులు, బ్రిడ్జిలు, కోతకు గురైన రోడ్ల వివరాలు అధికారులను అడిగితెలుసుకున్నారు. అదేవిధంగా ప్రజా రవాణాకు ఇబ్బంది లేకుండా చూడాలని, తెగిన రోడ్లు, కల్వర్టుల వద్ద వర్షాలు తగ్గుముఖం పట్టగానే తాత్కాలిక మరమ్మతులు చేపడతామన్నారు. ప్రత్యామ్నాయ మార్గాల్లో ట్రాఫిక్ మళ్లింపు చేయాలని అధికారులకు సూచించారు. ప్రాణ నష్టం జరగకుండా పోలీస్, ఎలక్ట్రిసిటీ-, ఇరిగేషన్, పంచాయతీ రాజ్, రెవెన్యూ శాఖలతో సమన్వయం చేసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు. డైన రోడ్లు, వంతెనలకు సంబంధించి శాశ్వత నిర్మాణాలకు ప్రతిపాదనలు రూపొందించాలని అధికారులకు ఆదేశాలు జారీచేశారు. ఆర్ అండ్ బి హెడ్ ఆఫీస్ లో కంట్రోల్ సెంటర్ కు వస్తున్న ఫిర్యాదులు, సమాచార వివరాలపై మంత్రి ఆరా తీయగా.. స్టేట్ రోడ్స్ సి.ఈ ఆధ్వర్యంలో షిఫ్టుకు నలుగురు చొప్పున 24 గంటలు మానిటరింగ్ చేస్తున్నట్లు- చెప్పారు. మొత్తంగా 206 చోట్ల సిడి వర్క్స్ దెబ్బతిన్నాయని, రోడ్లు, కాజ్ వే,మైనర్ బ్రిడ్జిలు, కల్వర్టులు తాత్కాలికంగా, శాశ్వతంగా పునరుద్ధరించాలని ప్రాథమికంగా గుర్తించినట్లు- పేర్కొన్నారు. తాత్కాలిక పునరుద్ధరణకు 53.76 కోట్లు- వరకు ఖర్చు అవుతుందని, శాశ్వత పునరుద్ధరణ కోసం 1157.46 కోట్లు- అవసరమవుతాయని అంచనా వేసినట్లు- పేర్కొన్నారు.









పార్టీలో చేరింది మొదలు.. ఇప్పటి జెండా దించలేదు.. కండువా మార్చాలేదు.. ఎన్ని ఆటంకాలు ఎదురైనా మథనపడలేదు.. ఒత్తిళ్లకు తలొగ్గలేదు. టీనేజ్‌లో పార్టీలో చేరినా ఆయన.. ఇప్పటి వరకు పార్టీ వదల్లేదు.. సుమారు 50 ఏండ్లుగా పార్టీలో కొనసాగుతూ ప్రజలకు సేవ చేస్తూ వస్తున్నారు. విద్యార్థి నాయకుడి నుంచి ప్రస్తుతం టీపీసీసీ జనరల్ సెక్రటరీగా ఎదిగారు. ఏ ఎన్నికలు వచ్చినా పార్టీలో కీలక పాత్ర పోషించారు. ఆయనే కాంగ్రెస్‌వికారాబాద్‌మైనార్టీ నాయకుడు అబ్దుల్ వహీద్.

# ఎత్తిన జెండా దించలే!


## పార్టీ మారాలని ఒత్తిడి ఇచ్చినా తలొగ్గలే.. టీనేజీ నుంచే పార్టీ అంటే ప్రాణం..



- పార్టీ సిద్ధాంతాలే అతని సిద్ధాంతాలు
- రాజకీయం కాదు.. ప్రజా సేవే లక్ష్యం
- ఆయనే కాంగ్రెస్ వికారాబాద్ మైనార్టీ నాయకుడు అబ్దుల్ వహీద్


కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ మైనార్టీలకు, వెనుకబడిన వర్గాలకు న్యాయం చేస్తుందంటారు అబ్దుల్ వహీద్. తన దృష్టిలో కాంగ్రెస్ పార్టీ కేవలం అధికారం కోసం ఏర్పడింది కాదని, ఇది దేశానికి స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం వంటి సూత్రాలను పరిరక్షించే ఒక భావజాల పార్టీ అని పేర్కొంటారు. 1976లో తాను ఎన్ఎస్‌యూఐలో చేరినప్పుడు, తన హృదయంలో ఒక విషయం స్పష్టమైందని, దేశానికి నిజమైన స్వరంగా నిలిచిన ఏకైక పార్టీ కాంగ్రెస్ అని భావిస్తున్నానని చెబుతున్నారు. అందుకే తన జీవితంలో ఎన్నో అవకాశాలు వచ్చినా, అనేక రాజకీయ పార్టీలు నాకు ఆహ్వానాలు పంపినా, ఎప్పుడూ కాంగ్రెస్ సిద్ధాంతాల నుంచి వైదొలగలేదని, రాజకీయాలు సిద్ధాంతాలను ఫాలో అవ్వాలని నమ్ముతా అని అంటున్నారు. ఆయన రాజకీయ ప్రయాణం, అనుభవాలు, ప్రజల కోసం చేసిన సేవల గురించి మరిన్ని వివరాలు ఆయన ద్వారానే తెలుసుకుందాం.. రండి..

- నేటి సాక్షి, వికారాబాద్ (ఎర్రోళ్ల ఆనంద్)



### ప్రస్తుత స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తో మీకు ఉన్న రాజకీయ అనుబంధం?

గడ్డం ప్రసాద్ కుమార్ నా రాజకీయ గురువు. నేను ఆయనతో కలిసి అడుగులో అడుగు వేస్తూ పని చేశా. గత ప్రభుత్వాల హయాంలో మైనార్టీల కోసం ఏమీ జరగలేదు. ఆయన మైనార్టీల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారు. ఆయన కృషితో వికారాబాద్‌లో ఉర్దూ మీడియం డిగ్రీ కళాశాల మంజూరై, అడ్మిషన్లు కూడా ప్రారంభమయ్యాయి. గతంలో జూనియర్ కళాశాలను కూడా ఆయనే మంజూరు చేయించారు. మైనార్టీల కోసం ఇలాంటి మంచి పనులు చేస్తున్న సభాపతిని మైనార్టీ ప్రజలు గుండెల్లో పెట్టుకుంటారు. ఆయన నాయకత్వంలో ఇక్కడ అనేక అభివృద్ధి పనులు జరిగాయి. ఆయనకు మైనార్టీల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నా.



### మీ రాజకీయ జీవితం, మీరు ఎదుర్కొన్న సవాళ్లను వివరించండి?

నా పేరు అబ్దుల్ వాహిద్. నేను 1976లో కాంగ్రెస్ పార్టీలో చేరా. అప్పుడు నా వయసు 16 ఏండ్లు. నేను ఎన్ఎస్ యూఐలో పని చేసేవాడిని. ఆ సమయంలో మన దేశం తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలో ఉంది. నాటి ప్రధాని ఇందిరా గాంధీ పార్టీ సభ్యులతో ఈ సమస్యపై చర్చించి, ఒక కొత్త కార్యక్రమాన్ని రూపొందించారు. ఆ సమయంలో మన దేశంలో ఆర్థిక సమస్యలు, రాజకీయ అస్థిరత, చైనా, పాకిస్తాన్ దేశాలతో యుద్ధాలు కూడా ఉన్నాయి. మన దేశం ఎన్నో సమస్యలను ఎదుర్కొంటోంది. ఈ పరిస్థితుల్లో, ఇందిరా గాంధీ దేశానికి కొత్త దిశానిర్దేశం చేసి, కాంగ్రెస్ పార్టీని ముందుకు నడిపించారు.

### మీ దృష్టిలో కాంగ్రెస్ పార్టీ ప్రత్యేకత ఏమిటి?

కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ మైనార్టీలకు, వెనుకబడిన వర్గాలకు న్యాయం చేసింది. చేస్తుంది కూడా. సమానత్వం, స్వేచ్ఛ, సెక్యులరిజం కోసం నిలబడ్డ ఏకైక పార్టీ ఇది. నా దృష్టిలో కాంగ్రెస్ పార్టీ కేవలం అధికారం కోసం ఏర్పడింది కాదు.. ఇది దేశానికి స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం వంటి సూత్రాలను పరిరక్షించే ఒక భావజాల పార్టీ. నేను చిన్నతనం నుంచే కాంగ్రెస్ నాయకులను చూస్తూ పెరిగా. వారు దేశం కోసం ఎన్నో త్యాగాలు చేశారు. 1975లో నేను ఎన్ఎస్ యూఐ లో చేరినప్పుడు, నా హృదయంలో ఒక విషయం స్పష్టమైంది. దేశానికి నిజమైన స్వరంగా నిలిచిన ఏకైక పార్టీ కాంగ్రెస్ అని నేను భావించా. అందుకే నా జీవితంలో ఎన్నో అవకాశాలు వచ్చినా, అనేక రాజకీయ పార్టీలు నాకు ఆహ్వానాలు పంపినా, ఎప్పుడూ కాంగ్రెస్ సిద్ధాంతాల నుంచి వైదొలగలేదు. రాజకీయాలు సిద్ధాంతాలను ఫాలో అవ్వాలని నమ్ముతా.

### కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్క ముస్లిం మంత్రి కూడా ఎందుకు లేరు? కానీ, బీఆర్ఎస్ ప్రభుత్వంలో డిప్యూటీ సీఎం, హోంమంత్రిగా ముస్లింలు ఉన్నారు కదా?



బీఆర్ఎస్ ప్రభుత్వంలో ముస్లిం మంత్రి ఉన్నప్పటికీ, వారికి ఎలాంటి అధికారాలు, బాధ్యతలు లేవు. హోంమంత్రి కూడా నామమాత్రపు హొదాలోనే ఉన్నారు. వారికి రేవంత్ రెడ్డి గురించి మాట్లాడే హక్కు కూడా లేదు. త్వరలో కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక బలమైన ముస్లిం మంత్రి ఉంటారు.

### మీరు మీ రాజకీయ జీవితంలో ఏ ముఖ్యమైన ఎన్నికల్లో పాత్ర పోషించారు?

నా రాజకీయ జీవితం ప్రారంభం నుంచే నేను ప్రజలతో కలిసే ఉండేవాడిని. పార్టీ సిద్ధాంతాలు, విలువలపై నాకు నమ్మకం ఉంది. అందుకే పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేస్తూ వచ్చా. నా రాజకీయ ప్రయాణం 1978లో ప్రారంభమైంది. బంటారం మండలంలో పార్టీకి చెందిన కార్యక్రమాలను నడిపి, మాణిక్ రావు విజయం సాధించడంలో కీలక యాత్ర పోషించా. 1985లో తాండూర్‌లో చందు మహారాజ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొని, స్థానిక ప్రజలను ఆయనకు మద్దతుగా నిలబడేందుకు కృషి చేశా. 2004లో నారాయణ్ రావు ఎన్నికల ప్రణాళిక రచించడం నుంచి విజయం సాధించేంత వరకూ ప్రతి సందర్భంలో కీలక పాత్ర పోషించా.

### ప్రశ్న: పార్టీలో మీరు ఏయే పదవులను నిర్వహించారు?

అబ్దుల్ వాహిద్: నా రాజకీయ ప్రయాణం నిరంతర కృషి, అంకితభావంతో సాగింది. తొలినాళ్లలో నేను యూత్ కాంగ్రెస్ మండల్ జనరల్ సెక్రటరీగా బాధ్యతలు చేపట్టాను. ఈ సమయంలో, నేను యువత విద్య ఉపాధి సమస్యలను పరిష్కరించేందుకు చురుకుగా పనిచేశాను. 1987లో నన్ను జిల్లా కార్యదర్శిగా నియమించారు. అక్కడ నా పనితీరుకు గుర్తింపు లభించింది. 1988లో నాకు జిల్లా జనరల్ సెక్రటరీ పదవి లభించింది. 2001లో నేను విద్యా కమిటీ మండల్ చైర్మన్‌గా నియమించబడ్డాను. ఈ పదవిలో ఉంటూ, గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థుల కోసం 7వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఉన్న పాఠశాలలను అప్‌గ్రేడ్ చేయడానికి నేను ఎంతగానో కృషి చేశా. ఇది నాకు గర్వకారణమైన ప్రజాసేవ. 2004లో నేను మండల్ పార్టీ ఇన్‌చార్జిగా, 2005లో కో-ఇన్‌చార్జిగా బాధ్యతలు నిర్వర్తించా. 2019 నుండి 2023 వరకు సుదీర్ఘకాలం బంటారం మండల్ పార్టీ అధ్యక్షుడిగా పార్టీని ముందుండి నడిపించా. అదేవిధంగా, 2019 నుండి 2023 వరకు కూడా నేను కోటిపల్లి మండల్ పార్టీ అధ్యక్షుడిగా సేవలు అందించా. నవంబర్ 2023లో, నాకు రాష్ట్ర మైనారిటీ సెల్ జనరల్ సెక్రటరీగా గౌరవప్రదమైన మరియు కీలకమైన బాధ్యతను అప్పగించారు. ఈ బాధ్యతను నేను నిర్వర్తిస్తున్నా.

### బీఆర్ఎస్‌లో భారీ చేరికలు జరుగుతున్నాయి కదా?

కేటీఆర్‌సమక్షంలో 300 మంది నాయకులు బీఆర్ఎస్ పార్టీలోకి చేరినట్టు వార్తలు వెలువడ్డాయి. వాస్తవం ఏమిటంటే, ఆ పార్టీలో చేరిన ముగ్గురు నాయకులను కూడా చూపలేరు.

### ఇతర పార్టీల్లో చేరమని ఒత్తిడి వచ్చిందా?

అవును.. బీఆర్ఎస్, టీడీపీ వంటి అనేక పార్టీల నుంచి నాకు ఆహ్వానాలు అందాయి. కానీ, నా సిద్ధాంతాలతో నేను ఎప్పుడూ రాజీ పడలేదు. నేను ఎల్లప్పుడూ కాంగ్రెస్ పార్టీకి విధేయుడిగానే ఉన్నా.

### మీ నాయకత్వంలో ఏ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు జరిగాయి?

ప్రధానంగా బంటారం, కోట్‌పల్లి, ప్రతి బస్తీలోనూ నేను రోడ్లు, విద్య, నీటి పారుదల, ఇతర ప్రాథమిక సౌకర్యాల మెరుగుపరచేందుకు కృషి చేశా.

### 45 ఏండ్ల పాటు కాంగ్రెస్ పార్టీకి మీరు చేసిన సేవలను ఎలా చూస్తారు?

నేను ఒక పదవిని ఒక బాధ్యతగా కాకుండా, ప్రజల సేవగా చూస్తా. నేను ప్రజలకు సేవకుడిగా ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా. ప్రజాసేవ అనేది నా గుర్తింపు.

### మీ రాజకీయ జీవితంలో మీకు అత్యంత గర్వించదగిన క్షణం ఏది?

45 ఏండ్ల నా సేవలకు గుర్తింపుగా టీపీసీసీ మైనార్టీ సెల్ జనరల్ సెక్రటరీగా నియమించడం నా జీవితంలో అత్యంత గర్వించదగిన క్షణం.

### పార్టీ అంతర్గత క్రమశిక్షణ, వ్యవస్థలో మీ పాత్ర ఏమిటి?

మండల అధ్యక్షుడు, జిల్లా సెక్రటరీ, రాష్ట్ర జనరల్ సెక్రటరీగా నేను పార్టీని బలోపేతం చేయడానికి, కార్యకర్తలను ఐక్యం చేయడానికి, పార్టీని క్రియాశీలంగా ఉంచడానికి కృషి చేశా.

### ఏ నాయకుల నుంచి మీకు స్ఫూర్తి లభించింది?

రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, రాజశేఖర్ రెడ్డి, జగ్జీవన్ రామ్, గడ్డం ప్రసాద్ కుమార్ వంటి నాయకులు నాకు ఎల్లప్పుడూ మార్గదర్శకులుగా ఉన్నారు. వాళ్లే నాకు స్ఫూర్తి.

### యువతకు మీరు ఇచ్చే సందేశం ఏమిటి?

నిజాయితీ, నిష్పక్షపాతంతో, సిద్ధాంతాలతో రాజీ పడకుండా యువత రాజకీయాల్లోకి రావాలి. ప్రజా సేవ కోసం రాజకీయాల్లోకి వచ్చి, స్వలాభం కోసం పార్టీ మార్చుకోవద్దు.




నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా...
6 కరీంనగర్ శుక్రవారం 29 ఆగస్టు 2025






# డెంగ్యూ విజృంభిస్తోంది..

## ఈ సీజన్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలివే!




ప్రతి సంవత్సరం, ఆగస్టు నుంచి అక్టోబర్ మధ్య డెంగ్యూ కేసుల సంఖ్య అమాంతం పెరిగిపోతుంది. చాలా ప్రాంతాల్లో ఈ విషజ్వరాల ధాటికి మంచం ఎక్కేస్తుంటారు. వర్షాకాలంలో పారిశుద్ధ్యం సరిగా లేకపోవడం, మురికి కాలువలు మూసుకుపోవడం, నిలిచి ఉన్న నీరు, అధిక తేమ ఈడిస్ దోమల సంతానోత్పత్తికి స్థావరాలుగా మారతాయి. ప్రభుత్వం ఏటా డెంగ్యూ నివారణ కోసం ప్రత్యేక ప్రజారోగ్య కార్యక్రమాలు చేపడుతున్నప్పటికీ ఎప్పటికప్పుడు ఈ వైరల్ ఫీవర్ జనాలను బెంబేలెత్తిస్తూనే ఉంది. కనీసం ఈ సీజన్లో అయినా డెంగ్యూ దోమ కాటు నుంచి సురక్షితంగా ఉండాలంటే పాటించాల్సిన నివారణ చర్యలు తెలుసుకోండి.

### డెంగ్యూ అంటే ఏమిటి?

ఫ్లేవీ విరస్ కుటుంబానికి చెందిన నాలుగు విభిన్న రకాల వైరస్‌లు డెంగ్యూ జ్వరాన్ని కలిగిస్తాయి. ఈ వైరస్‌లు ప్రధానంగా ఆడ ఈడిస్ ఈజిప్టై దోమల కాటుతో ఒక వ్యక్తి నుండి మరొకరికి వ్యాపిస్తాయి. ఒకసారి డెంగ్యూ వచ్చిన తర్వాత ఆ రకం వైరస్‌పై శరీరానికి రోగనిరోధక శక్తి ఏర్పడుతుంది. అదే రకం మళ్లీ దాడి చేయదు. కానీ మిగతా మూడు రకాల వైరస్‌లతో మాత్రం ఇంకా మూడు సార్లు డెంగ్యూ వచ్చే అవకాశం ఉంటుంది. అంటే ఒకరికి జీవితంలో గరిష్ఠంగా నాలుగు సార్లు డెంగ్యూ వచ్చే అవకాశముంది. ముఖ్యంగా, రెండోసారి లేదా మూడోసారి వ్యాధి సోకితే అది పూర్తిగా భిన్నమైన వైరస్ వల్ల రావడం వల్ల జ్వరం తీవ్రతరం కావచ్చు.





### డెంగ్యూ నివారణకు పాటించాల్సిన ముఖ్యమైన జాగ్రత్తలు:

1. దోమల కాటు నుంచి రక్షణ పొందేందుకు శరీరం మొత్తం కప్పి ఉంచేలా ఫుల్ హ్యాండ్స్ టాప్స్, ఫుల్ ప్యాంట్లు ధరించాలి.
2. దోమ కాటు నివారణకు క్రీములు రాసుకోండి.
3. ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోండి. కిటికీలు, తలుపులకు దోమలను అడ్డుకునేలా జాలీలు వేయండి.
4. ఇంటి చుట్టూ నీరు నిల్వ ఉండే కంటైనర్లు, జార్లు, కూలర్‌లు ఉంటే తరచూ శుభ్రం చేయండి. కొబ్బరి చిప్పలు, ప్లాస్టిక్ బాటిళ్లను పారవేయండి.
5. ఇంటి బయట గడ్డి, చెత్త, ఆకులు వంటి దోమల సంతానోత్పత్తికి అనుకూలమైన ప్రాంతాలను క్లీన్ చేయండి.
6. ఇంట్లో లిక్విడ్ మోస్కిటో రిపెలెంట్లు, కోయిల్స్, వేపర్స్ వాడండి. అవసరమైతే స్వచ్ఛంద సంస్థలు లేదా మున్సిపాలిటీ ద్వారా స్ప్రే చేయించండి.
7. ఉదయం 6 నుంచి 10 మధ్య, సాయంత్రం 4 నుంచి 7 మధ్య డెంగ్యూ దోమలు చురుగ్గా ఉంటాయి. ఈ సమయంలో కుట్టకుండా జాగ్రత్త వహించండి.
8. పిల్లలు బయటకు ఆడుకోవడానికి వెళ్లేటప్పుడు రిపెలెంట్లు, ఫుల్ డ్రెస్సింగ్ ఉండేలా చూడాలి.
9. జ్వరం వస్తే ఎప్పుడూ పారాసిటమాల్ మాత్రమే వాడాలి. aspirin లేదా ibuprofen డాక్టర్ సలహా లేకుండా తీసుకోవద్దు. (వీటితో బ్లీడింగ్ ప్రమాదం ఉంటుంది).

### డెంగ్యూ ముఖ్య లక్షణాలు

అకస్మాత్తుగా తీవ్రమైన జ్వరం, మోకాళ్లు, తొడలు, వెన్నెముక, మెడ, తల వెనుక భాగం వంటి చోట్ల తీవ్రమైన నొప్పులు, తల నొప్పి, కళ్ల వెనుక భాగంలో నొప్పి, ఉబ్బసం, వాంతులు, అలసట, ఆకలిగా అనిపించకపోవడం, చర్మంపై ఎర్రటి రాషెస్, మూత్రంలో, వాంతి, ముక్కులో రక్తస్రావం, దంతాల నుంచి రక్తస్రావం వంటి లక్షణాలు ఉంటాయి. జ్వరం 3 రోజులకు పైగా కొనసాగితే తక్షణమే వైద్యుడిని సంప్రదించండి.

# జీలకర్ర నీళ్లను రోజూ పరగడుపునే తాగితే కలిగే అద్భుతమైన లాభాలు ఇవే..!

జీలకర్ర మనందరి ఇళ్లలోనూ ఉంటుంది. దీన్ని ఎంతో కాలంగా వంట ఇంటి పదార్థంగా ఉపయోగిస్తున్నారు. జీలకర్రను రోజూ మనం వంటల్లో వేస్తుంటాం. ఇది చక్కని సువాసనను కలిగి ఉంటుంది. జీలకర్రను తినడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. అయితే దీన్ని నేరుగా తినలేరు. కానీ జీలకర్రను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను ఉదయం పరగడుపునే తాగవచ్చు. రోజూ ఉదయం పరగడుపునే జీలకర్ర నీళ్లను ఒక కప్పు మోతాదులో తాగాల్సి ఉంటుంది. దీంతో అనేక లాభాలు కలుగుతాయి. జీలకర్రలో కుమినాల్డిహైడ్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది జీర్ణాశయ ఎంజైమ్‌లు ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. దీని వల్ల మనం తిన్న ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. పరగడుపునే జీలకర్ర నీళ్లను తాగడం వల్ల అజీర్తి, కడుపు ఉబ్బరం, గ్యాస్, కడుపు నొప్పి వంటి జీర్ణ సమస్యలు తగ్గుతాయి. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది.

### కొవ్వు కరిగి బరువు తగ్గుతారు..

జీలకర్ర నీళ్లను సేవిస్తుంటే శరీర మెటబాలిజం పెరుగుతుంది. దీని వల్ల క్యాలరీలు ఖర్చవుతాయి. కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. బరువు తగ్గాలని చూస్తున్నవారు జీలకర్ర నీళ్లను తాగుతుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. ఈ నీళ్లను తాగితే ఆకలి నియంత్రణలో ఉంటుంది. దీంతో ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. జీలకర్ర నీళ్లను సేవించడం వల్ల శరీరంలో ఉన్న టాక్సిన్లు బయటకు పోతాయి. శరీరం అంతర్గతంగా శుభ్రంగా మారుతుంది. జీలకర్ర నీళ్లను తాగుతుంటే లివర్, కిడ్నీలు సైతం శుభ్రంగా ఉంటాయి. ఆయా భాగాల్లో ఉండే వ్యర్థాలు సులభంగా బయటకు వెళ్లిపోతాయి. లివర్ పనితీరు మెరుగు పడుతుంది. కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. కిడ్నీ స్టోన్లు కరిగిపోతాయి. మూత్రాశయ సంబంధిత సమస్యలు తగ్గుతాయి.

### రోగ నిరోధక వ్యవస్థకు..

జీలకర్రలో ఐరన్‌తోపాటు యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి అధికంగా ఉంటాయి. ఇవి రోగ నిరోధక వ్యవస్థను బలంగా మారుస్తాయి. దీని వల్ల ఇన్ఫెక్షన్లు తగ్గుతాయి. శరీరం వ్యాధులకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుంది. జీలకర్రలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. జీలకర్రలో యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉంటాయి. ఇవి చర్మ సమస్యలను తగ్గిస్తాయి. ముఖ్యంగా మొటిమలను తగ్గించేందుకు దోహదం చేస్తాయి. దీంతో ముఖం కాంతివంతంగా మారి మెరుస్తుంది. యవ్వనంగా కనిపిస్తారు. ముఖంపై ఉండే ముడతలు, మచ్చలు తొలగిపోతాయి. జీలకర్ర నీళ్లను రోజూ తాగుతుంటే షుగర్ లెవల్స్ తగ్గుతాయి. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం.. ఈ నీళ్లను తాగితే శరీరం ఇన్సులిన్‌ను మెరుగ్గా ఉపయోగించుకుంటుంది. దీంతో షుగర్ లెవల్స్ అదుపులో ఉంటాయి. డయాబెటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది.

### ఎవరు తాగకూడదు..?

జీలకర్ర నీళ్లు బీపీని తగ్గించడంలో సహాయం చేస్తాయి. కొలెస్ట్రాల్, ట్రై గ్లిజరైడ్ స్థాయిలను నియంత్రణలో ఉంచుతాయి. దీని వల్ల రక్త నాళాల్లోని అడ్డంకులు తొలగిపోతాయి. గుండె పోటు రాకుండా నివారించవచ్చు. ఇక జీలకర్ర నీళ్లను మరీ అతిగా తాగకూడదు. ఒక కప్పు మోతాదులోనే సేవించాలి. లేదంటే కడుపులో మంట వచ్చే అవకాశం ఉంటుంది. గర్భిణీలు, పాలిచ్చే తల్లులు కూడా ఈ నీళ్లను తాగకూడదు.

# పర్పుల్ కలర్ క్యాబేజీని తింటే ఇన్ని లాభాలు ఉన్నాయా..?

## రోజూ కచ్చితంగా తినాల్సిందే.. ఎందుకంటే..?

క్యాబేజీని సాధారణంగా చాలా మంది అంత ఇష్టంగా తినరు. దీని నుంచి వచ్చే వాసన కొందరిలో వికారాన్ని కలగజేస్తుంది. కనుక క్యాబేజీ అంటే పెద్దగా ఇష్టపడరు. కొందరు దీంతో వేపుడు, పప్పు, పచ్చడి చేసుకుంటారు. అయితే క్యాబేజీలో ఎన్నో రకాలు ఉన్నాయి. వాటిల్లో ఆకుపచ్చ క్యాబేజీ, పర్పుల్ క్యాబేజీలను మనం ఎక్కువగా ఉపయోగిస్తుంటాం. సాధారణంగా చాలా మంది ఆకుపచ్చ క్యాబేజీ తింటారు. కానీ పర్పుల్ కలర్ క్యాబేజీని తినడం వల్ల కూడా ఎన్నో లాభాలను పొందవచ్చు. పర్పుల్ కలర్ క్యాబేజీని రెడ్ క్యాబేజీ అని కూడా పిలుస్తారు. ఇది బ్రస్సికా జాతికి చెందినది. బ్రోకలీ, కాలిఫ్లవర్ లు కూడా ఇదే జాతికి చెందుతాయి. పర్పుల్ కలర్ క్యాబేజీలో అధిక మొత్తంలో ఆంథో సయనిన్స్ అని పిలవబడే యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. అందువల్లే పర్పుల్ కలర్ క్యాబేజీ ఆ రంగులో ఉంటుంది. ఇక దీన్ని తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు.

### గుండె జబ్బులు రాకుండా..

పర్పుల్ కలర్ క్యాబేజీని పోషకాలకు గనిగా చెప్పవచ్చు. అనేక రకాల యాంటీ ఆక్సిడెంట్లు ఇందులో ఉంటాయి. ఆంథోసయనిన్స్ ఇందులో అధిక మొత్తంలో ఉంటాయి. ఇది ఫ్లేవనాయిడ్స్ జాతికి చెందుతుంది. మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. గుండె జబ్బులు, క్యాన్సర్ రాకుండా చూస్తుంది. ఈ క్యాబేజీలో విటమిన్ సి, కెరోటినాయిడ్స్ కూడా ఎక్కువగానే ఉంటాయి. ఇవి శరీరంలో అంతర్గతంగా ఉండే వాపులను తగ్గిస్తాయి. దీంతో గుండె పోటు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. పర్పుల్ కలర్ క్యాబేజీని రోజుకు ఒక కప్పు మోతాదులో తింటే మనకు రోజుకు కావల్సిన విటమిన్ సి దాదాపుగా లభిస్తుంది. విటమిన్ సి వల్ల రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. కొల్లాజెన్ ఉత్పత్తి అవుతుంది. ఇది చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది.



### జీర్ణ వ్యవస్థకు..

ఈ క్యాబేజీలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందేలా చేస్తుంది. దీంతో మలబద్దకం తగ్గుతుంది. పర్పుల్ రంగు క్యాబేజీలో ఉండే ఆంథో సయనిన్స్ కారణంగా బీపీ నియంత్రణలో ఉంటుంది. రక్తనాళాల వాపులు తగ్గిపోతాయి. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఈ క్యాబేజీలో ఉండే పొటాషియం బీపీని నియంత్రించడంలో సహాయం చేస్తుంది. కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. దీని వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా అడ్డుకోవచ్చు. ఈ క్యాబేజీలో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. అందువల్ల గుండె జబ్బులు, ఆర్థరైటిస్ రాకుండా చూస్తుంది. ఇందులో ఉండే అనేక రకాల యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ ఫ్లామేటరీ సమ్మేళనాలు శరీరంలో అంతర్గతంగా, బాహ్యంగా ఉండే వాపులను తగ్గిస్తాయి.

### ఎలా తినాలి..?

పర్పుల్ రంగు క్యాబేజీలో విటమిన్ కె, క్యాల్షియం, మెగ్నిషియం అధిక మొత్తంలో ఉంటాయి. ఇది ఎముకలను దృఢంగా మార్చి ఆరోగ్యంగా ఉంచుతాయి. వృద్ధాప్యంలో ఆస్టియోపోరోసిస్ రాకుండా చూస్తాయి. ఈ క్యాబేజీలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, ఇతర సమ్మేళనాలు క్యాన్సర్ రాకుండా చూస్తాయని సైంటిస్టుల అధ్యయనాల్లో తేలింది. ఇక పర్పుల్ రంగు క్యాబేజీని ఉడికించాల్సిన పనిలేదు. నేరుగా అలాగే తినవచ్చు. కానీ బాగా శుభ్రం చేసి తినాలి. దీన్ని నేరుగా తినలేమని అనుకుంటే తురుం లాగా పట్టి సలాడ్స్, ఇతర ఆహారాల్లో కలిపి తినవచ్చు. పచ్చిగా తినలేమని అనుకునేవారు ఈ క్యాబేజీతో సూప్ తయారు చేసి తాగవచ్చు. లేదా పెనంపై కాస్త వేయించి తినవచ్చు. ఈ విధంగా పర్పుల్ రంగు క్యాబేజీని తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

# నకిలీ ఔషధాలు పెరిగిపోతున్నాయ్..

## అసలైనవో? కాదో? తెలుసుకోండిలా!

మార్కెట్లలో నకిలీ మందుల బెడద రోజురోజుకూ పెరుగుతోంది. దీని కారణంగా ప్రజలు నిజమైన మందులు ఏవో గుర్తించడం కష్టతరం అవుతోంది. ఇటీవల, కోట్లాది రూపాయల విలువైన నకిలీ మందులను వివిధ రాష్ట్రాలకు పంపుతున్న వార్తలు సంచలనం రేపాయి. ఇటీవల ఆగ్రాలో నకిలీ మందుల మార్కెట్‌పై దాడి చేసి రూ.3.32 కోట్ల విలువైన నకిలీ మందులను స్వాధీనం చేసుకున్నారు. ఇదే ఇప్పటివరకు జరిగిన అతిపెద్ద దాడిగా తెలుస్తోంది. కాబట్టి, ప్రజలు తమ ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు నిజమైన, నకిలీ మందుల మధ్య తేడాను తప్పక తెలుసుకోవాల్సిన అవసరం ఉంది.



### నకిలీ మందులు ఎందుకు ప్రమాదకరం?

అనారోగ్యంతో ఉన్నప్పుడు సరైన మందు కాకుండా నకిలీ మందులు తీసుకుంటే ఏమి జరుగుతుందో ఊహించుకోండి?. ఆరోగ్యం మెరుగుపడటానికి బదులుగా మరింత దిగజారిపోతుంది. కొన్నిసార్లు, నకిలీ మందులలో శరీరానికి హాని కలిగించే రసాయనాలు ఉంటాయి. కాబట్టి వాటిని తీసుకోవడం చాలా ప్రమాదకరం. ముఖ్యంగా అధిక రక్తపోటు, మధుమేహం, గుండె సమస్యలు, క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధులు ఉన్నవారికి.

### నకిలీ మందులను గుర్తించడానికి టిప్స్

ప్యాకేజింగ్‌ని జాగ్రత్తగా చూడండి. మంచి మందులు సాధారణంగా మంచి నాణ్యత గల ప్యాకేజింగ్ కలిగి ఉంటాయి. నకిలీ మందులు తరచుగా అస్పష్టమైన ముద్రణ, తప్పుగా రాయబడిన పదాలు లేదా వదులుగా ఉండే ప్యాకేజింగ్ కలిగి ఉంటాయి.

MRP, బ్యాచ్ నంబర్, గడువు తేదీని తనిఖీ చేయండి. ఈ వివరాలు నిజమైన మందులపై స్పష్టంగా ముద్రించి ఉంటాయి. నకిలీ మందులలో బ్యాచ్ నంబర్ వింతగా కనిపించవచ్చు లేదా అన్ని ప్యాక్‌లలో ఒకే సమాచారం ఉండవచ్చు.

బార్‌కోడ్ లేదా QR కోడ్‌ను స్కాన్ చేయండి. ఇప్పుడు చాలా కంపెనీలు QR కోడ్‌లను అందిస్తున్నాయి. వాటిని మొబైల్ ఫోన్‌తో స్కాన్ చేయడం ద్వారా ఆ ఔషధ కంపెనీ వద్ద రికార్డులు ఉన్నాయో లేదో మీకు త్వరగా తెలుస్తుంది.

ఔషధం రంగు, ఆకారాన్ని గమనించండి. నిజమైన ఔషధం రంగు, ఆకారం ఎల్లప్పుడూ ఒకేలా ఉంటాయి. నకిలీ ఔషధం నిస్తేజంగా లేదా అతిగా మెరుస్తూ కనిపించవచ్చు.

బిల్లుతో మందులు కొనండి. ఔషధం ధర రూ. 10 లేదా రూ. 1000 అయినా కొనుగోలు చేసిన తర్వాత బిల్లు తీసుకోవాలని ఎల్లప్పుడూ గుర్తుంచుకోండి. బిల్లు లేకుండా మీకు మందు ఇస్తే కొనకండి.

ఔషధం కొనుగోలు చేసేటప్పుడు కంపెనీ లోగో, సీల్‌ను తనిఖీ చేయండి. ఈ రోజుల్లో, చాలా నకిలీ ప్యాకేజింగ్‌లు కంపెనీ లోగోను కూడా కాపీ చేస్తాయి. కానీ జాగ్రత్తగా పరిశీలిస్తే చేస్తే తేడాలు కనిపిస్తాయి.

ఔషధం తీసుకున్న తర్వాత ఎటువంటి ప్రభావం లేకపోతే లేదా శరీరంలో వింత ప్రతిచర్య ఉంటే వెంటనే వైద్యుడిని సంప్రదించండి. ఔషధాన్ని కంపెనీకి లేదా ఔషధ విభాగానికి నివేదించండి. నకిలీ మందులు అమ్మే ముఠాలపై ప్రభుత్వం కూడా నిరంతరం చర్యలు తీసుకుంటోంది, కానీ సామాన్యులకు దీని గురించి పెద్దగా అవగాహన లేకపోవడంతో ఈ వ్యాపారాన్ని ఆపడం కష్టమవుతోంది. అందుకే పండ్లు, కూరగాయలు కొనుగోలు చేసేటప్పుడు నాణ్యతను తనిఖీ చేసినట్లే మందులు తీసుకునేటప్పుడు కూడా జాగ్రత్తగా ఉండటం ముఖ్యం. కాబట్టి, మీరు ఈసారి మందులు కొనుగోలు చేసేటప్పుడు, పైన పేర్కొన్న అంశాలను గుర్తుంచుకోండి.

# నేటి సాక్షి

TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలుగా...

శుక్రవారం 29 ఆగస్టు 2025 | కరీంనగర్ | 7


# అహ్మదాబాద్‌లో 2030 కామన్వెల్త్ గేమ్స్!

## అంతర్జాతీయ క్రీడా వేదికగా భారత్

## యూనియన్ కేబినెట్ మీటింగ్‌లో గ్రీన్ సిగ్నల్






భారతదేశం మరోసారి అంతర్జాతీయ క్రీడా వేదికగా నిలవబోతోంది. 2030 కామన్వెల్త్ గేమ్స్‌ను నిర్వహించేందుకు హోస్ట్ చేయడానికి భారత్ సిద్ధమవుతోంది. ఈ మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో జరిగిన యూనియన్ కేబినెట్ మీటింగ్‌లో బిడ్ వేసే ప్రతిపాదనకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. బిడ్ గెలిస్తే అహ్మదాబాద్‌లో ఈ గ్రాండ్ ఈవెంట్ జరగనుంది. అది కూడా గుజరాత్ సర్కార్‌కి గ్రాంట్ ఇన్ ఎయిడ్‌తో సహా అన్ని సపోర్ట్‌లతో జరగనుంది. ఒకవేళ మన బిడ్ గెలిస్తే, హోస్ట్ కొలాబరేషన్ అగ్రిమెంట్ (%ఎజూ%) కూడా సైన్ అవుతుంది. బిడ్ ఆమోదం పొందితే, గుజరాత్ ప్రభుత్వానికి సహకార ఒప్పందం, గ్రాంట్%-%ఇన్%-%ఎయిడ్ మంజూరు చేయడానికి కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది. కామన్వెల్త్ క్రీడల్లో 72 దేశాల నుంచి అథ్లెట్లు పాల్గొననున్నారు. ఈ క్రీడల సమయంలో దేశాన్ని పెద్ద సంఖ్యలో అథ్లెట్లు, కోచ్‌లు, సాంకేతిక అధికారులు, పర్యాటకులు, మీడియా వ్యక్తులు సందర్శించనున్నారు. దీంతో స్థానిక వ్యాపారాలకు ప్రయోజనం చేకూరడంతో పాటు ఆదాయం కూడా లభించనుంది. అహ్మదాబాద్?లో వరల్డ్ క్లాస్ స్టేడియంలు, అత్యాధునిక ట్రైనింగ్ ఫెసిలిటీస్, స్పోర్ట్స్ పట్ల ఉన్న ప్యాషన్ సహా అనేకం ఉన్నాయి. నరేంద్ర మోదీ స్టేడియం కూడా ఇక్కడే ఉంది. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద స్టేడియం. 2023లో ఐసీసీ క్రికెట్ వరల్డ్ కప్ ఫైనల్‌ని సక్సెస్‌ఫుల్‌గా హోస్ట్ చేసిన ఈ స్టేడియం, కామన్వెల్త్ గేమ్స్ 2030కి కూడా రెడీగా ఉంది. ఇక్కడ అథ్లెట్లు, కోచ్‌లు, టెక్నికల్ ఆఫీసర్లు, టూరిస్టులు, మీడియా పర్సన్స్ సహా అందరూ ఒక చోట అందుబాటులో ఉంటారు. "భారతదేశంలో కామన్‌వెల్త్ గేమ్స్‌ని నిర్వహించడం పర్యాటకాన్ని పెంచడంతో పాటు ఉద్యోగాలను సృష్టించడం, లక్షలాది మంది యువ అథ్లెట్లకు స్ఫూర్తినిచ్చే శాశ్వత ప్రభావాన్ని చూపుతుంది. అంతేకాకుండా స్పోర్ట్స్ సైన్స్, ఈవెంట్ ఆపరేషన్స్, మేనేజ్‌మెంట్, లాజిస్టిక్స్, ట్రాన్స్‌పోర్ట్ కోఆర్డినేటర్లు, బ్రాడ్‌కాస్ట్, మీడియా, %ఐ%, కమ్యూనికేషన్స్, పబ్లిక్ రిలేషన్స్, ఇతర రంగాలలో కూడా పెద్ద సంఖ్యలో నిపుణులు అవకాశాలను పొందుతారు" అని కేంద్ర మంత్రివర్గం తెలిపింది. ఇండియాతో పాటు, నైజీరియా, మరో రెండు దేశాలు కూడా 2030లో బహుళ-క్రీడా మహోత్సవాన్ని నిర్వహించడానికి ఆసక్తిని వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. 2030 కామన్వెల్త్ క్రీడలకు తుది ఆతిథ్య దేశాన్ని నవంబర్ చివరి వారంలో గ్లాస్గోలో జరిగే కామన్వెల్త్ స్పోర్ట్ జనరల్ అసెంబ్లీ నిర్ణయిస్తుంది. ఈ కామన్వెల్త్ గేమ్స్‌లో 72 దేశాల నుంచి అథ్లెట్లు పాల్గొంటారు. ఇది కేవలం స్పోర్ట్స్ ఈవెంట్ మాత్రమే కాదు, ఒక గ్లోబల్ సెలబ్రేషన్ అని కూడా చెప్పవచ్చు. ఈ ఈవెంట్ వల్ల లోకల్ వ్యాపారాలకు కూడా మేలు జరుగుతుంది. హోటల్స్, రెస్టారెంట్లు, టూరిజం... అన్నీ బూస్ట్ అవుతాయి. అంతేకాదు, ఈ ఈవెంట్ వల్ల ఉద్యోగ అవకాశాలు కూడా పెరుగుతాయి. స్పోర్ట్స్, సైన్స్, ఈవెంట్ మేనేజ్‌మెంట్, లాజిస్టిక్స్, బ్రాడ్‌కాస్ట్, మీడియా, %ఐ%, కమ్యూనికేషన్స్... ఇలా ఎన్నో రంగాల్లో యువతకు అవకాశాలు దొరుకుతాయి. ఈ మెగా ఈవెంట్ ఉద్యోగ అవకాశాలను సృష్టించి, పర్యాటకాన్ని పెంచుతుందని, పెద్ద ఎత్తున జరిగే క్రీడా ఈవెంట్‌లకు సంబంధించిన రంగాలలో నిపుణుల వృద్ధికి తోడ్పడుతుందని తెలిపారు. కామన్వెల్త్ గేమ్స్ విజయవంతంగా నిర్వహించి ఒలింపిక్స్ కూడా నిర్వహించాలని కేంద్రం భావిస్తోంది.

# ఐపీఎల్‌కు గుడ్‌బై రవిచంద్రన్ అశ్విన్

### నా ఐపీఎల్ ప్రయాణం ఇక్కడితో ముగుస్తోందని పోస్ట్

### చెన్నై, పంజాబ్, దిల్లీ, రాజస్థాన్, పుణె జట్లకు ప్రాతినిధ్యం

### ఇప్పటికే అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన అశ్విన్




భారత్ స్టార్ బౌలర్ రవిచంద్రన్ అశ్విన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఐపీఎల్‌కు గుడ్‌బై చెప్తున్నట్లు ప్రకటించారు. చివరిగా అశ్విన్ చెన్నై సూపర్ కింగ్స్ తరఫున ఐపీఎల్ టోర్నీ ఆడాడు. ఐపీఎల్‌లో పలు ఫ్రాంచైజీల తరఫున కూడా అశ్విన్ ఉత్తమ ప్రతిభ కనబరిచారు. 221 ఐపీఎల్ మ్యాచ్‌లు ఆడిన అశ్విన్ 187 వికెట్లు తీశాడు. ఆయన చెన్నై, పంజాబ్, దిల్లీ, రాజస్థాన్, పుణె జట్లకు ప్రాతినిధ్యం వహించాడు. ఇప్పటికే అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన అశ్విన్, తాజాగా ఐపీఎల్ నుంచి కూడా తప్పుకోవడంతో.. అతని ఫ్యాన్స్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అశ్విన్ తన నిర్ణయాన్ని సోషల్ మీడియా వేదిక %శ% లో వెల్లడించారు. "ఒక ప్రత్యేకమైన రోజు, అందుకే కొత్త ఆరంభం. నా ఐపీఎల్ ప్రయాణం ఇక్కడితో ముగుస్తోంది. కానీ, ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా వివిధ లీగ్‌ల్లో ఆడేందుకు నా కొత్త అధ్యాయం మొదలవుతోంది" అని ఆయన తెలిపారు. అశ్విన్ తన 16 సీజన్ల ఐపీఎల్ కెరీర్‌లో మొత్తం 221 మ్యాచ్‌లు ఆడారు. ఇందులో 187 వికెట్లు తీశారు. ఆయన బౌలింగ్ సగటు 30.22 కాగా, ఎకానమీ రేట్ 7.20, స్ట్రైక్ రేట్ 25.2. ఉత్తమ బౌలింగ్ ఫిగర్స్ 4/34 వికెట్లు. బ్యాట్స్‌మన్‌గా కూడా అశ్విన్ రాణించారు. 92 ఇన్నింగ్స్‌ల్లో 833 పరుగులు సాధించారు. 118.15 స్ట్రైక్ రేట్, 13.01 సగటుతో తన బ్యాటింగ్ కొనసాగించారు. ఐపీఎల్‌లో అశ్విన్ అత్యధిక వ్యక్తిగత స్కోరు 50 పరుగులు. చెన్నై సూపర్ కింగ్స్ తరఫున అశ్విన్ ఎన్నో మధుర క్షణాలను అందించారు. 2010, 2011లో ఐపీఎల్ టైటిల్ గెలుపులో కీలక పాత్ర పోషించారు. 2010లో ఛాంపియన్స్ లీగ్ టి20లో ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా నిలిచారు. 2011 ఐపీఎల్ ఫైనల్లో మొదటి ఓవర్ వేసి, క్రిస్ గేల్‌ను డక్ అవుట్ చేసి జట్టును విజయం వైపు నడిపించారు. 2014లో మరోసారి ఛాంపియన్స్ లీగ్ టైటిల్ గెలిచారు. 2025లో చెన్నై సూపర్ కింగ్స్ టీమ్ అశ్విన్ ను రూ. 9.75 కోట్లు వెచ్చించి తిరిగి జట్టులోకి తీసుకుంది. 38 ఏళ్ల అశ్విన్ పదేళ్ల విరామం తర్వాత 2025లో చెన్నై సూపర్ కింగ్స్ జట్టులో చేరాడు. ఎన్నో అంచనాలతో మెగా ఆక్షన్ లోకి అడుగుపెట్టిన అశ్విన్ ను చెన్నై రూ. 9.75 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసింది. లోకల్ ప్లేయర్ కావడంతో ఈ వెటరన్ స్పిన్నర్ పై సీఎస్కె యాజమాన్యం ఎన్నో అంచనాలు పెట్టుకుంది. అయితే ఐపీఎల్ 2025లో అశ్విన్ ఘోరంగా విఫలమయ్యాడు. తొమ్మిది మ్యాచ్‌ల్లో మాత్రమే ఆడి 9.13 ఎకానమీ రేటుతో ఏడు వికెట్లు మాత్రమే తీసుకున్నాడు. బ్యాటింగ్‌లోనూ రాణించింది లేదు. ఐపీఎల్ 2026 సీజన్ లో అశ్విన్ ను రిలీజ్ చేయడం ఖాయమనే హింట్స్ చెన్నై జట్టు నుంచి అందాయి. 2009 నుండి 2015 వరకు ఆరు సీజన్లు సీఎస్కె జట్టు తరఫున ఆడాడు. 2016 నుంచి 2024 మధ్య ఢిల్లీ క్యాపిటల్స్, పంజాబ్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్ ఫ్రాంచైజీలకు ప్రాతినిధ్యం వహించాడు.

# నేటి నుంచే కబడ్డీ పండుగ

### పీకేఎల్ సరికొత్త సీజన్ ప్రారంభం

### విశాఖపట్టణం వేదికగా అకురార్పణ






కబడ్డీ క్రీడను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లిన ప్రో కబడ్డీ లీగ్ (పీకేఎల్) సరికొత్త సీజన్‌కు సర్వం సిద్ధమైంది. విశాఖపట్టణం వేదికగా దేశీయ కబడ్డీ లీగ్ ప్రారంభం కానుండగా ఈవెంట్‌కు అన్నీ ఏర్పాట్లు పూర్తయ్యాయి. జాతీయ క్రీడా దినోత్సవాన వైజాగ్‌లో కబడ్డీ పండగ ప్రారంభం కానుంది. ప్రో కబడ్డీ లీగ్ 12వ సీజన్ ప్రారంభానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తదితరులు హాజరుకానున్నాయి. పీకేల్ కొత్త సీజన్ విశేషాలు ఇలా ఉన్నాయి. కోట్లాది మంది కబడ్డీ అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్న ప్రో కబడ్డీ లీగ్ (పీకేఎల్) 12వ సీజన్‌కు రంగం సిద్ధమైంది. శుక్రవారం ఆరంభ మ్యాచ్‌లో తమిళ్ తలైవాస్‌తో తెలుగు టైటాన్స్ ఢీ కొట్టనుంది. ఈసారి వినూత్న మార్పులతో సరికొత్త ఉత్సాహం, ఉత్కంఠమైన పోరాటాలతో ఈ సీజన్ ప్రేక్షకులకు కనువిందు చేయనుంది. ఏడేళ్ల తర్వాత వైజాగ్‌కు ఈ లీగ్ తిరిగి వస్తోంది. జాతీయ క్రీడా దినోత్సవం రోజున ప్రారంభం కానుండడంతో పెద్ద స్థాయిలో క్రీడాకారులు పాల్గొననున్నారు. ఈ సీజన్ ఆరంభ మ్యాచ్‌లో ఆతిథ్య జట్టు, ఫేవరెట్ అయిన తెలుగు టైటాన్స్.. తమిళ్ తలైవాస్‌తో తలపడనుంది. రెండో మ్యాచ్‌లో బెంగళూరు బుల్స్, పుణెరి పల్టాన్ జట్లు పోటీపడనున్నాయి. ఈ మ్యాచ్‌లు వైజాగ్‌లోని విశ్వనాథ్ స్పోర్ట్స్ క్లబ్‌లో జరగనున్నాయి. కొత్త సీజన్‌కు శ్రీకారం చుడుతూ గురువారం వరుణ్ బీచ్‌లోని నోవాటెల్‌లో ఏర్పాటు చేసిన ప్రారంభోత్సవ కార్యక్రమం క్రీడాకారులు, నిర్వాహకుల ఉత్సాహంతో నిండిపోయింది.

# 2027 వన్డే ప్రపంచకప్‌లో ఆడటమే నా లక్ష్యం

### నా రిటైర్‌మెంట్ ఎప్పుడనేది ఎవరూ నిర్ణయించలేరు

### ఆటపై విసుగు వచ్చేవరకే ఆడుతూనే ఉంటాను

### టీమ్ ఇండియాకు సీనియర్ ప్లేయర్ మహ్మద్ షమీ




టీమ్ ఇండియాకు సీనియర్ ప్లేయర్ మహ్మద్ షమీ తన రిటైర్‌మెంట్‌పై వస్తున్న వార్తలకు చెక్ పెట్టాడు. ఇప్పటికే ముగ్గురు సీనియర్ క్రికెటర్లు టెస్టులకు వీడ్కోలు పలికిన నేపథ్యంలో తన పేరు కూడా జాబితాలో ఉందన్న రూమర్స్‌పై షమీ స్పష్టతనిచ్చాడు. రెండేళ్లుగా టెస్టు క్రికెట్ ఆడని షమీ గాయాలతో ఇబ్బందులు ఎదుర్కొన్నా, 2027 వన్డే ప్రపంచకప్‌లో ఆడటం తన లక్ష్యమని చెప్పాడు. "నా రిటైర్‌మెంట్ ఎప్పుడనేది ఎవరూ నిర్ణయించలేరు. ఆటపై విసుగు వచ్చేవరకే ఆడతాను. ఒకవేళ అంతర్జాతీయ క్రికెట్‌లో అవకాశం లేకపోతే దేశవాళీ క్రికెట్‌లో కొనసాగుతా. నేను రిటైర్ అయితే ఎవరి జీవితాలు బాగుపడతాయో చెప్పండి అప్పుడు ఆలోచిస్తా. అంతవరకు ఇలాంటి ఊహాగానాలకు విలువే లేదు" అని షమీ స్పష్టం చేశాడు. తాజాగా తన ఫిట్‌నెస్ పరిస్థితిని కూడా వివరించాడు. "గత రెండు నెలల్లో శరీర బరువును కంట్రోల్ చేశా. నైపుణ్యాలను పదును పెట్టా. సుదీర్ఘంగా స్పెల్స్ వేసేలా ప్రాక్టీస్ చేస్తున్నా. ఫీల్డింగ్, బ్యాటింగ్‌లో కూడా కష్టపడి సాధన చేశా. ఇప్పుడు అన్ని విషయాల్లో కంఫర్ట్‌గా ఉన్నా" అని చెప్పాడు. "నాకు ఇప్పటికీ ఒక కల ఉంది వన్డే వరల్డ్‌కప్‌ను సగర్వంగా ఎత్తుకోవాలి. 2023 వన్డే వరల్డ్‌కప్‌లో ఫైనల్‌కు చేరాం. అభిమానుల మద్దతుతో అక్కడికి వెళ్లాం. కానీ ఫైనల్లో కొంచెం అదృష్టం కలిసి వచ్చిఉంటే ట్రోఫీ మనదే అయ్యేది" అని షమీ గుర్తు చేసుకున్నాడు. మొత్తానికి షమీ రిటైర్‌మెంట్‌పై వస్తున్న వార్తలు కేవలం గాలివార్తలేనని తాను ఇంకా టీమ్ ఇండియాకు సేవ చేయడానికి సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశాడు. ఇటీవల షమీ ప్రత్యేక మైలురాయిని చేరుకున్నాడు. వేగంగా 200 వన్డే వికెట్లు తీసిన భారత బౌలర్‌గా రికార్డు క్రియేట్ చేశాడు. మొత్తంగా ఈ ఫీట్ సాధించిన రెండో వేగవంతమైన బౌలర్‌గా నిలిచాడు. కేవలం 104వ మ్యాచుల్లో ఈ ఘనతను సాధించాడు. 133 మ్యాచుల్లో ఈ రికార్డు అందుకున్న భారత మాజీ పేసర్ అజిత్ అగార్కర్‌ను అధిగమించాడు. ఓవరాల్‌గా మిచెల్ స్టార్క్ (102) షమీ కంటే ముందున్నాడు. ప్రపంచ కప్, ఛాంపియన్స్ ట్రోఫీల్లో అత్యధిక వికెట్లు తీసిన భారత బౌలర్‌గా రికార్డు క్రియేట్ చేశాడు. తన ఖాతాలో 60 వికెట్లు వేసుకున్నాడు. అతడి తర్వాత జహీర్ ఖాన్ (59), జవగల్ శ్రీనాథ్ (47) ఉన్నారు. షమీ తన చివరి వన్డే మ్యాచ్‌ను 2023 నవంబర్ 19న ఆస్ట్రేలియాతో ఆడాడు. అదే ఐసీసీ వన్డే ప్రపంచ కప్ 2023 ఫైనల్ మ్యాచ్. ఆ మ్యాచ్?లో టీమ్ ఇండియా పరాజయంపాలై వరల్డ్ కప్?ను చేజార్చుకుంది. ఆ తర్వాత గాయం కారణంగా షమీ అంతర్జాతీయ క్రికెట్‌కు దూరమయ్యాడు. ఇటీవలే ఇంగ్లాండ్‌తో ఐదు టీ20ల సిరీస్‌లో షమీ మళ్లీ రీఎంట్రీ ఇచ్చాడు. ఆఖరి రెండు మ్యాచ్‌లు ఆడాడు. అయితే ఒక మ్యాచ్‌లో వికెట్లేమీ తీయలేదు. మరో టీ20లో మాత్రం మూడు వికెట్లను తన ఖాతాలో వేసుకున్నాడు.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
8 కరీంనగర్ శుక్రవారం 29 ఆగస్టు 2025

# వేయిమంది డ్యాన్సర్లతో షూట్

## శరవేగంగా రామ్‌చరణ్ పెద్ది సినిమా చిత్రీకరణ

## రామోజీ ఫిల్మ్ సిటీలో కీలక షెడ్యూల్ షూటింగ్ పూర్తి




రామ్‌చరణ్ 'పెద్ది' సినిమా చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది. వినాయక చవితి వేళ కూడా చిత్ర బృందం షూట్‌లో పాల్గొంది. మైసూరులో మొదలైన తాజా షెడ్యూల్‌లో బుధవారం ఓ మాస్ సాంగ్‌ను చిత్రీకరించారు. జానీ మాస్టర్ ఆధ్వర్యంలో రామ్‌చరణ్‌తోపాటు– 1000 మందికిపైగా డ్యాన్సర్లతో సాంగ్ షూట్ చేపట్టారు. సెట్స్ నుంచే చిత్ర బృందం ప్రేక్షకులకు పండగ శుభాకాంక్షలు తెలిపింది. ఈ మేరకు వీడియో విడుదల చేసింది. గ్రామీణ నేపథ్యంతో తెరకెక్కుతున్న స్పోర్ట్స్ డ్రామా మూవీ ఇది. కొన్ని రోజుల క్రితం రామోజీ ఫిల్మ్ సిటీలో కీలక షెడ్యూల్ షూటింగ్ పూర్తిచేసుకున్న సంగతి తెలిసిందే. 'ఉప్పెన' ఫేం బుచ్చిబాబు తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో జాన్వీ కపూర్ హీరోయిన్. కన్నడ నటుడు శివ రాజ్‌కుమార్, బాలీవుడ్ నటు–డు దివ్యేందు శర్మ కీలక పాత్రలు పోషిస్తున్నారు. హీరో– డైరెక్టర్, హీరో– హీరోయిన్ కాంబినేషన్లతోపాటు– ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండటంతో ఈ సినిమాపై ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన ఓ షాట్ మరిన్ని అంచనాలు పెంచింది. వచ్చే ఏడాది మార్చి 27న సినిమా విడుదల కానుంది.




# బాహుబలి ది ఎపిక్

## ప్రభాస్, తమన్నాల రోమాన్స్ కట్

రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కి.. తెలుగు సినిమా ఖ్యాతిని పెంచిన 'బాహుబలి' మరోసారి వండర్స్ సృష్టించడానికి ఒకేచిత్రంగా విడుదలవుతోంది. ఈ చిత్రం విడుదలై పదేళ్లు పూ–ర్తయిన సందర్భంగా మరోసారి ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ చేయనున్నట్లు టీమ్ ప్రకటించింది. రెండు భాగాలుగా వచ్చిన సినిమాలను 'బాహుబలి: ది ఎపిక్' పేరుతో ఒకే భాగంలో తీసుకురానున్నారు. అయితే అందులోని ఏ సన్నివేశాలను కట్ చేస్తారా? అని అందరిలో ఆసక్తి నెలకొంది. తాజాగా ఓ హాలీవుడ్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో దర్శకధీరుడు ఈ సినిమాకు సంబంధించిన కొన్ని విషయాలను పంచుకున్నారు. బాహుబలి: ది ఎపిక్' రిలీజ్ విషయంలో అన్నిటికంటే కష్టమైన పని ఎడిటింగ్ అన్నరు. రెండూ కలిపి దాదాపు 5 గంటల 27 నిమిషాల రన్–టైమ్ ఉన్నాయి. వీటిని కట్ చేసి ఒక భాగంగా విడుదల చేయాలి. ఏ సన్నివేశాలను ఉంచాలి? వేటిని తీసేయాలి? అనే విషయంపై మేం తీవ్రంగా చర్చించుకుంటున్నట్లు వెల్లడించారు. 'బాహుబలి'లోని ప్రతి సన్నివేశం, పాట నాకు విలువైనదే. దేన్ని తీసేయాలో అర్థం కాలేదు. నిడివి తగ్గించాలంటే కొన్ని కట్ చేయక తప్పదు. అందుకే పాట, కొన్ని సన్నివేశాలను తొలగించాలని నిర్ణయించాం. 'కన్నా నిదురించరా' పాటను కట్ చేశాం. అలాగే, ప్రభాస్–తమన్నా మధ్య సాగే కొన్ని రొమాంటిక్ సన్నివేశాలను కూడా తొలగించాలని నిర్ణయించుకున్నాం. 'బాహుబలి: ది ఎపిక్'తో ప్రేక్షకులకు కొత్త అనుభవాన్ని ఇవ్వాలనుకుంటున్నా అని రాజమౌళి తెలిపారు. అక్టోబర్ 31న ఈ సినిమా ప్రపంచ వ్యాప్తంగా ఈ మూవీ విడుదల కానుంది. దీని నిడివి విషయంలో ఎన్నోవార్తలు వస్తున్నప్పటికీ చిత్రబృందం మాత్రం ఇప్పటి వరకూ అధికారికంగా స్పందించలేదు. ఎన్ని గంటలు ఉంటుందనే విషయం రాజమౌళికి తప్ప మరెవ్వరికీ తెలియదని నటు–డు రానా తెలిపారు. తాజాగా విడుదలైన ఈ సినిమా టీజర్ ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది.



# ఓజి సువ్వి..సువ్వి పాట విడుదల

పవన్ కల్యాణ్ హీరోగా దర్శకుడు సుజీత్ తెరకెక్కిస్తున్న సినిమా 'ఓజీ'. పవన్ సరసన ప్రియాంకా మోహన్ నటిస్తున్నారు. గ్యాంగ్‌స్టర్ యాక్షన్ థ్రిల్లర్‌గా సెప్టెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. వినాయక చవితి సందర్భంగా తాజాగా ఈ సినిమా నుంచి 'సువ్వి.. సువ్వి' పాటను చిత్రబృందం విడుదల చేసింది. 'ఉండిపో ఇలాగా.. తోడుగా.. నా మూడు ముళ్లలాగా' అంటూ సాగే లిరిక్స్ కల్యాణ్ చక్రవర్తి రాయగా.. శ్రుతి రంజనీ ఆలపించారు.

# మిరాయ్ ట్రైలర్ విడుదల

యువ నటుడు తేజ సజ్జా ప్రధానపాత్రలో రూపొందుతోన్న చిత్రం 'మిరాయ్'.మంచు మనోజ్ ప్రతినాయకుడిగా కనిపించనున్నారు. కార్తిక్ ఘట్టమనేని దర్శకత్వంలో పాన్ ఇండియా స్థాయిలో ఇది రానుంది. తాజాగా ఈ సినిమా ట్రైలర్‌ను విడుదల చేశారు. 2 నిమిషాల 58 సెకన్లు ఉన్న ఈ వీడియోలో సినిమాలో వీఎఫ్ఎక్స్ ఎఫెక్ట్‌లు ఏ స్థాయిలో ఉ ఒడనున్నాయో చూపారు. డ్రాగన్‌తో హీరో పోరాటం, 'దునియాలో ఏదీ నీది కాదు..' అంటూ వచ్చే డైలాగులు ఆకట్టుకుంటున్నాయి. సెప్టెంబర్ 12న ఈ సినిమా విడుదల కానుంది. టాలీవుడ్ ప్రేక్షకులు ఎంతో ఆత్రుతగా ఎదురు చూస్తున్నా చిత్రాలో 'మిరాయ్' ఇకటి. తేజ సజ్జా హీరోగా, కార్తిక్ ఘట్టమనేని దర్శకత్వంలో రూపొందిస్తున్నారు. ఇప్పటికే విడుదలైప ప్రతి ఒక్క అప్‌డేట్ లో యాక్షన్ సన్నివేశాలను మరొక స్థాయికి తీసుకెళ్లగా.. తాజాగా ఈ సినిమా –ట్రైలర్ విడుదల చేశారు. కాగా ఈ –ట్రైలర్ మంచి ప్రామిసింగ్‌గా ఉందని చెప్పాలి. ముఖ్యమైన ఓ 9 శక్తివంతమైన గ్రంథాలు.. వాటి కోసం వెతికే విలన్, వాటిని అతనికి చిక్కకుండా చేసేందుకు పోరాటం చేసే హీరో ఈ మధ్యలో సాలిడ్ యాక్షన్, అడ్వెంచర్ ఎలిమెంట్స్ ఊహించని లెవెల్లో ఉన్నాయి. మొత్తనికి సెపరేట్ ప్రపంచాన్ని చూపిస్తూ మేకర్స్ ఇంప్రెస్ చేశారు. కాగా ఈ కార్యక్రమంలో తేజ సజ్జా మాట్లాడుతూ.. 'నేను పాన్ ఇండియా హీరో కావాలనుకోవడం లేదు. ఎందుకంటే మన తెలుగు ప్రేక్షకుల కోసం మాత్రమే నటిస్తున్నాను. మీ అందరి మెప్పు కోసం వర్క్ చేస్తున్నాను. నా సినిమా మిగతా వారికి నచ్చితే అది బోనస్ మాత్రమే. నేను ఎల్లప్పుడూ మీ దగ్గరే ఉంటాను, మీ కోసం ప్రెస్ మీట్స్ నిర్వహిస్తాను. ఈ సినిమాలో మంచు మనోజ్ కనిపించిన ప్రతిసారీ ఆడియన్స్‌కు గూస్ బంప్స్ వస్తాయి' అని తెలిపారు. అలా తేజ తన అభిమానుల పట్ల

ఉన్న ప్రత్యేక అభిమానాన్ని, వారి కోసం చేస్తున్న కృషిని స్పష్టంగా వ్యక్తం చేశారు. ఆయన చెప్పినట్లు–, ఈ సినిమా పూర్తిగా తెలుగు ప్రేక్షకుల కోసం కట్టు–బడి రూపొందించబడింది. ఈ ప్రాజెక్ట్‌లోని ప్రతి సన్నివేశం ప్రేక్షకులకు కొత్త అనుభవాన్ని ఇవ్వనుందని అర్థం అవుతుంది.



# పచ్చదనంతో అందాల జాన్వీ పులకింపు

అతిలోక సుందరి శ్రీదేవి నట వారసురాలుగా ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ జాన్వీ కపూర్. తల్లి శ్రీదేవి మరణంకు ముందే జాన్వీ కపూర్ మొదటి సినిమా ప్రారంభం అయింది. కానీ జాన్వీ నటించిన మొదటి సినిమా 'ధడక్' విడుదలకు ముందే శ్రీదేవి చనిపోయింది. హీరోయిన్‌గా జాన్వీ కపూర్‌కి కమర్షియల్ బ్రేక్ రాకున్నా అందం కారణంగా వరుస ఆఫర్లు వస్తున్నాయి. 2018 నుంచి జాన్వీ కపూర్ బ్రేక్ కోసం ఎదురు చూస్తుంది. తెలుగులో మొదటి సినిమా దేవర మంచి విజయాన్ని సొంతం చేసుకుంది, కానీ ఆ సినిమాలో జాన్వీ కపూర్ పాత్ర విషయంలో చాలా మంది విమర్శలు చేశారు, ప్రాధాన్యత లేని పాత్ర అని, హీరోయిన్ పాత్ర కాదు అంటూ జాన్వీ కపూర్‌ను చాలా మంది చాలా రకాలుగా ట్రోల్ చేసిన విషయం తెల్సిందే. అయినా జాన్వీ కపూర్ వాటి గురించి ఎప్పుడూ స్పందించదు. దేవర సినిమా తర్వాత తెలుగులో జాన్వీ కపూర్ చేస్తున్న మూవీ 'పెద్ది'. రామ్ చరణ్ హీరోగా బుచ్చి బాబు దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా రంగస్థలం సినిమా రేంజ్‌లో అంతకు మించి అన్నట్లుగా ఉంటుంది అంటూ బుచ్చిబాబు సన్నిహితులు చెబుతున్నారు. రామ్ చరణ్, జాన్వీ కపూర్ కాంబో రొమాంటిక్ లవ్ సీన్స్ సైతం ఆకట్టుకుంటాయి అంటున్నారు. బుచ్చిబాబు దర్శకత్వంలో సినిమా అంటే హీరోయిన్‌కి గుర్తింపు, క్రేజ్ ఉంటుంది. అందుకే ఈ సినిమా తప్పకుండా భారీ విజయాన్ని కట్టబెడుతుంది అనే విశ్వాసం ను చాలా మంది వ్యక్తం చేస్తున్నారు. జాన్వీ కపూర్‌కి మరో బ్లాక్ బస్టర్ విజయాన్ని పెద్ది కట్టబెట్టడం ఖాయం అని ఫ్యాన్స్ నమ్మకంగా ఉన్నారు. సోషల్ మీడియాలో జాన్వీ కపూర్ రెగ్యులర్‌గా అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేయడం మనం చూస్తూ ఉంటాం. ఈ మధ్య కాలంలో ఆమె నుంచి వచ్చిన ప్రతి ఫోటో షూట్ వైరల్ అవుతోంది. ఆకట్టుకునే అందంతో పాటు, మంచి ఔట్ ఫిట్‌ను ధరించడం ద్వారా జాన్వీ కపూర్ ఎప్పటికప్పుడు వైరల్ కావడం మనం చూస్తూ ఉంటాం. తాజాగా మరోసారి జాన్వీ కపూర్ తన అందమైన ఫోటోలను షేర్ చేసింది. ఈసారి గ్రీన్ డ్రెస్‌లో చూపు తిప్పనివ్వడం లేదు అన్నట్లుగా ఉంది. జాన్వీ కపూర్ ఎప్పుడు ఎలాంటి ఫోటోలు షేర్ చేసినా చాలా స్పెషల్‌గా అనిపిస్తాయి. ఈసారి కూడ ఆ గ్రీన్ డ్రెస్‌లో ఒక మూవీ ప్రమోషన్‌లో పాల్గొన్న జాన్వీ కపూర్ అక్కడి ప్రకృతికి పులకించినట్లుగా ఫోటోలకు ఫోజ్ ఇచ్చింది. పెద్దగా స్కిన్ షో చేయకున్నా కూడా ఇలాంటి అందంతో కన్నుల విందు చేస్తుందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.



# ఘాటి ప్రమోషన్లలో కనిపించని అనుష్క

పాన్–ఇండియా స్థాయిలో భారీ అంచనాలతో 'ఘాటి' అనే చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ సినిమా సెప్టెంబర్ 5న థియేటర్లలో రిలీజ్‌కి సిద్ధమవుతోంది. క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో యాక్షన్ క్రైమ్ డ్రామా, గంజాయి మాఫియా నేపథ్యంలో రూపొందుతున్న ఈ మూవీలో అనుష్క ఓ శక్తివంతమైన గిరిజన మహిళ గా కనిపించనుంది. ఇప్పటికే ఈ సినిమా ఫస్ట్ లుక్‌లో అనుష్క అదిరిపోయే గెటప్‌తో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఫ్యాన్స్‌లో ఫుల్ హైప్ నెలకొంది. అయితే ఈ మధ్య కాలంలో సినిమా తో పాటు–ప్రమెషన్స్ విషయంలో కూడా ప్రతి ఒక్క మూవీ టీం చాలా కష్టపడుతున్నారు. కానీ, 'ఘాటి' ప్రమోషన్స్‌లో అనుష్క కనిపించకపోవడం సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అయింది. అయితే.. ఈ విషయంపై నిర్మాత స్పష్టత ఇచ్చారు.. అనుష్క ప్రమోషన్స్‌లో పాల్గొనబోనని షూటింగ్‌కు ముందే స్పష్టంగా తెలిపింది. ఆ మేరకు ఒప్పందం కూడా కుదిరిందని తెలిపారు. దీంతో ఆమె ఎందుకు ప్రమోషన్స్‌కు దూరంగా ఉన్నది? అనే ప్రశ్న పై టాలీవుడ్ వర్గాల్లో రూమర్లు వినిపిస్తున్నాయి. వ్యక్తిగత కారణాలా, లేదా ఇతర సినిమాల కమిట్‌మెంట్స్ కారణమా అన్నది తెలిడం లేదు. ప్రీరిలీజ్ ఈవెంట్‌కు అయినా అనుష్క హాజరేయేనా? అనే అంశం ఫ్యాన్స్‌లో చర్చనీయాంశంగా మారింది. అంటే దీని బట్టి సినిమా షూటింగ్ వరకు మాత్రమే అనుష్క కమిటైనట్లు–, ప్రమోషన్, సక్సెస్ మీట్‌లకు హాజరు కారని స్పష్టంగా తెలుస్తోంది. కానీ అనుష్క హాజరు కాలేకపోయినా, ఘాటి టీమ్ దేశవ్యాప్తంగా ప్రమోషన్లకు సిద్ధంగా ఉంది.

Printed, Published and Owned by **SHAIK FAREED,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SHAIK FAREED.** RNI NO : **TGTEL/25/A1737** Email: netisakshinews@gmail.com. Phone No: 9119949944, 966605221

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శుక్రవారం
29 ఆగస్టు 2025


# అపోలోలో సైబర్ డిఫెన్స్ శిక్షణ

## ప్రారంభించిన వీసీ డా. హెచ్. వినోద్ భట్



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** చిత్తూరు, ఆగస్టు 28: ది అపోలో యూనివర్సిటీ, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు జరగనున్న నైతిక హ్యాకింగ్, సైబర్ రక్షణపై ప్రాక్టికల్ శిక్షణా శిబిరం(ఎథికల్ హ్యాకింగ్ %ద% సైబర్ డిఫెన్స్ హ్యాండ్స్%-%ఆన్ వర్క్‌షాప్) గురువారం అపోలో నాలెడ్జ్ సిటీ క్యాంపస్‌లో ఘనంగా ప్రారంభమైంది. వైస్ చాన్స్‌లర్ డా. హెచ్. వినోద్ భట్ దీన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిజిటల్ యుగంలో సైబర్ నేరాలు వేగంగా పెరుగుతున్నాయని, అపరిచిత కాల్స్, మోసపూరిత మెసేజ్‌లు, ఆన్‌లైన్ ట్రాన్సాక్షన్ మోసాలు రోజువారీ సవాళ్లుగా మారాయని, ప్రభుత్వాలు, బ్యాంకులు, సైబర్ క్రైమ్ సంస్థలు ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేస్తున్నా మోసాలు ఆగడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థులు కేవలం డిగ్రీలు కాకుండా, ప్రాక్టికల్ పరిజ్ఞానం, సాంకేతిక నైపుణ్యాలు నేర్చుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ దిశగా అపోలో యూనివర్సిటీ విద్యార్థులకు బలమైన వేదికను అందిస్తోందని ఆయన తెలిపారు.డా. వినోద్ భట్ పరిశోధనల దిశను ప్రస్తావిస్తూ %-% చాలా పరిశోధనలు వ్యక్తిగత ప్రయోజనాలకే పరిమితమై పోతున్నాయని, సమస్యల పరిష్కార దృష్టితో జరగడం లేదని వ్యాఖ్యానించారు. సమాజానికి ఉపయోగపడే విధంగా పరిశోధనలు జరిగితే ఫలితాలు వేగంగా అందుతాయని తెలిపారు. త్వరలో అపోలో యూనివర్సిటీ ఇంక్యుబేటర్‌ను ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. మూడు రోజులపాటు కొనసాగే ఈ వర్క్‌షాప్‌లో సుమారు 100 మంది విద్యార్థులు పాల్గొంటున్నారు. మొదటి రెండు రోజులు లైవ్ హ్యాండ్స్%-%ఆన్ ట్రైనింగ్, మూడవ రోజు హ్యాకథాన్ నిర్వహించి విద్యార్థులు జట్లుగా తమ ప్రతిభను ప్రదర్శిస్తారు.ప్రముఖ సైబర్ సెక్యూరిటీ నిపుణుడు సృజన్ అట్లూరి, ఆయన బృందం ఈ వర్క్‌షాప్‌కి రిసోర్స్ పర్సన్లుగా వ్యవహరిస్తున్నారు. కార్యక్రమంలో స్కూల్ ఆఫ్ హెల్త్ సైన్సెస్ డీన్ డా. జగదీశన్, కో%-%ఆర్డినేటర్లు డా. మంజు, డా. హిమబిందు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బాలాపూర్ భారీ గణనాథుడి సన్నిధిలో ఎమ్మెల్యే

## బాలాపూర్ భారీ గణనాథుడి సన్నిధిలో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 28 :** రంగారెడ్డి జిల్లామహేశ్వరం నియోజకవర్గంలో బాలాపూర్ లో ని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బాలాపూర్ గ్రామంలో ప్రతిష్ఠించిన భారీ గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, పట్లోళ్ల యువకిశోరం కౌశిక్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ %-% "గణనాథుడి సాక్షిగా తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరుకుంటున్నాను" అని పేర్కొన్నారు.అందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. బాలాపూర్ బీసీ యూత్ గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు కళ్లెం నిరంజన్ రెడ్డి, ఒంగేటి లక్ష్మీ లక్ష్మారెడ్డి, కళ్లెం ఎల్లారెడ్డి, గుండోజీ రఘునందన్ చారి, చిగురింత పెద్ద నరసింహారెడ్డి, అత్తాపురం శ్రీనివాస్ రెడ్డి, మున్నా, కంటి సురేష్ గౌడ్, అరవింద్ గౌడ్, కొప్పుల రాజు, తిమ్మని గిరేష్, ఒంగేటి అశ్విన్ రెడ్డి, ఎల్మటి సుమంత్ రెడ్డి, బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు రామిడి రామిరెడ్డి, అలాగే మాజీ కార్పొరేటర్లు, మాజీ కోఆప్షన్ సభ్యులు, స్థానిక నాయకులు, మహిళా నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

# కమ్మపల్లి లో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** రామచంద్రాపురం మండలంలోని కమ్మపల్లి పంచాయతీలో చిత్తూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి చినబాబు రేషన్ స్మార్ట్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చినబాబు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం లో ఇంటింటికీ రేషన్ సరుకులు పంపిణీ అని ఊదర గొట్టి ప్రజలను మభ్యపెట్టి ఆ వాహనాలు నెలకు ఒక పర్యాయం ఎప్పుడు వస్తుందో తెలియక ప్రజలు రేషన్ సరుకులు కోసం అల్లాడి పోయేవారని, ఇప్పుడు తెలుగుదేశం ప్రభుత్వం లో వయోవృద్ధులకు నేరుగా ఆయా గ్రామాలలో లబ్ధిదారులకు అందజేస్తున్నామని,అదే విధంగా రేషన్ డీలర్లు దగ్గర నెల ఒకటవ తేదీ నుంచి 15 వతేదీ వరకూ సెలవు రోజులలో కూడా అందజేస్తున్నామని తెలిపారు.గతంలో రేషన్ కార్డులలో ఫోటోలు ఉండేవని, ఆస్థానంలో అవి రద్దు చేసి స్మార్ట్ కార్డులు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సురేష్ బాబు,గ్రామ కమిటీ అధ్యక్షుడు మునిరత్నం నాయుడు, పాలడుగు మధుసూదన్, భక్తవత్సల నాయుడు,ఇంగయ్య,గుర్రం గౌతమ్,రావిళ్ల కిరణ్, పంచాయతీ కార్యదర్శి శివప్రసాద్, వీఆర్ఓ ప్రదీప్, డీలర్ చిత్తూరు మాధురి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శక్తి పీఠంలో వైభవోపేతంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** తిరుపతి జిల్లా రామచంద్రాపురం మండలం పరిధిలోని రాయలచెరువు లో వెలసియున్న శ్రీ శక్తిపీఠంలో గురువారం శ్రీ గణపతి నవరాత్రుల ఉత్సవాలు 2వ రోజు, కుర్తాళం పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ సిద్ధేశ్వరానందభారతీ మహాస్వామి దివ్య సమక్షంలో మంత్ర మహేశ్వరి శ్రీ శక్తి పీఠాధీశ్వరి మాతాజీ శ్రీ శ్రీ రమ్యానందభారతీ స్వామినీ ఆధ్వర్యంలో వైభవోపేతంగా జరుగుతున్నాయి. శ్రీ శక్తి గణపతికి విశేష ద్రవ్యములతో, పంచామృత అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం లక్ష మోదకాలతో నిర్వహిస్తున్న హోమాలలో భాగముగా రెండవ రోజు 11,116 మోదకములతో శ్రీ సరస్వతీ మేధోల్క గణపతి హోమమునిర్వహించారు.మాస వారాహి పంచమి సందర్భంగా శ్రీ శ్వేత వారాహి దేవికి మృత్తిక పూజలు ప్రత్యేక హోమం నిర్వహించి, భక్తులకు మృత్తికా ప్రసాదము పంచి పెట్టారు ఈ కార్యక్రమాలలో దేశ విదేశాల నుండి విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని గురువులు, దేవతల అనుగ్రహమును పొందారు.అందరికీ అన్నదానం చేశారు

# మత్తడి పోస్తున్న కటాక్షపురం చెరువు

## ఆనందంలో రైతులు



**నేటి సాక్షి ఆత్మకూర్ :** మండలంలోని కటక్షపురం పెద్ద చెరువు మత్తడి పోస్తున్నది ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు వస్తున్న వరదతో చెరువు నిండి కళకళలాడుతున్నది గురువారం ఉదయం మత్తడి పోస్తున్నదంతో శివారు రైతులందరూ ఎంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు రైతులకు రెండు పంటలు పండుతాయి అని రైతులు ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు అనుమకొండ నుండి ములుగు జిల్లాకు వెళ్లే ప్రధాన రహదారి చెరువు మత్తడి పోస్తుండడంతో ఆ మత్తడి వద్ద పర్యాటకులు ఆగి ఫోటోలు దిగుతూ ఎంజాయ్ చేస్తున్నారు మండలంలోని అతిపెద్ద చెరువు అయినా కటక్షపురం మత్తడి పోస్తుండడంతో మండలంలోని ప్రజలు అక్కడికి వచ్చి చూసి వెళ్ళిపోతున్నారు జాతీయ రహదారిపై పోస్తున్న మత్తడి వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా వాహనదారులకు పర్యాటకులకు ఇలాంటి ఇబ్బందులు కాకుండా ఆత్మకూరు పోలీసులు సూచనలిస్తూ విధులు నిర్వహిస్తున్నారు.

# భారీ వర్షాలు, వరద ముప్పు నేపథ్యంలో భద్రతా చర్యలు

## చందుర్తి సి ఐ వెంకటేశ్వర్లు..



**నేటిసాక్షి ప్రతినిధి చందుర్తి (సతీష్):** చందుర్తి మండలంలో భారీగా కురుస్తున్న వర్షాల కారణంగా వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. ఈ పరిస్థితిని పరిశీలించేందుకు చందుర్తి సర్కిల్ సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ రమేష్ కలిసి మల్యాల, మూడపల్లి, తిమ్మాపూర్, ఎంగల్ గ్రామాలను సందర్శించారు. కల్వర్టులు, వాగులు వద్ద వరద ముప్పు ఉండటంతో బారికేడ్లు, తాడులు ఏర్పాటు చేసి భద్రతా చర్యలు చేపట్టారు. సిబ్బందిని నియమించి, పహారా కట్టేలా సూచనలు ఇచ్చారు. గ్రామస్థులు జాగ్రత్తలు తీసుకోవాలని, వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయవద్దని హెచ్చరించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే పోలీసులను సంప్రదించాల్సిందిగా సూచించారు. మండలంలోని ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**నేటి సాక్షి (ధర్మపురి) :** ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరికి వస్తున్న భారీ వరద దృష్ట్యా ధర్మపురి గోదావరిని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.ఎగువ ప్రాంతాల్లో గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో గోదావరిలో భారీగా వరద వస్తున్న దృష్ట్యా జిల్లా అధికార యంత్రాంగంతో తో కలిసి గోదావరి నది పరివాహక ప్రాంతాన్ని పరిశీలించడం జరిగిందని,గత 15 రోజులుగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి వరద పై రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాల అధికారులతో సమీక్ష నిర్వహించడం జరుగుతుందని,లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులకు సూచించడం జరిగిందని,ప్రజలు ఎవ్వరు ఆందోళన పడాల్సిన అవసరం లేదని,ఎప్పటికప్పుడు జిల్లా అధికారులు,పోలీసులు అందుబాటులో ఉంటారని, అధికారులకు కూడా తీర ప్రాంత ప్రజలు సహకరించాలని తెలిపారు. మంత్రి తో పాటు అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రజ్యోతి సీనియర్ జర్నలిస్టు మణికి మాతృ వియోగం

## లక్ష్మమ్మ భౌతిక కాయానికి చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి నివాళులు..!



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :**చంద్రగిరి నియోజక వర్గం రామచంద్రాపురం మండలంకు చెందిన ఆంధ్రజ్యోతి సీనియర్ జర్నలిస్టు టి.మణికి మాతృ వియోగం కలిగింది. ఆ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి తనయుడు, జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం అధ్యక్షులు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి గురువారం గంగిరెడ్డి పల్లిలోని మణి ఇంటికి చేరుకుని ఆయన తల్లి తంజావూరు లక్ష్మమ్మ భౌతిక కాయానికి నివాళులు అర్పించారు. అనంతరం ఆ కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళు లు అర్పించిన వారిలో ఎంపీపీ బ్రహ్మానంద రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఎద్దుల చంద్రశేఖర్ రెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర విద్యార్థి విభాగ ఉపాధ్యక్షులు ఓబుల్ రెడ్డి, రామచంద్రపురం మండల విద్యార్థి విభాగం అధ్యక్షులు యశ్వంత్ రెడ్డి, డివిజన్ పార్టీ కార్యాలయం అధ్యక్షులు యం. భాస్కర్ రెడ్డి, పి.వి పురం పంచాయతీ కన్వీనర్ భాస్కర్ రాయల్ లు వున్నారు.


# వినాయకుడి పూజలో జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే

## వినాయకుడి పూజలో జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు

**నేటి సాక్షి, దేవరకద్ర ఆగస్టు 28 :** మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్లలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఎంప్లాయిస్ కాలనీలో జరిగిన వినాయక పూజా కార్యక్రమంలో జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ కుటుంబ సభ్యుల సమేతంగా పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అందరికీ ఆయన వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని తాను దేవుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు వినాయక చవితి పండుగను ఘనంగా నిర్వహించిన తీరు తనకు ఎంతో సంతోషం కలిగిస్తుందన్నారు. ఇలాంటి కార్యక్రమాలు మన సంస్కృతి, సాంప్రదాయాలకు అద్దం పడతాయన్నారు. ముఖ్యంగా యువత ఈ సాంప్రదాయాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. ఈ పూజా కార్యక్రమాలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ కుటుంబ సభ్యులను ఆ కాలనీవాసులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆ కాలనీవాసులతోపాటు ఎర్రశేఖర్ యువసేన నాయకులు తదితరులు పాల్గొన్నట్లు ఎర్రశేఖర్ యువసేన నాయకుడు పెద్ద చింతకుంట వేణు గోపాల్ తెలిపారు.



## ఎమ్మెల్యే జిఎంఆర్ కు రాజమూరి శ్రీనివాస్ శుభాకాంక్షలు



**నేటి సాక్షి, దేవరకద్ర ఆగస్టు 28 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) కు గురువారం టి పి సి సి రాష్ట్ర ఓబిసి వైస్ చైర్మన్ టి.సి.శ్రీనివాస్ ముదిరాజ్ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తపోవన్ పాఠశాలలో మట్టి గణపతికి పూజలు



**నేటి సాక్షి, దేవరకద్ర ఆగస్టు 28 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని డోకూర్ ఉన్నత పాఠశాలలో మట్టి గణపతికి పూజలు చేస్తున్నారు. ప్రతి ఏడాది పాఠశాలలో వినాయక చవితి పర్వదిన వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహిస్తారు. అందులో భాగంగానే ఈ ఏడాది కూడా వేడుకలకు పాఠశాల నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా వినాయక మండపాన్ని రకరకాల పూలతో సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. ప్రతిరోజు జరిగే ఈ పూజా కార్యక్రమాలలో పాఠశాల ప్రిన్సిపల్ వర్కుటి నిరంజన్ రెడ్డి తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొంటున్నారు.

## ఘనంగా శ్రీ శ్రీ శ్రీ వినాయకుని ప్రతిష్టాపన

మరికల్ వినాయక ఉత్సవ కమిటీ.....



**నేటి సాక్షి,నారాయణపేట, ఆగస్టు 28 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గురు వారం ఇంద్ర గాంధీ చౌరస్తాలో ప్రతిష్టించిన మట్టి వినాయకుని, పూజ, రేణుక, యువరాజ్ గౌడ్ దంపతులు నిర్వహించడం జరిగింది, వారితో పాటు కమిటీ సభ్యులు కూడా పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు, గణపతి దేవుని ఆశీస్సులతో వారు, వారి కుటుంబసభ్యులు, సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో, ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము, చేసేది మట్టితో, అలంకరించేది ఆకుతో, పూజించేది పూలతో, నిమజ్జనం చేసేది నీటితో, గణపతి అంటే ఆకృతి కాదు ప్రకృతి, అదే మన సనాతన ధర్మం, గణేశుని కృపాకటాక్షం మీపై ఎల్లవేళలా ఉండాలని ఆశిస్తూ ఆశీర్వాదం పొందారు. ఈ కార్యక్రమంలో మరికల్ వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే సతీమణి



**నేటి సాక్షి, దేవరకద్ర ఆగస్టు 28 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని దేవరకద్ర మండలం చినరాజమూర్ గ్రామానికి చెందిన చిన్నచింతకుంట మండలం శ్రీ కురుమూర్తి దేవస్థానం కమిటీ సభ్యుడు, దేవరకద్ర మండల ఓబీసీ సెల్ అధ్యక్షుడు వన్నాడా గోపాల్ కుటుంబ సభ్యులను గురువారం దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి సతీమణి కవిత పరామర్శించారు. గోపాల్ కుమారుడు అరుణ్ కుమార్ జూనియర్ విద్యుత్ లైన్మెన్ గా పనిచేస్తున్నారు. అయితే విధి నిర్వహణలో భాగంగా పనిచేస్తూ ఆయన విద్యుత్ షాక్ కు గురై మృతి చెందారు. దీంతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి సతీమణి కవిత ఆ గ్రామానికి వెళ్లి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుడి పార్థివ దేహం పై పూలమాలవేసి నివాళులర్పించారు. మృతుడు తండ్రి గోపాల్ కు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూనేటి అంజల్ రెడ్డి లతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాయికల్ లో భారీ వర్షం- పొంగిపోర్లుతున్న వాగులు





- తెగిన రోడ్లు, మునిగిన పంట పొలాలు
- ఇళ్లల్లోకి వరదనీటితో ప్రజల ఇబ్బందులు
- లోతట్టు ప్రాంతాలు జలమయం
- వరద ప్రాంతాలకు వెళ్లి పరిస్థితిని సమీక్షించిన కలెక్టర్, ఎస్పీ

**నేటిసాక్షి, రాయికల్ :** రాయికల్ మండలంలో కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు పొంగిపొర్లుతున్నాయి. చెరువులు, కుంటలు నిండు కుండను తలపిస్తున్నాయి. రాయికల్, రామాజీపేట పెద్ద చెరువులు మత్తడి దుంకుతున్నాయి. చాల గ్రామాల్లో లోతట్టు ప్రాంతాలు జలమయం కాగ ఇండ్లలోకి వరద నీరు చేరి ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. రాయికల్, రామాజీపేట, భూపతిపూర్, సింగరావుపేట, మైతాపూర్, ఇటిక్యాల, మూటపెల్లి, కొత్తపేట తదితర గ్రామాల్లోని వాగులు వరదనీటితో పొంగిపోర్లగా ఆయా గ్రామాల వద్ద పంచాయతీ, రెవెన్యూసిబ్బంది బారీకేడ్లను ఏర్పాటు చేసి ప్రజలను అప్రమత్తం చేసారు. వరదనీటితో చాలా గ్రామాల్లో పంట పొలాలు నీట మునిగాయి. దాంతో రైతులు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. బుధవారం రాత్రి నుండి గురువారం వరకు కురిసిన వానతో వరి,మొక్కజొన్న, పసుపు పంటలకు నష్టం వాటిల్లిందని రైతులు తెలిపారు. రాయికల్ నుండి వీరాపూర్కు వెళ్లే రహదారి వరద నీటితో జలమయం కాగ తహసీల్దార్ నాగర్జున, మున్సిపల్ సిబ్బందితో వెళ్లి వరద నీటిని తొలగించే చర్యలు చేపట్టారు. స్థానిక ఎంపిడిఓ చిరంజీవి రాత్రి నుండే పంచాయతీ కార్యదర్శులను అప్రమత్తం చేసి వాగులు, కల్వర్టుల వద్ద బారీకెడ్లను ఏర్పాటు చేసి ప్రమాదాలు జరుగుకుండా చర్యలు తీసుకున్నారు. కాగ రాయికల్ మండలం మైతాపూర్, రామాజీపేట, ఇటిక్యాల వాగులు, ఒర్రెలను జగిత్యాల కలెక్టర్ సత్యప్రసాద్, ఎస్పీ ఆశోక్కుమార్ లు గురువారం వరదనీటి ప్రవహన్ని పరిశీలించి ప్రజలను అప్రమత్తం చేసారు. ప్రజలెవరూ బయటకు రావద్దని సూచించారు.వీరి వెంట సిఐ సుధాకర్, ఎస్ఐ సుధీర్రావు, ఎంపిడిఓ చిరంజీవి, తహసీల్దార్ నాగార్జున, ఆర్ఐలు పద్మయ్య, దేవదాస్, పీ ఎఇ ప్రసాద్ తదితరులు ఉన్నారు. జల దిగ్బందనంలో శివాలయం రాయికల్ పట్టణంలోని శివాలయం, అయ్యప్ప స్వామి దేవాలయాలు గురువారం జలదిగ్బందనంలో చిక్కుకున్నాయి. జన్మయ చెరువు సమీపంలో ఉన్న ఈ ఆలయాల్లోకి పెద్ద ఎత్తున వరద నీరు చేరింది. దాంతో భక్తులు ఆలయాలోకి వెళ్లకుండా వెనుదిరిగారు.

# చిత్తూరులో ఆధునిక ఫిజియోథెరపీ విభాగం ప్రారంభం



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** చిత్తూరు, ఆగస్టు 28ః అపోలో ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ చిత్తూరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పునఃనిర్మించిన ఫిజియోథెరపీ విభాగాన్ని గురువారం ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ డా. సంధ్య హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ డా. రంగనాథ్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డా. రామ్‌గోపాల్, జీఎం డా. వినోద్, అపోలో ఫిజియోథెరపీ కాలేజ్ ప్రిన్సిపల్ డా. కిరణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా. సంధ్య మాట్లాడుతూ %–% "ఫిజియోథెరపీ వృద్ధులకు మాత్రమే కాకుండా ప్రతి వయస్సువారికీ అవసరం" అన్నారు. ప్రిన్సిపల్ డా. కిరణ్ %–% "సెప్టెంబరు 8న ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమాలు, ఆర్థో శిబిరం నిర్వహిస్తాం" అని తెలిపారు. జనరల్ మేనేజర్ డా. వినోద్ %–% "భవిష్యత్తులో ఫిజియోథెరపీ డిమాండ్ మరింత పెరుగుతుందని. అందువల్ల రోగుల పునరావాస సేవలను విస్తరించడంపై %నా×మీా=% ప్రత్యేక దృష్టి సారించింది" అన్నారు. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డా. రామ్‌గోపాల్, మెడికల్ సూపరింటెండెంట్ డా. రంగనాథ్ %–% "ఈ విభాగం ప్రారంభం చిత్తూరు ప్రజలకు గొప్ప వరం. వైద్యసేవల నాణ్యత పెరుగుతుంది" అని పేర్కొన్నారు.

# రైతులకు న్యాయం సాయం కాంగ్రెస్ తోనే

నేటి సాక్షి జిన్నారం:సంగారెడ్డి జిల్లా, జిన్నారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వడ్డే కృష్ణ, ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులను మోసం చేసే పార్టీ లు బీజేపీ, బిఆర్ఎస్, పార్టీలు జిన్నారం రైతులను మోసం చేసారు. గతంలో అధికారం ఉండి బలవంతగా రైతులనుంచి భూముల లాక్కొని 600 గజాల, భూమిని ఇస్తామని రైతుల నమ్మించి మోసం చేశారని విమర్శించారు. ఓట్లు దండుకోవడం కోసం రైతులకు 600 గజాల స్థలం హెచ్ ఎం డి ఏ లే అవుట్ లో ఇస్తామని ప్రొసీడింగ్ పత్రాలు ఇచ్చింది బి,ఆర్,ఎస్ నాయకులు కాదని విమర్శించారు.ఎప్పటికి కాంగ్రెస్ పార్టీ రైతుల వెన్నుముక,గతంలో రైతులకు భూములు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ పేదల పక్షపాతి కాంగ్రెస్ పార్టీ, నియోజకవర్గ ఇన్చార్జి కాట శ్రీనివాస్ గౌడ్, జిల్లా మంత్రి దామోదర రాజ నర్సింహ, ఇన్చార్జి మినిస్టర్ వివేక్ వెంకటస్వామి, దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ గంగు రమేష్, మాజీ ఎంపిటిసి పుట్టి భాస్కర్, నాయకులు అందూర్ సత్యనారాయణ కొరాబోయిన నరేశ్, నరేందర్ గౌడ్, మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శుక్రవారం
29 ఆగస్టు 2025


# యూరియా దుర్వినియోగం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు





## జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**నేటి సాక్షి వికారాబాద్:** వికారాబాద్ జిల్లాలో యూరియా దుర్వినియోగం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు గురువారం కలెక్టరేట్లోని తన ఛాంబర్ లో జిల్లాలో యూరియా లభ్యత, నానో యూరియా వాడకం, చెక్ పోస్ట్ ల ఏర్పాటు తదితర అంశాలపై వ్యవసాయ అధికారులతో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూరియా బ్లాక్ మార్కెట్ కాకుండా జాగ్రత్త తీసుకోవాలని, యూరియా లభ్యతపై రైతులు ఎలాంటి ఆందోళన చెందకూడదనే భరోసా ఇవ్వాలన్నారు. రైతులకు యూరియా లభ్యతకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. జిల్లాలో ఇప్పటివరకు 20124 మెట్రిక్ టన్నుల యురియా సరఫరా చేయడం జరిగిందని,వారం రోజుల్లోగా జిల్లాకు అదనంగా 640 మెట్రిక్ టన్నుల యూరియా రావాల్సి ఉందని ఆయన తెలిపారు. మండల సొసైటీల్లో 184 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని అదేవిధంగా ప్రైవేటు డీలర్ల వద్ద 596 బట్టి టన్నుల యూరియా అందుబాటులో ఉందని కలెక్టర్ తెలిపారు. మార్క్ ఫెడ్ సొసైటీ లకు 100 మెట్రిక్ కన్నుల యూరియాను తరలిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. మండల వ్యవసాయ అధికారులు, విస్తరణ అధికారులు యూరియా విక్రయ కేంద్రాల వద్ద ఉంటూ క్షుణ్ణంగా పరిశీలిస్తూ రైతులకు యూరియా అందే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లా నుండి యూరియా అక్రమంగా ఇతర ప్రాంతాలకు తరలించకుండా ఉండేందుకు సరిహద్దు ప్రాంతాల్లో చెక్ పోస్టులను నిర్వహించి తగు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు పోలీస్, రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి యూరియా ఇతర ప్రాంతాలకు తరలకుండ అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. నానో యూరియా పై రైతులకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. నానో యూరియా వాడకంపై రైతులకు తెలియజేస్తూ వారిని ప్రోత్సహించాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ సుధీర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రాజారత్నం, ఏడిఏ సందీప్ కుమార్, ఎడిలు సౌభాగ్య లక్ష్మి, శంకర్ నాయక్, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు అంకితభావంతో పని చేయాలి

- ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యా ప్రమాణాలకు మెలకువలు గుర్తించాలి.
- విద్యార్థులు సబ్జెక్టులపై పట్టు సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలి.
- వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్.

**నేటి సాక్షి వికారాబాద్:** వికారాబాద్ జిల్లాలో ఉపాధ్యాయులు విధుల పట్ల అంకిత భావంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు. పాఠశాలల నిర్వహణలో అధికారులు చిత్త శుద్ధితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు.గురువారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో మండల విద్యాశాఖ అధికారులు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులతో పాఠశాలల్లో నోట్, వర్క్, పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ ల పంపిణీ, ఉపాధ్యాయ, విద్యార్థుల ముఖ హాజరు, అపార్ ఐడి, ఎఫ్ఎల్ఎన్, పాఠశాలల సందర్శన తదితర అంశాలను ఆన్లైన్ లో పొందుపరిచిన వివరాలపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా అధికారుల ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యా ప్రమాణాలకు తీసుకోవలసిన మెళుకువలు గుర్తించాలన్నారు. సమాజాన్ని మార్చాల్సిన ఉపా ధ్యాయులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం మంచిది కాదన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత కల్పిస్తూ మరమ్మత్తు పనులు చేయించడం జరుగుతుందని ఆయన తెలిపారు. చిన్న చిన్న సమస్యలను అధిగమిస్తూ పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. విధి



విద్యార్థుల బోధన పట్ల మనసుపెట్టి పనిచేయాలని కలెక్టర్ సూచించారు. వివిధ కారణాలతో కాలయాపన చేయకుండా విధుల పట్ల అంకితభావంతో పనిచేయాలని ఆయన అన్నారు. ఎఫ్ఎల్ఎన్ విధానాన్ని సక్రమంగా నిర్వహించాలని, తెలుగు, ఇంగ్లీషు, మ్యాథ్స్ సబ్జెక్టులపై విద్యార్థులకు పట్టు సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. మండల విద్యాధికారులు పాఠశాలలను తప్పనిసరిగా సందర్శిస్తూ సమస్యల నిర్వహణలో భాగంగా చేస్తున్న కార్యక్రమాలను ఆన్ లైన్ లో ఎప్పటికప్పుడు పొందుపరచాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు ముఖ హాజరును తప్పనిసరిగా పాటించాలని, ఇప్పటికీ రిజిస్ట్రేషన్ చేసుకోలేని వారు రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని ఆయన సూచించారు.సమీక్ష సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి, జిల్లా విద్యాధికారి రేణుకా దేవి లు పాల్గొన్నారు.

# విద్యుత్ రంగాన్ని ఆదాయ వనరుగా మార్చిన కూటమి ప్రభుత్వం



- కోతలు వాతలు ప్రజలకు ఆదాయం ఆదానీ అంబానీలకా ?
- విద్యుత్ పోరాటంలో అసువులు బాసిన అమరవీరుల స్ఫూర్తితో ప్రజలపై భారాలు మోపే విద్యుత్ చార్జీల పెంపు, స్మార్ట్ మీటర్ల బిగింపు రద్దు చేసే వరకు పోరాటం
- వామపక్ష నేతల హెచ్చరిక

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** ప్రజలపై భారాలు మోపే విద్యుత్ చార్జీల పెంపు స్పాట్ మీటర్ల విధానాన్ని రద్దు చేసుకోకపోతే కూటమి ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని తక్షణమే స్మార్ట్ మీటర్ల్ని రద్దు చేయాలని వామపక్ష పార్టీ నేతలు సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ రామానాయుడు సిపిఎం జిల్లా కార్యదర్శి వి నాగరాజు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్ హరికృష్ణ సుసి పార్టీ జిల్లా కార్యదర్శి హరీష్ సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి డిమాండ్ చేశారు గురువారం రాష్ట్రవ్యాప్తంగా 10 వామపక్ష పార్టీల పిలుపులో భాగంగా తిరుపతి బైరాగి పట్టెడ లోని సిపిఐ కార్యాలయంలో విద్యుత్ పోరాటంలో తుపాకి తూటాలకు బలై పోయిన రామకృష్ణ విష్ణువర్ధన్ బాలస్వామి లకు విప్లవ జోహార్లు అర్పిస్తూ నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం కూటమి ప్రభుత్వాన్ని దింపడానికి వామపక్ష పార్టీ కార్యకర్తలు అందరూ అమరవీరుల సాక్షిగా విద్యుత్ స్పాట్ మీటర్లు విధానం రద్దయ్యేంతవరకు పోరాటం చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం సిపిఐ కార్యాలయంలో సిపిఐ నగర కార్యదర్శి జే విశ్వనాథ్ సిపిఎం నగర్ కార్యదర్శి వేణు సిపిఐ ఎంఎల్ నగర కార్యదర్శి పి వెంకటరత్నం ల అధ్యక్షతన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ విద్యుత్ చార్జీల పెంపును నిరసిస్తూ 2000 సంవత్సరం ఆగస్టు 28న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వామపక్షాలు తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమంలో శాంతియుతంగా ర్యాలీ జరుగుతుండగా నాటి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం విచక్షణారహితంగా కాల్పులు జరిపి రామకృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వామి లను పొట్టన పెట్టుకుందన్నారు. అనేకమంది వామపక్ష నాయకులు కార్యకర్తలు పోలీసు లాఠీలకు, గుర్రాల దాడులకు, తుపాకి దెబ్బలకు గాయాల పాలయ్యారన్నారు. నాటి పోరాట ఫలితంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ కూడా సంస్కరణలు యథావిధిగా అమలు చేసిందన్నారు. మనిషికి నిత్యం అవసరమైన విద్యుత్ రంగాన్ని మరింత పటిష్టపరిచి, తక్కువ ధరలో ఉత్పత్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకోవాలని విద్యుత్ బారాల ప్రభావం ప్రజలపై ప్రత్యక్షంగా పరోక్షంగా ప్రజల జీవనాన్ని అతలాకుతలం చేస్తుందని అర్ధ జీవిత కాలంగా ఆందోళన సాగిస్తున్న పాలక ప్రభుత్వాలకు ఎన్నికల్లో మాత్రమే ఒక ప్రధాన అస్త్రంగా వాడుకొని అధికారంలోకి రాగానే వాగ్దానాలకు తిలోదకాలు ఇచ్చి ప్రజలపై ఎడాపెడా చార్జీల మోత మోగిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు బాదుడే బాదుడు అనే పోరాటానికి నాయకత్వం వహించి అధికారంలోకి రాగానే మోదుడే మోదుడు అన్న చందంగా సర్చార్జీలు, ట్రూ ఆఫ్ చార్జీలు, సర్దుబాటు చార్జీలు పేరుతో వినియోగం గోరంత, కరెంట్ బిల్లు కొండంత అన్న చందంగా విద్యుత్ ఛార్జీలు పెంచడమే కాకుండా విద్యుత్తు ఉత్పత్తి, పంపిణీ బాధ్యతలు నుండి పూర్తిగా తప్పుకొని అంబానీ, ఆదాని, షిరిడి సాయి లాంటి సంస్థలకు అధిక ధరకు ఒప్పందాలు చేసుకొని వాటి భారాన్ని కూడా ప్రజలపై రుద్దేందుకు సిద్ధం చేశారన్నారు. ఉన్న మీటర్లు పక్కనపెట్టి స్మార్ట్ మీటర్ల పేరుతో స్మార్ట్ దోపిడీకి శ్రీకారం చుట్టారన్నారు. విద్యుత్ చార్జీల పెంపు ప్రభావం ప్రజలపై తీవ్రంగా ఉన్నదని ప్రజలెవరు పెంచిన విద్యుత్ ఛార్జీలు కట్టరాదని, స్మార్ట్ మీటర్లు పగలగొట్టమనీ పిలుపునిచ్చిన చంద్రబాబు, లోకేష్ అధికారంలోకి వచ్చిన ఏడాదిలో వేల కోట్ల రూపాయలు అదనపు ఛార్జీల పేరుతో గత ప్రభుత్వంలో చేపట్టిన సంస్కరణలు యధావిధిగా అమలు చేస్తూ ప్రజలను పట్టిపీడిస్తోందన్నారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానంతో తక్కువ ఖర్చుతో ఎక్కువ విద్యుత్తు ఉత్పత్తికి అవసరమైన వనరులు అందుబాటులో ఉన్నప్పటికీ పాలక ప్రభుత్వాలు ఒక ప్రణాళికాబద్ధంగా కార్పొరేట్ కంపెనీల నుండి ఆర్థిక ప్రయోజనాలు పొందేందుకు అడ్డగోలు విధానాలు రూపొందించి ప్రజలు మోయలేని భారం మోపుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజలకు పెనుబారంగా మారిన విద్యుత్ చార్జీల పెంపు, స్మార్ట్ మీటర్లు బిగింపు రద్దు చేసే వరకు బషీర్ బాగ్ కాల్పులలో మృతి చెందిన అమరవీరుల స్ఫూర్తితో మరో బషీర్ బాగ్ లాంటి పోరాటానికి సిద్ధం కావాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య కే రాధాకృష్ణ ఎన్ చంద్రశేఖర్ రెడ్డి సిపిఐ నగర కార్యదర్శి జె విశ్వనాథ్,కార్యవర్గ సభ్యులు ఎండి రవి కే పద్మనాభరెడ్డి ఎం రామకృష్ణ జే నాగరాజు ఎన్ శివ మహేంద్ర గోవిందస్వామి రామచంద్రయ్య విజయ ప్రమీల సిపిఎం జిల్లా నాయకులు సుబ్రమణ్యం,జయచంద్ర , సాయి లక్ష్మి ,మాదవ్ ,అరుణ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రామిశెట్టి వెంకయ్య ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి జే నాగరాజు డప్పు శీను నాగభూషణం చిన్నం కాళయ్య తదితరులు విద్యుత్ అమర వీరులను స్మరిస్తూ పాటలు పాడారు.

# శుభకార్యానికి హాజరైన మందడి సరోజ్ రెడ్డి



**నేటి సాక్షి, దేవరకద్ర ఆగస్టు 28 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని కౌకుంట్ల మండలం ముచ్చింతల గ్రామానికి చెందిన మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దశరథ్ రెడ్డి మనవడి డోలారోహణ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి తో కలిసి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు, హైకోర్టు న్యాయవాది మందడి సరోజ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తల్లిదండ్రులు మందలించారని యువకుడి ఆత్మహత్య



**నేటిసాక్షి, రాయికల్ :** రాయికల్ మండలం చింతలూర్ గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలో జగిత్యాల రూరల్ మండలం మోరపెల్లి గ్రామానికి చెందిన సుద్దేవార్ వినోద్ (21) అనే యువకుడు చెట్టుకు ఉరి వేసుకొని అత్మహత్యకు పాల్పడినట్లు రాయికల్ ఎఎస్ఐ దేవేందర్నాయక్ తెలిపారు. ఎఎస్ఐ కథనం మే-రకు వివరాలు ఇలా ఉన్నాయి. నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండలం దోమల గండి గ్రామానికి చెందిన సుద్దేవార్ రాములు తన కుటుంబంతో 10 సంవత్సరాల క్రితం జగిత్యాల జిల్లా మోరపల్లి గ్రామానికి జీవనోపాధి నిమిత్తం వచ్చి ఇక్కడే స్థిరపడ్డాడని తెలిపారు. ఇక్కడే ఉంటూ కూరగాయలు అమ్ముకునే జీవిస్తుండగా అతని కొడుకు ఆయన వినోద్ 9వ తరగతి వరకు చదువుకుని ప్రస్తుతం ఇంటి వద్ద ఖాళీ ఉండగా ఏదైనా పని చేసుకోవాలని తల్లి తండ్రులు మందలించినందున మనస్తాపం చెంది ఈనెల 27న ఉదయం అందాద 10 గంటలకు ఇంట్లో నుంచి ఏటో వెళ్లగా తల్లిదండ్రులు అతని కోసం వెతికారు. అలా వెతుకుతుండగా అదే రోజు సాయంత్రం రాయికల్ మండలం చింతలూరు గ్రామ శివారులో అటవీప్రాంతంలో వైరుతో ఉరివేసుకుని చనిపోయి ఉండగా గ్రామస్తులు చూసి పోలీసులకు సమాచారం ఇచ్చారని ఎఎస్ఐ తెలిపారు. మృతుని తండ్రి రాములు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏ ఎస్ ఐ దేవేందర్ తెలిపారు

# డీజే ను సీజ్ చేసిన పోలీసులు




**నేటి సాక్షి, నారాయణపేట, ఆగస్టు 28 :** మతపరమైన ఉత్సవాలలో నారాయణపేట జిల్లా పరిధిలో డీజేలకు అనుమతి లేదని జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఉత్తర్వుల మేరకు నారాయణపేట టౌన్ లో ఓల్డ్ బస్టాండ్ వద్ద నిన్న డీజే ను సీజ్ చేయడం జరిగిందని, డీజే ఓనర్ ఈశ్వర్ s/o ఆశప్ప, బైరం కొండ గ్రామం. డ్రైవర్ నరసింహులు s/o కిష్టప్ప, బైరం కొండ గ్రామం. ఏపీ 28 వి 4212 డీసీఎం వాహనంలో డీజే పెట్టడం జరిగింది. గతం వారం 15 రోజుల నుండి డీజేలకు అనుమతి లేదని పలు మీటింగ్లలో ఎస్పీ తెలిపి, డీజె లకు అనుమతి లేదని ఆర్డిఓ జారీ చేసిన ఆర్డర్ కాపీ ఉత్సవ కమిటీలకు ఇచ్చిన అయినా నారాయణపేటలో డీజే పెట్టడం వల్ల పోలీసులు డిజెను సీజ్ చేసి డ్రైవర్ ఓనర్లపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు.గణేష్ నవరాత్రి ఉత్సవాలు మిలాద్ ఉన్ నబి పండుగల సందర్భంగా నారాయణపేట జిల్లా పరిధిలో డీజేలకు అనుమతి లేదని ఎవరైనా డీజే లు పెడితే సిజ్ చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్పీ గారు హెచ్చరించారు. జిల్లా పరిధిలో డీజే లను పట్టుకోవడానికి ప్రత్యేక స్పెషల్ టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, అందువలన ప్రజలు సంప్రదాయ బాండ్, డప్పులు వాయిద్యాలు, చిన్న సౌండ్ బాక్సులను ఉపయోగించాలని ఎస్పీ తెలిపారు.

# పోలీసుల సమక్షంలో రైతులకు యూరియా పంపిణీ



**నేటి సాక్షి,నారాయణపేట, ఆగస్టు 28 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో పేట వెళ్లే రహదారిలో గల నానో ఫర్టిలైజర్ దుకాణం వద్ద గురువారం యూరియా సంచుల కోసం రైతులు బారులు తిరిగారు. ఎరువుల కోసం రైతులు ఒకేసారి రావడంతో మరికల్ పోలీసుల సమక్షంలో రైతులకు పంపిణీ చేయడం జరిగింది.

# హిందూ - ముస్లిం మతపెద్దలతో శాంతి సమావేశం

- హిందూ - ముస్లిం మతపెద్దలతో శాంతి సమావేశం నిర్వ: జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్.....
- శాంతియుతంగా తమ పండుగలు జరుపుకోవాలి.
- శోభయాత్రలకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుంది.





**నేటి సాక్షి,నారాయణపేట, ఆగస్టు 28:** శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాలు మరియు మిలాద్ ఉన్ నబి పండుగల శోభయాత్ర వచ్చే నెల ఐదో తేదీన ఉన్నందున జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ గురువారం ఉదయం జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో హిందూ ముస్లిం మత పెద్దలతో శాంతి సమావేశం నిర్వహించి ప్రజలంతా కుల మతాలకతీతంగా శాంతియుతంగా తమ పండుగలు జరుపుకోవాలని ఎస్పీ గారు కోరారు.ఈ సందర్భంగా నారాయణపేట టౌన్ లో 5, 6 వ తేదీలో గణేష్ శోభయాత్ర నిర్వహించడం జరుగుతుందని మరియు మిలాద్ ఉన్ నబి పండుగ ర్యాలీ 8 తేదీన నిర్వహించడం జరుగుతుందని మత పెద్దల అంగీకారంతో తెలిపారు. పండుగలు శాంతియుతంగా సోదరా భావంతో జరిగేందుకు తమ వంతు సహకారం అందిస్తామని హిందూ ముస్లిం మత పెద్దలు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ మత పెద్దలకు తీసుకున్న నిర్ణయానికి హర్షం వ్యక్తం చేశారు.అలాగే శోభాయాత్ర సమయంలో జెండాలు కట్టే టాప్పుడు తమకు సమాచారం అందిస్తే పోలీసుల ఆధ్వర్యంలో ఇరు మతాల నుండి 5 మంది మత పెద్దలు ఉండి తమ జెండాలను ఏర్పాటు చేసుకోవాలని అందుకు పోలీస్ సహకారం ఉంటుందని, జెండాల ఏర్పాటు లో పిల్లల ప్రమేయం ఉండకుండా చూసుకోవాలని ఎస్పీ గారు తెలిపారు. జెండాలు తీయని పక్షంలో మున్సిపాలిటీ అధికారులచే తీయించడం జరుగుతుందని ఎస్పీ గారు తెలిపారు. నారాయణపేట జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా డీజేలను నిషేధించడం జరిగిందని అందుకు ప్రతి ఒక్కరి సహకారం అవసరమని, పోలీసులకు తమ సహకారం అందించాలని ఎస్పీ గారు కోరారు. అలాగే జిల్లాలో ఉత్సవాలకు పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగు తుందని, ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకోవడంతోపాటు పూర్తి స్థాయిలో నిఘ ఏర్పాటు చేయడం జరిగిందని, తెలిపారు. ఎవరైనా అల్లర్లు సృష్టించాలని చూస్తే ఉపేక్షించేది లేదని వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎండి రియాజ్ హూల్ హోక్, డీఎస్పీ నల్లపు లింగయ్య, సీఐ లు శివశంకర్, రామ్ లాల్, హిందూ ముస్లిం మత పెద్దలు, అన్ని పార్టీల ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# బొల్లారం మునిసిపల్ పరిధిలో 100 రోజుల ప్రణాళిక




**నేటి సాక్షి (జిన్నారం) బొల్లారం :** బొల్లారం మునిసిపల్ పరిధిలో 100 రోజుల ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా 88 వ రోజు సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ కార్యదర్శి, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో బహిరంగంగా చెత్తను కాల్చడం,నిషేధంపై అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఇందులో భాగంగా పరిశ్రమ యజమానులకు, పట్టణ ప్రజలు, మున్సిపల్ సిబ్బందికి కమిషనర్ బి కిషన్, అధ్యక్షతన అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. బహిరంగంగా చెత్తను కాల్చడం వలన వాయు కాలుష్యం, ప్రజలకు కలిగే అనారోగ్యం, కాలుష్యం పెరిగిపోవడం వల్ల జరిగే అనర్థాలు పరిణామాలు, బహిరంగంగా కాల్చడం నివారణకు పరిశ్రమల యజమానులు, కార్మి కులు, అధికారులు ముఖ్యంగా ప్రజలు ఆచరించవలసిన విధి, విధానాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పరిశుద్ధమైన వాతావరణ పరిరక్షణకు చేపట్టవలసిన కార్యక్రమాలు, చట్టాలను నియమాలను ఉల్లంఘించినవారి పట్ల చేపట్టవలసిన చర్యలు మొదలగు విషయాలపై హాజరైన పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అసిస్టెంట్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శ్రీ రవీందర్ , తాసిల్దార్ శ్రీ దేవదాస్ , సీఐ రవీందర్ రెడ్డి, అవగాహన కల్పించారు. ఇండస్ట్రియల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీ ఆనంద్ రావు , వైస్ ప్రెసిడెంట్ శ్రీ రాయుడు,ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ ఏడి శ్రీ సిహెచ్ మాధవరావు, ఏ ఈ రామకృష్ణారెడ్డి, మేనేజర్ జి. మల్లికార్జున స్వామి , రెవెన్యూ అధికారి టీ.నర్సిములు, వార్డు ఆఫీసర్స్, సానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్, మునిసిపల్ సిబ్బంది , పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎస్పి

- నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి.
- విఘ్నేశ్వరుని ఆశీస్సులతో జిల్లా ప్రజలు సుఖ సౌభాగ్యాలతో జీవించాలి.
- ప్రజల సేవకు పోలీస్ శాఖ నిరంతరం సిద్ధం.
- జిల్లా ఎస్పీ కే నారాయణ రెడ్డి.



**నేటి సాక్షి వికారాబాద్:** వికారాబాద్ జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు ఏర్పాటు చేసిన వినాయక విగ్రహానికి గురువారం నాడు జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పోలీస్ అధికారులు మరియు సిబ్బందితో కలిసి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి మాట్లాడుతూ, "శ్రీ వినాయకుని ఆశీస్సులతో జిల్లా ప్రజలందరూ శాంతి, సౌభాగ్యం, ఆరోగ్యంతో సుఖంగా జీవించాలనే మనస్ఫూర్తి ఆకాంక్షను తెలిపినారు. జిల్లాలో శాంతిభద్రతలు మరింత పటిష్టంగా ఉండాలని, పోలీస్ శాఖ నిరంతరం ప్రజల సేవకు సిద్ధంగా ఉందని" పేర్కొన్నారు. అలాగే ప్రజలందరూ వినాయక నవరాత్రులను సామరస్యంగా, శాంతియుతంగా జరుపుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ పివి మురలీధర్, వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి,ఏఆర్ డిఎస్పి వీరేష్, ఏఓ జోతిర్మణి ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అధికారులంతా అలర్టుగా ఉండాలి



- ప్రజా రక్షణే ధ్యేయంగా పని చేయాలి.
- జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

**నేటిసాక్షి, రాయికల్ :** జగిత్యాల జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు అలెర్ట్ గా ఉండాలని ప్రజలకు ఏ ఇబ్బంది వచ్చినా వెంటనే స్పందించాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశాలు జారీ చేశారు. గురువారం జగిత్యాల జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల ప్రభావంతో లోతట్టు ప్రాంతాలు నీట మునిగే పరిస్థితి ఏర్పడిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తో కలిసి రాయికల్ మండలంలోని రామాజీపేట, మైతాపూర్, ఇటిక్యాల గ్రామాల శివారులోని లో లెవెల్ వంతెనలను కలెక్టర్, ఎస్పీలు పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు కీలక సూచనలు జారీ చేశారు. అధికారులతో మాట్లాడిన కలెక్టర్ వర్షాల ప్రభావం, నీటి ప్రవాహాల స్థితిపై సమాచారం సేకరించి, అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వాగులు, వంతెనలు దాటే సమయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. జిల్లా ప్రజలంతా ఏలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రజలందరికీ నిరంతరం జిల్లా యంత్రాంగం అండగా ఉంటుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. అధికారులంతా జాగ్రత్తగా విధులు నిర్వర్తించాలని ఎక్కడ ఎలాంటి తప్పిదాలకు చోటు ఇవ్వకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీఓ మధు-సూదన్, మండల తహసిల్దార్ నాగార్జున, మరియు ఎంపీడీవో చిరంజీవి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. అంతకుముందు ధర్మపురి గోదావరి నది పరిసరాలు, రాయపట్నం వంతెన, ఆనంతారం లో లెవల్ వంతెనలను పరిశీలించారు.

# నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

మాధ్వార్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు భూపాల్ రెడ్డి



**నేటి సాక్షి, నారాయణపేట, ఆగస్టు 28 :** కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని మాధ్వార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు భూపాల్ రెడ్డి అన్నారు. గురువారం నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని మధ్వార్ గ్రామంలో 14 మంది కి ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇందిరమ్మ గృహాల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాధ్వార్ గ్రామపంచాయతీ సెక్రటరీ సహజాన్ బేగం, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కావాలి రఘు, పెద్ద మొగులన్న, రఘుపతి రెడ్డి, బాలయ్య, మూర్తి, రాములు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# నోటీస్ బోర్డ్లపై ఓటర్ల జాబితా

మరికల్ ఎంపీడీవో కొండన్న....



**నేటి సాక్షి,నారాయణపేట, ఆగస్టు 28 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిషత్ కాంప్లెక్స్, మరికల్ నందు ముసాయిదా ఫోటో ఓటర్ల జాబితాను మరియు ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితాను నోటీస్ బోర్డు యందు ప్రచురించడం జరిగినది. దీనిపై ఏవైనా అభ్యంతరంలో ఉన్నచో తేదీ 28.8.2925 నుండి 30.08.2025 వరకు తమ తమ అభ్యంతరములను ఆయా గ్రామ పంచాయతీలు మరియు మండల పరిషత్ కార్యాలయంలో స్వీకరించడం జరుగును. కావున ఏమైనా అభ్యంతరములు ఉన్నచో తెలియజేయవలసిందిగా మండలంలోని అన్ని రాజకీ పార్టీల నాయకులకు మరియు ప్రజలకు తెలియజేయడమైనది.

# బోర్నపెల్లి గోదావరికి పోటేత్తిన వరదనీరు



**నేటిసాక్షి, రాయికల్ :** రాయికల్ మండలం బోర్నపెల్లి, జగన్నాథ్పూర్ అటవీ గ్రామాల సమీపంలో నుండి ప్రవహిస్తున్న గోదావరి నదికి వరదనీరు పోటేత్తింది. ఎస్సారెస్పీ నీటిని గోదావరిలోకి వదలడం, భారీ వర్షాల నేపథ్యంలో గోదావరి వరదనీటితో ఉధృతంగా ప్రవహిస్తుంది. రాయికల్ ఎంపిడిఓ చిరంజీవి, తహసీల్దార్ నాగార్జున, ఇతర అధికారులు గోదావరి నది సమీప గ్రామాల ప్రజలను అప్రమత్తం చేసారు.

# పింఛన్ల కోసం పోస్ట్ ఆఫీస్ వద్ద నిరీక్షణ చేస్తున్న వృద్ధులు



**నేటి సాక్షి,నారాయణపేట, ఆగస్టు 28 :** నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల కేంద్రంలో పోస్ట్ ఆఫీస్ కార్యాలయం వద్ద గురువారం ధన్వాడ మండల కేంద్రానికి చెందిన పింఛన్ల కోసం నిరీక్షణ చేస్తున్నారు. పింఛన్ డబ్బుల కోసం గంటల తరబడి వేచి చూడవలసిన పరిస్థితి ఏర్పడిందని వృద్ధులు, వికలాంగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి వృద్ధులకు వికలాంగులకు సకాలంలో పింఛన్లు అదే విధంగా చూడాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శుక్రవారం
29 ఆగస్టు 2025


# నాటి వామపక్ష పార్టీల పోరాట ఫలితమే నేటి ఉచిత విద్యుత్

- సీపీఎం,సిపిఐ,సిపిఐఎంల్ న్యూడేమోక్రసి పార్టీలు నివాళులు.



**నేటి సాక్షి వికారాబాద్:** 25సంవత్సరాల క్రితం వామపక్ష పార్టీలు చేసిన పోరాట ఫలితమే నేడు ప్రజలను అనుభవిస్తున్న ఉచిత విద్యుత్ అని సిపిఎం,సిపిఐ, సిపిఐ(ఎంల్) న్యూడేమోక్రసి జిల్లా కార్యదర్శులు ఆర్ మహిపాల్, గోపాల్ రెడ్డి, మహేందర్ అన్నారు. విద్యుత్ పోరాటం జరిగి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జిల్లా కేంద్రంలో నాటి విద్యుత్ పోరాట అమరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల పెట్టుబడి,శ్రామికుల కష్టార్జితంతో ప్రభుత్వ రంగ సంస్థలను స్థాపించారని అటువంటిది,నాటి ప్రభుత్వము ప్రపంచ బ్యాంకు సంస్కరణల్లో భాగంగా విద్యుత్ రంగాన్ని ప్రైవేటుపరం చేయడానికి ప్రయత్నాలు చేసిందని అన్నారు. ప్రపంచ బ్యాంకుతో ఒప్పందం ఫలితంగా నాటి ప్రభుత్వం నాలుగు సంవత్సరాల పాటు ప్రతి సంవత్సరం 15% విద్యుత్ ఛార్జీలు పెంచడానికి ఒప్పందాలు చేసుకున్నదని, ఆ ఒప్పందానికి జరిగిన వ్యతిరేక పోరాటమే ఈ విద్యుత్ ఉద్యమమని అన్నారు.నాడు 9 కమ్యూనిస్టు పార్టీలు చలో అసెంబ్లీ కార్యక్రమానికి పిలుపునివ్వగా,బాషీర్బాగ్ వద్ద ప్రభుత్వం అన్యాయంగ కాల్పులు జరిపిందని ఈ కాల్పుల్లో రామకృష్ణ,విష్ణువర్ధన్ రెడ్డి,బాలస్వామి అమరులయ్యారని తెలిపారు.నాటి అమరుల త్యాగం వల్లే వ్యవసాయ రంగంపై జయతీ గోష్ కమిటీ ఏర్పాటు అయ్యిందని గుర్తు చేశారు. నాటి పోరాటం వల్లనే విద్యుత్ చార్జీల పెంపును ఉపసంహరించుకున్నారని గుర్తు చేశారు.నాడు విద్యుత్ రాష్ట్రాల ఆధీనంలో ఉండేదని,కానీ నేడు కేంద్ర ప్రభుత్వం విద్యుత్ ను తన ఆధీనంలోకి తీసుకొని అంబానీ ఆదానీ కంపెనీలకు అప్పగించేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు.అందులో భాగంగానే కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగంలో విద్యుత్ వినియోగానికి మోటార్లకు మీటర్లు బిగించాలని రాష్టాలకు ఆదేశాలు జారీ చేసిందని,తన ఆదేశాలు పాటించని రాష్ట్రాలకు రుణాలు ఇవ్వడం లేదని విమర్శించారు.విద్యుత్ మానవుడి జీవితంలో కీలకమైనటువంటిదని విద్యుత్ ను ప్రైవేటీకరిస్తే పెట్రోల్,డీజిల్, ధరలు పెరిగినట్లుగా విద్యుత్ చార్జీలు సైతం నిరంతరం పెరుగుతాయని, సామాజిక న్యాయానికి పాత రేస్తారని, వ్యవసాయ రంగం కుంటుపడుతుందని దేశ అభివృద్ధి ఆగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. స్వాతంత్రం ప్రారంభంలో ఏ ఒక్క ప్రయివేటు కంపెనీ దేశంలో విద్యుత్ రంగంలో పెట్టుబడులకు ముందుకు రాలేదని కానీ నేడు ప్రజలు సృష్టించిన సంపదను ప్రైవేట్ శక్తులకు అప్పచెబుతున్నారని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలు,ఆస్తుల పరిరక్షణ ద్వారా మాత్రమే అన్ని రకాల చార్జీలకు, ధరల పెరుగుదలకు,దోపిడీ,పీడనకు అడ్డుకట్ట వేయగలమని అన్నారు.నాడు వామపక్ష పార్టీలు చేసిన పోరాటాల వల్లనే నేటి ప్రభుత్వాలు ఉచిత విద్యుత్, వివిధ సంక్షేమ పథకాలు అందిస్తున్నారని అన్నారు.నాటి విద్యుత్ పోరాట స్ఫూర్తితో నేడు కేంద్ర ప్రభుత్వం విద్యుత్ రంగంలో తీసుకొస్తున్న ప్రైవేటికరణ విధానాలకు వ్యతిరేకంగా, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణకై జరిగే ఐక్య పోరాటాలలో ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం,సిపిఐ, సిపిఐంల్ నాయకులు గీత మహేందర్, నవీన్ కుమార్, లక్ష్మయ్య, యాదయ్య, బిక్షపతి, అనసూయ, దశరథ్, లక్ష్మి, లక్ష్మమ్మ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్ జిల్లా కేంద్రంలో వి ఏచ్ పి ఎస్ జెండా ఆవిష్కరణ



- వి ఏచ్ పి ఎస్ ఆవిష్కరణ దినోత్సవం సందర్భంగా.
- పి ఆనంద్ మాదిగ మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షులు.

**నేటి సాక్షి వికారాబాద్:** వికలాంగుల హక్కుల పోరాట సమితి 18 వ వార్షికోత్సవ సందర్భంగా స్థానిక వికారాబాద్ జిల్లా కేంద్రంలోని బ్లాక్ గ్రౌండ్ లో వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు శ్యాంప్రసాద్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ, కేక్ కట్ చేసుకుని ఉత్సవాలు జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షులు పి ఆనంద్ మాదిగ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ.. 18 సంవత్సరాలుగా ఈ దేశంలో మదర్ తెరిసా లేని లోటును పూడ్చుతున్న ఏకైక వ్యక్తి ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ గారేనని దానికి ఉదాహరణ వికలాంగుల కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి పెన్షన్ పథకాన్ని సాధించి అదేవిధంగా వారికి రక్షణ చట్టాన్ని సాధించిపెట్టి, అడుగడుగునా వికలాంగుల కోసం అలుపెరుగని పోరాటం చేస్తూ వాళ్లకు ఒక పెద్దన్న లాగా ఒక తండ్రి లాగా ఒక తల్లి లాగా కాపాడు కుంటున్నా వ్యక్తి మందకృష్ణ మాదిగ తెలియజేస్తూ... ఈ సందర్భంగా సెప్టెంబర్ 9న హైదరాబాద్ నగరంలో జరగబోయే వృద్ధులు వితం తువులు వికలాంగుల మహా గర్జన కార్యక్రమం వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలోనే జరుగుతున్నది.. అంటే వికలాంగుల సంఘం ఎంత బలంగా ఉందో మనం అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది. దాని స్థాపకులైనటువంటి మంద కృష్ణ మాదిగా చొరవ వారి పట్ల ఉన్న శ్రద్ధ ఎంత గొప్పదో సమాజానికి తెలుసు కావున వికలాంగుల సమాజానికి 18వ వార్షికోత్సవ సందర్భంగా మరొక్కసారి శుభాకాంక్షలు తెలియజేస్తూ సెప్టెంబర్ 9న జరగబోయే మహాగర్జనను విజయవంతం చేయాల్సిందిగా జిల్లాలోని అన్ని అనుబంధ సంఘాల నాయకులకు కార్యకర్తలకు పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి ఉపాధ్యక్షులు వెంకట్ మహాజన సోషలిస్టు పార్టీ మహిళా నాయకురాలు పుష్ప రాణి, పద్మమ్మ, సునీత, రవి కృష్ణ, వి ఏచ్ పి ఎస్ నాయకులు విట్టలయ్య తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల పెన్షన్ 6వేలకి పెంచాలి

- నవాబుపేట్ మండల కేంద్రం లో ఘనంగా వికలాంగుల హక్కుల పోరాట సమితి.
- 18వ ఆవిర్భావ దినోత్సవం... వి హెచ్ పి ఎస్ వేడుకలు.
- ఎమ్మార్పీఎస్ నవాబుపేట్ మండల అధ్యక్షుడు దాసరి సుధాకర్ మాదిగ.



**నేటి సాక్షి వికారాబాద్ /నవాబ్ పేట్:** వికారాబాద్ జిల్లా నవాబుపేట్ మండల కేంద్రంలోనీ మహనీయుల విగ్రహాల వద్ద వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి 18వ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వికారాబాద్ జిల్లా ఎమ్మార్పీఎస్ నవాబుపేట్ మండల అధ్యక్షుడు దాసరి సుధాకర్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ వికలాంగుల హక్కుల కోసం వారు సమస్యల కోసం పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో 2007 ఆగస్ట్ 28న ప్రారంబించారు. వారి పెన్షన్లు పెంపు కోసం వికలాంగుల హక్కుల కోసం అనేక పోరాటాలు తెలుగు నేల మీద జరిపి అనేక విజయాలు సాధించాయి అన్నారు భవిష్యత్తులో వికలాంగుల సమస్యల, వారి హక్కుల కోసం, పద్మశ్రీ మందకృష్ణమాదిగ నాయకత్వంలో వారికీ ఎప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి వికలాంగులకు 6వేలు పెన్షన్, వృద్ధులకు వితంతువులకు 4వేల పెన్షన్ పెంచుతామని హామీ ఇచ్చి 20నెలలు గడుస్తున్నా ఇంకా పెంచలేదని అన్నారు వారి పెన్షన్లు వెంటనే పెంచాలనీ డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 9న చలో హైదరాబాద్ (పరేడ్ గ్రౌండ్) వికలాంగుల మహా గర్జన సభను విజయవంతం చేయాలని తెలిపారు. ఈ సభకు వికారాబాద్ జిల్లా నవాబుపేట్ మండలం నుంచి అధిక సంఖ్యలో వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు చేయూత పెన్షన్ దారుల భారీ ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ ,కార్యక్రమంలో గోపాల్ జాకిర్ మోదీన్ శ్రీనివాస్ ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు...

# విద్యుత్ సమస్య లేని గ్రామాలుగా తీర్చిదిద్దుతాం

- నెల రోజుల్లో సబ్ స్టేషన్లు, ట్రాన్స్ ఫర్మర్లు, లైన్ల మార్పులు చేస్తాం
- మంత్రి భట్టితో రూ.11కోట్ల ఆధునీకరణ పనులకు శ్రీకారం



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 28:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం లో ఓల్టేజ్ తో డ్రిప్ కావటం, ట్రాన్స్ ఫర్మర్లు, సబ్ స్టేషన్లు లేక పల్లెలు, రైతులు విద్యుత్ సమస్యతో..బాధపడుతున్నారని కాంగ్రెస్ నేతలు మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి దృష్టికి తెచ్చారు.కరెంట్ సమస్యపై స్పందించిన మాజీఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత కేఎల్ఆర్... వెంటనే విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లారు. సీఎండీ, విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడి టెండర్ల ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని కిచ్చెన్న కోరారు. మహేశ్వరం నియోజకవర్గంలో రూ.11 కోట్ల బడ్జెట్ ప్రతిపాదనలను విద్యుత్ శాఖ ముందు ఉంచారు.డీఈ, ఎస్ఈ, ఏఈల నుంచి పూర్తి వివరాలను తెలుసుకున్న లక్ష్మారెడ్డి... డిప్యూటీ సీఎం భట్టి తో ప్రజాభవన్ లో భేటీ అయ్యారు.విద్యుత్ శాఖ మంజూరు చేసే నూతన సబ్ స్టేషన్లు, ట్రాన్స్ ఫర్మర్లు, కొత్త లైన్ల శంకుస్థాపనలకు రావాలని విక్రమార్క గారిని కిచ్చెన్నగారు ఆహ్వానించారు.

# యూరియా పంపిణీలో కేంద్ర ప్రభుత్వ అలసత్వం వీడనాడాలి

**సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో...సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేత**



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** రైతులకు సరిపడంత యూరియా ను వెంటనే పంపిణీ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం వెంటనే సన్నాహాలు చేపట్టాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా సిపిఎం నాయకులు ధనుంజయ నాయుడు మాట్లాడుతూ, సరైన సమయానికి పంటల దిగుబడి తగ్గిపోతుందని రైతులు ఆందోళన చెందుతున్నారని వాపోయారు. వెంటనే సరిపడేంత యూరియాను అందించాలని, లేనిపక్షంలో గ్రామాల్లో ఉన్న రైతులను సమీకరించి, కేంద్ర సంస్థల వద్ద భారీ ఎత్తున ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# గర్భిణి స్త్రీని జెసిబి సాయంతో వాగు దాటించారు

**ప్రసూతి కోసం రాయికల్ ఆస్పత్రికి అంబులెన్స్లో తరలింపు**



**నేటిసాక్షి, రాయికల్ :** రాయికల్ మండలం ఒడ్డెలింగాపూర్ మంక్యానాయక్ తండాకు చెందిన గుగ్లావత్ కళ్యాణి అనే గర్భిణి మహిళ నొప్పులు ఎక్కువై ప్రసూతి కోసం ఆస్పత్రికి వెళ్లేందుకు 108 వాహనానికి ఫోన్ చేసారు. అయితే రాయికల్ మండలం రామాజీపేట, భూపతిపూర్ గ్రామాల మధ్య గల వాగు వరదనీటితో ఉదృతంగా ప్రవహిస్తుంది. వాగు దాక చేరిన వాహనం వరదతాకిడితో గ్రామానికి వెళ్లేందుకు వీలు లేకుండా పోయింది. ఈ వాగుదాక చేరిన మహిళను స్థానిక యువకులు జెసిబి తెప్పించి ఆమెతో పాటు బంధువులను జెసిబిలో కూర్చోబెట్టి వాగు దాటించారు. ఆనంతరం ఆమెను 108 వాహనంలో రాయికల్ ఆస్పత్రికి తరలించారు.

# పంచాయతీ ఎన్నికలు... సెప్టెంబర్ 2న ఓటర్ల తుది జాబితా



**నేటి సాక్షి,నల్లబెల్లి ప్రతినిధి ఆగస్టు 28:** పంచాయతీ ఎన్నికలలో భాగంగా ఓటర్ జాబితా సవరణ షెడ్యూల్ ను విడుదల చేసిన ఎంపీడీవో పసరగొండ రవి. నల్లబెల్లి మండలంలోని 29 గ్రామ పంచాయతీల గాను మొత్తం 31664 ఓట్లు ప్రకటించబడ్డాయి. ఓటర్ల జాబితా పై అభ్యంతరాలు ఈనెల 28 నుంచి 30 వరకు వార్డుల వారీగా స్వీకరించనున్నారు.30న మండల పరిషత్ కార్యాలయంలో అన్ని పార్టీల ప్రతినిధులతో సమావేశం జరగానుంది. తుది ఓటర్ల జాబితా సెప్టెంబర్ 2న జిల్లా పంచాయతీ అధికారి ద్వారా అధికారికంగా ప్రకటించబడతాయి అని ఎంపీడీవో రవి తెలిపారు. ఈ కార్యక్రమంలోఎంపీడీఓ పసర గొండ రవి, సూపర్ డెంట్ ఎండి. అభిద్ అలీ, సీనియర్ అసిస్టెంట్ శారదమని, జూనియర్ అసిస్టెంట్ శైలేజ, పరం జ్యోతి, టైపిస్ట్ గంగాధర్, ఈ పంచాయతీ ఆపరేటర్లు రఘువరన్, అఫ్రోజ్ మని పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# రామాజీపేటలో ఇండ్లలోకి చేరిన వరద నీరు

## ఇబ్బంది పడ్డ బాధిత కుటుంబాలు



**నేటి సాక్షి, రాయికల్:** రాయికల్ మండలం రామాజీపేట గ్రామంలో కురిసిన భారీ వర్షానికి వరద నీరు ఇండ్లలోకి చేరి బాధిత కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గురువారం భారీ వర్షం కురియడంతో వరదనీటితో చాల కాలనీలు జలమయమైయ్యాయి. కొన్ని చోట్ల ఇష్టారీతిన సిసి రోడ్లు నిర్మించడంతో వరదనీరు ఇండ్లలోకి చేరింది. సిసి రోడ్లకు మురికి కాల్వలు నిర్మించకపోవడంతో వరదనీరు ఇళ్లలోకి వెళ్లి కొత్తవాడ, గంగపుత్ర వాడ, ఎస్సీకాలనీల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. గ్రామానికి చెందిన ఎనిగంటి బాలయ్య, న్యావనంది చిన్న రాజయ్య, ఇండ్ల లోకి వరదనీరు చేరి ఇబ్బందులు పడ్డారు. అధికారులు తక్షనం తగు చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబీకులు కోరుతున్నారు.

# ముఖ్యమంత్రి ఇంట్లో ప్రత్యేక పూజలు

## నిర్వహించిన బ్రహ్మశ్రీ మండలేముల కపర్ది శర్మ



**నేటి సాక్షి (రిపోర్ట్ హుజురాబాద్ నియోజకవర్గం) :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో జమ్మికుంటకు ఆస్థాన వేద పండితులు బ్రహ్మశ్రీ మండేముల కపర్ది శర్మ వినాయక చవితి సందర్భంగా సీఎం రేవంత్ విఘ్నేశుడికి పూజలు నిర్వహించారు. జూబ్లీహిల్స్ ని తన నివాసంలో కుటుంబసభ్యులతో కలిసి ఆయన పూజలు చేశారు. వేద పండితులు సీఎం కుటుంబసభ్యులకు తీర్ధ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఎం సతీమణి గీత, కుమార్తె నైమిషా రెడ్డి దంపతులు, మనవడు రేయాన్ష్ పాల్గొన్నారు.

# గణపతి పండుగ సందర్భంగా యజ్ఞోపవితాలు,సమర్పణ



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం ఆగష్టు 28:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ బాలాపూర్ మండల కేంద్రంలో...గణపతి పండుగ సందర్భంగా శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది.రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ చేనేత విభాగం అధ్యక్షులు మసున రవికుమార్,మహేశ్వరం మండలం శ్రీరామ్ కాలనీ శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో స్వామివారికి 21 అడుగుల యజ్ఞోపవితం,కండువా సమర్పించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు జడ్పాటి ఆంజనేయులు,రమేష్ కటకం,శ్రీహరి,సాక నారాయణ,గుర్రం శ్రీనివాస్,చెట్లపల్లి వెంకటేష్ పాల్గొన్నారు.అలాగే మార్కండేయ పద్మశాలి సంఘం నుండి భీమనపల్లి వెంకటేష్, కంది బిక్షపతి,అంకం జగన్,పున్న వంశీ,కిట్టు తదితరులు హాజరయ్యారు. తరువాత, మన తెలంగాణ ప్రసిద్ధిగాంచిన బాలాపూర్ గణేష్ స్వామివారికి 51 అడుగుల యజ్ఞోపవితం,కండువా సమర్పించడంతో పాటు,బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు కళ్లెం నిరంజన్ రెడ్డి మరియు కమిటీ సభ్యులకు ఈ కానుకను అందజేశారు.

# ఎరువుల కొరతను తీర్చకుంటే సచివాలయాన్ని ముట్టడిస్తాం



## మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్

**నేటి సాక్షి వికారాబాద్:** వికారాబాద్ పట్టణంలోని పి ఏ సి ఎస్ కార్యాలయం దగ్గర ఉదయం 06:00 గంటల నుండి వానలో తడుస్తూ బారులు తీరిన రైతులను పరామర్శించిన వికారాబాద్ జిల్లా బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ లైన్లో వేచి ఉన్న రైతులతో మాట్లాడి యూరియా కోసం వారు పడుతున్న ఇబ్బందులు కనుక్కున్నారు. ప్రభుత్వం రైతుల పట్ల చూపిస్తున్న నిర్లక్ష్యానికి గాను రైతులతో పాటు క్యూ లైన్ లో నిలబడి నిరసన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఇలా ఎరువుల కోసం సరఫరా కేంద్రాల ముందు బారులు తీరాల్సి వస్తుందని అనుకోలేదని, కెసిఆర్ ముందే చెప్పిన గ్రహించలేకపోయామని రైతులు ఆయనతో చెప్పుకుని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసిన పాపానికి రైతులకు పండుగలు లేవు పైగా కుటుంబాన్ని, పొలం పనులను వదిలేసి ఉదయం 06:00 గంటల నుండి సాయంత్రం వరకు యూరియా కోసం లైన్లో వేచి చూడాల్సిన పరిస్థితి వచ్చింది. తిండి తిప్పలు మాని ఎంతో ఇబ్బంది పడుతూ లైన్లో వేచి ఉన్న సరే ఎరువులు దొరుకుతాయని నమ్మకం లేదు. రాష్ట్రంలో వ్యవసాయ శాఖ మంత్రి గారు మాట్లాడుతూ కేంద్రం నుండి అందాల్సిన వాటా అందకపోవడం వల్లే యూరియా కొరత వస్తుందని చెప్తున్నారు, మరోవైపు ముఖ్యమంత్రి రాష్ట్రంలో అసలు యూరియా కొరతే లేదని చెప్తున్నారు.

### ఎవరిది నిజం..? ఎవరిది అబద్ధం..?

కెసిఆర్ పాలనలో గత పది సంవత్సరాలలో ఎప్పుడైనా ఈ పరిస్థితి చూసామా..? ఇది కృత్రిమ ఎరువుల కొరత అని కాంగ్రెస్ పార్టీ నాయకులె చెప్తున్నారు. ఈ కృత్రిమ కొరత సృష్టిస్తున్నది ఎవరు..? వారిని గుర్తించారా..? లేక ఇప్పటికి గుర్తించలేకపోయారా..?, ఒకవేళ గుర్తిస్తే ఎందుకని వారికి చట్టపరంగా శిక్ష విధించడం లేదు..? తప్పు ఎక్కడ జరుగుతుంది..? సీఎం , స్పీకర్ జిల్లా నియోజకవర్గం వికారాబాద్ జిల్లా కేంద్రంలో పరిస్థితి ఈ విధంగా ఉండడం సిగ్గుచేటు. గౌరవ సీఎం , గౌరవ స్పీకర్ దీనిపై సమీక్ష నిర్వహించి, రైతులకు సకాలంలో అవసరమైన ఎరువులను అందేలా చూడండి. అయ్యా సీఎం రాష్ట్రంలో ఎక్కడ సమావేశం నిర్వహించిన లేదా మీడియా సమావేశం నిర్వహించిన బీ ఆర్ ఎస్ పార్టీని, కెసిఆర్, కేటీర్ మీద మీ విమర్శలు మాని, రైతులకు సరిపడా ఎరువులు సకాలంలో అందించడం పైన దృష్టి పెట్టండి. పట్టా పాస్ బుక్కులు లేని రైతులకు యూరియా అందించడం కుదరదని చెప్తున్న మీరే.. రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చేయకుండా వదిలేశారు. రైతుల పాస్ బుక్కులు బ్యాంకులలో ఉండిపోయాయని మరిచారా.. ఇప్పుడు వాటిని తీసుకురమ్మంటే ఎక్కడ నుండి తీసుకొస్తారు.? రైతుబంధు ఊసే లేదు, రుణమాఫీ పూర్తిస్థాయిలో జరగలేదు, సబ్సిడీ పైన అందిస్తామన్న యంత్రాల జాడలేదు. రైతులకు ఉచితంగా ఎరువులు అందిస్తామన్నారు. ఉచితంగా అందించడం ఎలాగూ చేత కాలేదు కనీసం డబ్బులు ఇస్తామన్నా సరే ఇచ్చే దిక్కులేదు. రాష్ట్రంలో రైతులు యూరియా కోసం వెళ్తే లాఠీ చార్జి చేయడం అమానుషం. జనహిత అని పేరు పెట్టుకుని రాత్రుల్లో పాదయాత్రలు చేయడం కాదు – మీకు చేతనైతే ఇలాంటి ప్రదేశాల్లోకి వచ్చి రైతుల సమస్యలు అడిగి చూడండి. సకాలంలో ఎరువులు అందించకుండా ఆలస్యంగా అందిస్తే దానివల్ల ఏం ఉపయోగం ఉండదు, రైతులు సర్వం నష్టపోతారు. యూరియా కొరత ఇలాగే కొనసాగితే జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని, అవసరమైతే రాష్ట్ర సచివాలయాన్ని ముట్టడిస్తామని బీ ఆర్ ఎస్ పార్టీ తరుపున ప్రధాన ప్రతిపక్షంగా, వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుగా హెచ్చరిస్తున్నాను. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ కార్య నిర్వహణ అధ్యక్షులు సుభాన్ రెడ్డి, మహేందర్ రెడ్డి, పెద్ది అంజన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ మండల మండల అధ్యక్షులు పడగల అశోక్, గయాజ్, మల్లికార్జున్, చంద్రశేఖర్ రెడ్డి, కిషోర్, మహ్మద్ షఫీ, పట్టణ మాజీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి,అనంతరెడ్డి, ధరూర్ మాజీ మండల అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి, సంగమేష్,తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భారీ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండండి

- అధికారులు తక్షణమే వరద ప్రభావిత ప్రాంతాలపై దృష్టి సారించాలి.
- కాలనీల్లో వరద పరిస్థితి,వర్షాలపై ఆరా
- అవసరమైతే తప్ప బయటికి ఎవరు వెళ్లకూడదు.
- వినాయక మండపాల వద్ద జాగ్రత్తగా ఉండండి.
- అధికారులతో నేరుగా ఫోన్ లో సంభాషించిన ప్రణవ్.

**నేటి సాక్షి(రిపోటర్ హుజురాబాద్ నియోజకవర్గం) :** రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపధ్యంలో హుజురాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,వరద ప్రభావిత ప్రాంతాలపై అధికారులు దృష్టిసారించాలని సూచించారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్.ఈ మేరకు గురువారం ఉదయం 2 పట్టణాల కమిషనర్లు,వివిధ మండలాల అధికారులతో ఫోన్ లో సంభాషించారు.వీలైనంత వరకు వరద నీరు నిల వకుండా ఉండేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని కోరారు. మరోవైపు వినాయక మండపాల వద్ద నిర్వాహకులు జాగ్రత్తగా వ్యవహరించాలని,కరెంట్ స్తంభాలు ఇతరత్ర సరి చూసుకోవాలనీ,రైతులు కరెంట్ పెట్టే సమయంలో చూసుకోవాలని కోరారు.వాతావరణ అధికారుల సూచన మేరకు మరో మూడు రోజులు భారీ వర్షాల నేపథ్యంలో అవసరమైతే తప్ప ఇంట్లో నుండి బయటికి ఎవరు రాకూడదని కోరారు.లోతట్టు ప్రాంతాల్లో కాంగ్రెస్ శ్రేణులు కూడా తగిన సహాయక చర్యల్లో పాలుపంచుకోవాలని కోరారు.



# హెడ్ క్వార్టర్ ని మార్చడానికి ప్రయత్నిస్తున్న ప్రభుత్వం

- మహేశ్వరం హెడ్ క్వార్టర్ నుండి ఏ ఒక్క గవర్నమెంట్ ఆఫీసును తీసుకెళ్లనివ్వం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రోళ్ల చంద్రయ్య ముదిరాజ్




**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 28:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో చంద్రయ్య ముదిరాజ్ మాట్లాడుతూ :- మహేశ్వరం నియోజక వర్గం కేంద్రంలో సబ్ రిజిస్టర్ ఆఫీస్ గత 30 సంవత్సరాల నుండి నడుస్తుంది.. అట్టి ఆఫీసును కొంతమంది సొంత ప్రయోజనాల కోసం మహేశ్వరం హెడ్ క్వార్టర్ నుండి మార్చడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిసి ఎట్టి పరిస్థితుల్లో కూడా సబ్ రిజిస్టర్ ఆఫీస్ మహేశ్వరం హెడ్ క్వార్టర్ లోనే ఉండాలి. మంఖాలలో వేద్దాం అనుకోవడం కరెక్ట్ కాదు అందరు కూడా పార్టీలకతీతంగా సబ్ రిజిస్టర్ ఆఫీస్ ను హెడ్ క్వార్టర్ లోనే కొనసాగించడానికి సహకరించాలని తెలియ జేస్తున్నాను... గత ప్రభుత్వ ఆయాయంలో మహేశ్వరం శాసన సభ్యురాలు మాజీ మంత్రివర్యులు సబితా ఇంద్రారెడ్డి కృషితో సిరిగిరిపురం రెవిన్యూ పరిధిలోని 113 సర్వే నంబర్ లో 1-10 గుంటలు సబ్ రిజిస్టర్ ఆఫీస్ కు కేటాయించడం జరిగిందదానికి నిదర్శనం ఇక్కడ రెవెన్యూ అధికారులు స్థాపించిన బోర్డు నిదర్శనం దానికి సంబంధించిన ప్రొసీడింగ్ కూడా ఉంది.. ఇదంతా దృష్టిలో ఉంచుకొని పాలకులు గానీ అధికారులు గానీ ఆల్ పార్టీ లీడర్స్ గానీ సబ్ రిజిస్టర్ ఆఫీస్ ఇక్కడే నిర్మించడానికి సహకరించాలని ఎట్టి పరిస్థితుల్లో కూడా మంఖాల్ కు తరలిస్తే ఊరుకునేది లేదు.మహేశ్వరం హెడ్ క్వార్టర్ నుండి ఒక్కొక్కటిగా ఆఫీసులను తరలించి హెడ్ క్వార్టర్ కు ఉనికి లేకుండా చేసే పని జరుగుతుంది అది ఒప్పుకొనే ప్రసక్తే లేదు ఎట్టి పరిస్థితుల్లో హెడ్ క్వార్టర్ లో అన్ని ఆఫీసులో ఉండాల్సిందే అందుకు అందరు కూడా సహకరించాల్సిందే ఈ విషయంలో అధికారులు గానీ పొలిటికల్ లీడర్స్ గానీ ఎట్టి పరిస్థితుల్లో సహకరించాల్సిందే సహకరించకపోతే న్యాయబద్ధంగా ముందుకు వెళ్తామని ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాము. అలాగే ప్రభుత్వానికి సలహా సూచన మా డిమాండ్ కూడా.. సహకరించని యెడల న్యాయస్థానాలు, చట్టాలు ఉన్నాయి వాటన్నింటినీ ఉపయోగించుకుంటాం ఏ ఒక్క ఆఫీసును కూడా మహేశ్వరం హెడ్ క్వార్టర్ నుంచి తీసుకెళ్లనివ్వం. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ ఆదిల్ అలీ , బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మునగపాటి నవీన్, పి.ఎ.సి.ఎస్ డైరెక్టర్ కాడమోని ప్రభాకర్ , గ్రామ శాఖ అధ్యక్షులు దిడ్డు కృష్ణ యాదవ్, ఎం.ఏ ఫరీద్ తదితరులు పాల్గొన్నారు..

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి -మాజీ జడ్పీ చైర్ పర్సన్

## మాజీ జెడ్పి చైర్పర్శన్ దావ వసంత సురేష్



**నేటి సాక్షి, రాయికల్ :** రాయికల్ మండలం లోని రామాజీపేట- భూపతిపూర్ గ్రామాల మధ్యలోని వాగు అకాల వర్షాలతో ఉధృతంగా ప్రవహిస్తూ రాకపోకలకు అంతరాయం గా ఉండటం తో స్థానిక నాయకులతో కలిసి గురువారం వాగును జగిత్యాల మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ పరిశీలించారు. భారీ వర్షాల కారణంగా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, కరెంటు స్తంభాలు కరెంటు వైర్లను ముట్టుకోవద్దని అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బర్కం మల్లేష్, పట్టణ అధ్యక్షుడు అనిల్, కో ఆర్డినేటర్ తురగ శ్రీధర్ రెడ్డి, మాజీ ఏఎంసి చైర్మన్లు ఎనగందుల ఉదయ శ్రీ, మారంపెల్లి రాణి సాయికుమార్, సారంగాపూర్ మాజీ జడ్పీటీసీ కొలుముల రమణ, నాయకులు దుగ్యాల రామపతి రావు ,ప్రశాంత్ రావు, కోలా రాజు, సంతోష్ రావు, సత్యం రావు, అంబాల రాము నర్సయ్య, రవీందర్ రావు, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శుక్రవారం
29 ఆగస్టు 2025


# వన మహోత్సవంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్,జిల్లా ఎస్పీ కే. నారాయణ రెడ్డి.

**నేటి సాక్షి వికారాబాద్:** జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి గురువారం జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రంలో "వన మహోత్సవం" కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటడం చాలా అవసరం అని తెలిపారు. "చెట్లు మన జీవితానికి ఊపిరి వంటివి పెరుగుతున్న కాలుష్యాన్ని నియంత్రించడానికి, భూతాపాన్ని తగ్గించడానికి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం ఒక సామాజిక బాధ్యతగా స్వీకరించాలి. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, పచ్చని వాతావరణాన్ని అందించాలంటే మొక్కల పెంపకం అత్యవసరం. పోలీస్ శాఖ ఇలాంటి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం అభినందనీయం" అని అన్నారు. జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి మాట్లాడుతూ, సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు పర్యావరణ పరిరక్షణ లో కూడా భాగం అవ్వడం చాలా సంతోషం గా ఉంది. "పోలీస్ సిబ్బంది కేవలం లా అండ్ ఆర్డర్ చూసుకోవడమే కాకుండా, సమాజ శ్రేయస్సు కోసం ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడం గర్వకారణం. ప్రతి పోలీస్ స్టేషన్‌లో, పోలీస్ క్వార్టర్స్ లలో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలి. వన మహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో పోలీస్ శాఖ పూర్తి సహకారం అందిస్తుందని" తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి , జిల్లా అదనపు ఎస్పీ (డిటిసి ప్రిన్సిపాల్) పివి మురళీధర్ , డిటిసి డిఎస్పి శ్రీనివాసులు , ఏఆర్ డిఎస్పి వీరేష్ ,ఇతర పోలీస్ అధికారులు,సిబ్బంది అంతా కలిసి మొక్కలు నాటి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ం

# అధికారులల్లో మార్పు వచ్చేది ఎప్పుడు!

- గ్రామానికి రోడ్డు వచ్చేది ఎప్పుడు
- కోలాన్ గూడా నుండి ఎలిమినేడు రోడ్డు పట్టించుకోని అధికారులు
- గత పది సంవత్సరాల నుండి పట్టించుకోని అధికారులు



**నేటిసాక్ష ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 28:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం కోలాన్ గూడా నుండి ఎలిమినేడు రోడ్డు మార్గాన వెళ్లాలంటే గ్రామస్తులకు చుక్కలు చూసినట్లుగానే ఉంది రోడ్లపై కంకర పైకి తేలి మూలమలుపుల దగ్గర బైకులపై కింద పడుతున్నప్పటికీ ఎన్నిసార్లు అధికారులకు విన్నవించినప్పటికీ పట్టించుకోని అధికారులు ముఖ్యంగా.. ఎమ్మెల్యే దృష్టికి ఎన్ని సార్లు తీసుకెళ్లినప్పటికీ గత పది సంవత్సరాల నుండి ఇప్పటివరకు పరిష్కారం దొరకకపోవడంతో.. గ్రామస్తులు.. ఇకనైనా అధికారులు పట్టించుకోని వెంటనే రోడ్డు మనమత్తులు చేయాలని కోరుతు న్నారు అదేవిధంగా గ్రామంలో ఉన్నటువంటి మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు మాజీ వార్డ్ మెంబర్లు నాయకులకు ఎన్నిసార్లు చెప్పినప్పటికీ కూడా పట్టించు కోకపోవడంతో... గ్రామస్తులందరూ ఆగ్రహం వ్యక్తం చేయడం జరిగింది మహేశ్వరం కందుకూర్ మధ్యలో... ఫ్యూచర్ సిటీ ఉంది అంటూ ఎంతో గొప్పగా చెప్పుకునే... గ్రామాలకు ఆనుకొని ఉన్న రోడ్ల పరిస్థితి అద్వానంగా తయారు కావడంతో.. ఇప్పటికైనా అధికారులు పట్టించుకోని శాశ్వత పరిష్కారం చూపిస్తారని గ్రామస్తులు వేడుకుంటున్నారు

# కురుమ సంఘం అధ్యక్షుడు ఏకగ్రీవం



- కొత్తూరు గ్రామ కురుమ సంఘం అధ్యక్షునిగా.. రవితేజ
- కందుకూర్ కురుమ సంఘం అధ్యక్షుడు అచ్చన్న పాండు కురుమ ఆధ్వర్యంలో ఏకగ్రీవం

**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 28:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం కొత్తూరు గ్రామంలో... నూతన కురుమ గ్రామ సంఘం అధ్యక్షునిగా చిన్న మూతి రవితేజ కురుమను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమానికి.. గ్రామంలో కురుమ సంఘం నాయకులు మహేశ్వరం నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి ఎగిడి సత్తయ్య కురుమ మరియు కందుకూర్ కురుమ సంఘం అధ్యక్షుడు అచ్చన్న పాండు కురుమ ఆధ్వర్యంలో... గ్రామ కురుమ సంగం అధ్యక్షునిగా చిన్న మూతి రవితేజను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఉపాధ్యక్షులుగా దయ్యాల అనిల్ కుర్మా మరియు దయ్యాల సురేష్ కుర్మా ప్రధాన కార్యదర్శిగా దయ్యాల శివకుమార్ కురుమ కోశాధికారిగా శంకర్ చెన్నయ్య కురుమ కార్యవర్గ సభ్యులుగా... దయ్యాల ప్రశాంత్ దయ్యాల మధు దయ్యాల సతీష్ దయ్యాల శివశంకర్ సలహాదారులుగా.. దయ్యాల నరసింహ పెద్ద కురుమ దయ్యాల రమేష్ కురుమ దయ్యాల శ్రీనివాస్ కురుమ దయ్యాల శ్రీకాంత్ కుర్మా దయ్యాల తిరుపతి కురుమ దయ్యాల ప్రశాంత్ కుర్మా దయ్యాల శేఖర్ కురుమ లను సంఘం ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు కురుమ సంఘం అధ్యక్షుడు ఎగిడి జగదీష్ కురుమ మాజీ సర్పంచ్ ప్రభాకర్ టి ఎన్ ఎస్ ఎఫ్ కందుకూరు మండల అధ్యక్షులు దయ్యాల శ్రీకాంత్ తదితరులు నాయకులు పాల్గొన్నారు చిన్న మూతి రవితేజ మాట్లాడుతూ... నన్ను నమ్మి ఈ బాధ్యతను అప్పగించినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తూ దొడ్డి కొమరయ్య ఆశయాల కోసం పోరాడుతానని కురుమ సంఘం అభివృద్ధి కొరకై పోరాడుతానని తెలియజేయడం జరిగింది

# బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి చేరిక

- రాయగూడెనికి చెందిన 60 కుటుంబాలు చేరిక
- కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన దయాకర్ రెడ్డి



**నేటి సాక్షి పాలేరు, ఆగస్ట్ 28 :** నేలకొండపల్లి మండలం రాయగూడెం గ్రామానికి చెందిన సుమారు 60 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్‌లోకి గురువారం చేరాయి. ఈ చేరికలు మాజీ ఎంపీపీ కొర్లకుంట నాగేశ్వరరావు, మండల నాయకులు నంబూరి రామా రావు ఆధ్వర్యంలో జరిగాయి. తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ చేరికల్లో ముఖ్య అతిథిగా క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి హాజరై పార్టీలోకి చేరుతున్న వారికి కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం లో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ,రైతులకు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రేషన్ కార్డుల పంపిణీ, రూ. 500కే వంట గ్యాస్, ఉచిత కరెంటు వంటి అనేక సంక్షేమ పథకాలు పేదల జీవితాల్లో నిజమైన మార్పు తీసుకొస్తున్నాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు చూసి అనేకమంది కాంగ్రెస్ వైపు ఆకర్షితులవుతున్నారని పేర్కొన్నారు. కొత్తగా చేరిన వారికి పార్టీ లో తగిన గౌరవం కల్పిస్తామని చెప్పారు. రానున్న రోజుల్లో ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్ లోకి మరిన్ని చేరికలు జరిగే అవకాశం ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, నాయకులు కొడాలి గోవిందరావు, కోసూరి సత్యనారాయణ, నాగరాజు, మధు, బోలినేని వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ జాబితాల ప్రదర్శన



**నేటిసాక్షి, రాయికల్ :** తెలంగాణా రాష్ట్ర ఎన్నికల సంఘం, జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీ రెండవ సాధారణ ఎన్నికల నిమిత్తం రాయికల్ మండలములోని 32 గ్రామ పంచాయతీల యొక్క వార్డు వారీ ముసాయిదా ఓటర్ల జాబితాను గురువారం ప్రదర్శించారు. 32 గ్రామాలకు సంబంధించిన పోలింగ్ కేంద్రముల జాభీతా గ్రామ పంచాయతీ భవనాల వద్ద మండల ప్రజా పరిషత్ కార్యాలయ నోటిసు బోర్డులపై పదర్శించారు. ఇట్టి ముసాయిదా గ్రామ పంచాయతీ వార్డు వారీ ఓటర్ల జాబీతా విషయములో ఏవైనా అభ్యంతరములు ఉన్న యెడల తేది:- 28.08.2025 నుండి తేది:- 30.08.2025 వరకు గ్రామ పంచాయతీలలో కానీ, మండల ప్రజా పరిషత్ కార్యాలయము రాయికల్ యందు కానీ వ్రాతపూర్వకముగా అభ్యంతరములు సమర్పించిన పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందని ఎంపిడిఓ చిరంజీవి తెలిపారు. మండల పరిధిలో మొత్తం వోట్లు %-% 39వేల412, పురుషులు %-% 18వేల554, స్త్రీలు 20వేల858, ఈ కార్యక్రమములో రాయికల్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి బింగి చిరంజీవి 32 గ్రామాల పంచాయతి కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# యూరియా కొరత గత పది ఏళ్లలో ఏనాడు చూడలే...

బిఆర్ఎస్ నాయకులు గాజుల కృష్ణ రెడ్డి



**నేటి సాక్షి : జోగులాంబ గద్వాల జిల్లా :** కేటి దొడ్డి మండలం లో రైతు వేదిక దగ్గర యూరియా పంపిణీ దగ్గర్నుంచి గాజుల కృష్ణ రెడ్డి రైతులతో కలిసి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏ స్కీమ్ తెచ్చిన పేద ప్రజలకు పూర్తిస్థాయిలో అందడం లేదు ప్రజా సమస్యలు గాలికి వదిలేసి పదవుల కొట్లాటలో కాంగ్రెస్ నాయకులు బిజీగా ఉన్నారు కేటి దొడ్డి మండలంలో రైతు వేదిక దగ్గర బారులు తీరిన వందలాది మంది రైతులు యూరియ కోసం రోజుల కొద్ది లైన్ లో నిలబడి వర్షంలో తడుస్తూ తీవ్ర ఇబ్బందులు పడుకుంటే ప్రభుత్వానికి కనపడదా యూరియా బస్తాలు కోసం ప్రతినిత్యం రైతులు కష్టాలతో పోరాడుతుంటే ఒకవైపు మంత్రులు యూరియా కొరత లేదని చెప్తుంటే ప్రభుత్వం అధికారులు ఎందుకు ఇబ్బందులకు గురి చేస్తున్నారు వెంటనే కేటి దొడ్డి మండలంలో యూరియా కొరత లేకుండా చేయాలని కోరారు గాజుల కృష్ణ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

# హిట్ జోన్ ఇండోర్ క్రీడా కేంద్రాన్నిప్రారంభించిన మంత్రి



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా ప్రతినిధి,అద్దంకి(షేక్ నయిముల్లా :** రాష్ట్రంలో క్రీడలకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, అర్బన్, సెమీ అర్బన్, రూరల్ ప్రాంతాల్లో ఔత్సాహిక క్రీడాకారులకు తగిన ప్రోత్సాహం అందిస్తుందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. గురువారంనాడు అద్దంకి పట్టణం, శింగరకొండ రోడ్‌లోని హిట్ జోన్ ఇండోర్ క్రీడా కేంద్రాన్ని మంత్రి గొట్టిపాటి ప్రారంభించారు. నెట్ క్రికెట్‌తో సహా, షటిల్, ఇతర ఇండోర్ గేమ్స్ కోసం అత్యాధునిక సదుపాయాలతో తీర్చిదిద్దిన ఈ హిట్ జోన్ సెంటర్‌ను అద్దంకి ప్రజలు, యువతీ యువకులు, క్రీడాకారులు వినియోగించు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హిట్ జోన్ నిర్వాహకులు, స్థానిక కూటమి నాయకులు, పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.

నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..




# గురుకుల పాఠశాలలో కంకర పోయించిన కాంగ్రెస్ నేత




**నేటి సాక్షి ఆత్మకూర్ :** మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల పరిసరాలు వరుస వర్షాలతో బురదమయంగా మారి విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నేత విద్యార్థులుదించారు. విద్యార్థుల కష్టాలు గమనించిన ఆయన స్వయంగా ముందుకొచ్చి ఉచితంగా కంకర పోయిం చి పాఠశాల ప్రాంగణాన్ని శుభ్రంగా మార్చే పనిని చేపట్టారు. ఈ సందర్భంగా బుస శివ మాట్లాడుతూ, విద్యార్థులు పైన దేశ భవిష్యత్త ఉందని. విద్యార్థులు రాష్ట్రస్థాయిలో దేశ స్థాయిలో క్రీడలు రాణించి పాఠశాలకు మంచి పేరు తేవాలని కోరారు విద్యార్థుల కువిలాంటి ఇబ్బందులు కలగకూడదు. చిన్న సమస్యనైనా పరిష్కరించడమే ప్రజా సేవకుడి కర్తవ్యం అని పేర్కొన్నారు. గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ దామెర అనిత,అధ్యాపకులు, విద్యార్థులు ఆయన చేసిన సహాయానికి కృతజ్ఞతలు తెలిపారు

# మున్నవారిపాలెంలో వినాయకుడికి ప్రత్యేక పూజలు


ఎమ్మెల్యే నరేంద్ర వర్మ



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా ప్రతినిధి,(బాపట్ల టౌన్) :** బాపట్ల పట్టణం మున్నవారిపాలెంలో వినాయక చవితి పర్వదినం సందర్భంగా ఏర్పాటుచేసిన వినాయక మండపాన్ని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆ విగ్నేశ్వరి దీవెనలు ప్రజల అందరిపై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, వార్డు ప్రెసిడెంట్ ధర్మేందర్ రెడ్డి, శివారెడ్డి, మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# జాతీయ క్రైస్తవ హక్కుల రక్షణ సమితి ఉపాధ్యక్షుడుగా...

లకావత్ పీటర్ నాయక్



**నేటి సాక్షి పాలేరు , ఆగస్ట్ 28 :** జాతీయ క్రైస్తవ హక్కుల రక్షణ సమితి ఉపాధ్యక్షుడుగా కూసుమంచి మండలం గోరిలాపాడు తండా గ్రామానికి చెందిన లకావత్ పీటర్ నాయక్ ఎన్నికయ్యారు.. వరంగల్ జిల్లా రామన్నపేట లో జరిగిన జాతీయ , రాష్ట్ర క్రైస్తవ హక్కుల సంరక్షణ సమితి సమావేశంలో ఆయనను నియమిస్తూ జాతీయ క్రైస్తవ హక్కుల రక్షణ సమితి అధ్యక్షుడు జున్ను ఇర్మియా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా పీటర్ నాయక్ మాట్లాడుతూ.. ఇటీవల దేశంలో అనేక ప్రాంతాల్లో క్రైస్తవులపై దాడులు జరుగుతున్నాయి ,ఇలాంటి ఘటనలు జరగడం ఒకరి స్వేచ్ఛను హరించడమే అవుతుంది అన్నారు.. కనీసం ప్రభుత్వాలు కూడా దాడులపై కేసులు నమోదు చేయడానికి వెనకడుగు వేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.. రానున్న రోజుల్లో క్రైస్తవులపై దాడులను తీవ్రంగా ఖండించడమే కాకుండా ప్రభుత్వాలపై వత్తిడి తెచ్చేలా ఉద్యమాలు ఉంటాయని అన్నారు.. తనకు జాతీయ క్రైస్తవ హక్కుల రక్షణ సమితి ఉ పాధ్యక్షుడుగా అవకాశం ఇచ్చిన జాతీయ అధ్యక్షుడికి , కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఇబ్రహీంపట్నంలో ఘనంగా వినాయకునికి పూజలు



**నేటి సాక్షి, నారాయణపేట ఆగస్టు 28 :** నారాయణపేట జిల్లాలోని ఇబ్రహీంపట్నం గ్రామంలో గురువారం ఛత్రపతి శివాజీ సేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సోలాపూర్ వినాయక పూజకార్యక్రమంలో గ్రామ పెద్దలు కాలనీ యువకులు,కమిటీ సభ్యులు, మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# దివ్యాంగుల పింఛన్లపై వైసీపీ అసత్య ప్రచారాలు

- దేశంలో ఎక్కడాలేని విధంగా రూ. 33 వేల కోట్లతో 65 లక్షల మందికి పింఛన్లు
- ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను కూటమి అమలు చేస్తోంది
- మంత్రి లోకేష్ హామీ ప్రకారమే మెగాడిఎస్సీ తో పోస్టుల భర్తీ
- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా ప్రతినిధి,అద్దంకి(షేక్ నయీముల్లా) :** దివ్యాంగులకు ఇచ్చే పింఛన్ల విషయంలో వైసీపీ నేతలు అసత్యాలు చెబుతూ విష ప్రచారం చేస్తున్నారని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అద్దంకి నియోజకవర్గంలో గురువారం నాడు మంత్రి గొట్టిపాటి వివిధ ప్రాంతాల్లో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. నిర్మాణం పూర్తి చేసుకున్న రోడ్లను ప్రారంభించారు. ముందుగా జార్లపాలెం %-% చెరువుకొమ్ముపాలెం తారురోడ్డును రూ. కోటి వ్యయంతో నిర్మించేందుకు శంకుస్థాపన చేశారు. అనంతరం రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన అంతర్గత సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్లు, అలాగే అద్దంకి %-% కొణికి రోడ్డు నుంచి దాసుల కాలనీ వరకు రూ.30 లక్షల సీసీ రోడ్డును ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారు. అనంతరం 35 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ... గత 15 నెలల్లో అభివృద్ధి అంటే ఏంటో కూటమి ప్రభుత్వం చూపించిందని పేర్కొన్నారు. జగన్ ప్రభుత్వ హయాంలో ప్రజలకు మోసపూరిత హామీలు ఇచ్చి అమలు చేయకుండా వదిలేశారని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేస్తోందన్నారు. దివ్యాంగుల పింఛన్ల విషయంలో అసలైన లబ్ధిదారులకు నష్టం కలిగేలా వైసీపీ నేతలు అసత్యాలతో విష ప్రచారం చేస్తున్నారని మంత్రి మండిపడ్డారు. పింఛన్లపై తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో అర్హులైన దివ్యాంగులు ఎవరికీ పింఛన్లు ఆగలేదని, ఎవరివీ తొలగించలేదని స్పష్టం చేశారు. పింఛన్ల పెంపు విషయంలో రూ.2 వేల నుంచి రూ.3 వేల పెంచడానికి జగన్ కు 5 ఏళ్లు పట్టిందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఒక్క సంతకంతోనే రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెన్షన్ పెంచారని మంత్రి గొట్టిపాటి గుర్తు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 65 లక్షల మందికి రూ.33 వేల కోట్లతో పింఛన్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. దేశంలో ఇంత పెద్ద సంఖ్యలో పింఛన్లను పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం మనదేని స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం నెరవేరుస్తోందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. ఇప్పటికే తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, దీపం, స్త్రీ శక్తి వంటి పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం రద్దు చేసిన అన్నా క్యాంటీన్లను పునరుద్ధరించి పేదలకు ఐదు రూపాయిలకే పౌష్టిక ఆహారం అందిస్తున్నామన్నారు. మంత్రి నారా లోకేష్ ఇచ్చిన హామీ ప్రకారం మెగా డీఎస్సీ ద్వారా పోస్టులను భర్తీ చేస్తున్నామని చెప్పారు. కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతుందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో టీడీపీ, బిజెపి, జనసేన నాయకులు కార్యకర్తలు,ప్రజలు అభిమానులు భారీ గా పాల్గొన్నారు..

# దేవుని కోసం వెళ్తూ..'కనిపించకుండా' పోయాడు.!?



- కాకతీయ కాలువలో ట్రాక్టర్ బోల్తా
- నలుగురు యువకుల గల్లంతు..
- ప్రాణాలతో బయటపడ్డ ముగ్గురు
- లభించని మెట్ పల్లి మాజీ జెడ్పీటీసీ దంపతుల కుమారుడు
- తాజా-మాజీ మంత్రులు అడ్లూరి..జీవన్ రెడ్డిల పరామర్శ

**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** మెట్‌పల్లి మండలం పెద్దపూర్ గ్రామంలో 'వినాయక చవితి' పండుగ సంబరాలు, పల్లెల్లో ఆనందోత్సాహాలు నిండిపోవాల్సిన వేళ పెద్దపూర్‌లో మాత్రం కన్నీటి సుడిగుండం అలముకుంది. వినాయకుడి విగ్రహాన్ని తీసుకురావడానికి బయలుదేరిన యువకుడు కాకతీయ కాలువలో అదృశ్యమైపోవడం గ్రామాన్ని విషాదంలో ముంచెత్తింది.

## బల్లకోసం వెళ్లి..బలయ్యాడా.?

రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం కారణంగా కాకతీయ కెనాల్లో నీరు ఉప్పొంగింది. అటువంటి సమయంలోనే వినాయక విగ్రహం పెట్టడానికి 'బల్ల' కోసం పెద్దపూర్‌కు చెందిన నలుగురు యువకులు ట్రాక్టర్ పై కోరుట్ల వైపు ప్రయాణమయ్యారు. మార్గమధ్యంలో రామరావుపల్లె శివారులోని కాకతీయ కెనాల్లో ట్రాక్టర్ అదుపుతప్పి నీటిలోకి దూసుకెళ్లింది.

## గాలింపులో ముగ్గురు క్షేమం

ముగ్గురు యువకులు కష్టపడి ప్రాణాలతో బయటపడ్డారు. కానీ మాజీ జడ్పీటీసీ కాటిపల్లి రాధా-శ్రీనివాస్ రెడ్డి దంపతుల కుమారుడు శ్రీకర్ (25) మాత్రం వరదలో 'కనిపించకుండా' కొట్టుకుపోయాడు. ఒక క్షణంలోనే పండుగ వాతావరణం భయంకరమైన కబురుగా మారిపోయింది.

## కొనసాగుతున్న గాలింపు చర్యలు

శ్రీకర్ ఆచూకీ కోసం కోరుట్ల ఎస్ఐ చిరంజీవి నేతృత్వంలో పోలీసులు, పెద్దాపూర్,రాంరావుపల్లె,యెఖీన్ పూర్,కోనరావుపేట గ్రామస్థులు, తీవ్రంగా గాలిస్తున్నారు. అయితే.. వర్షం..నీటి ప్రవాహం అధికంగా ఉండటంతో లో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. వర్షం, వరదతో సహాయక చర్యలు ఇంకా సాగుతున్నాయి. ప్రతి క్షణం ఎదురు చూస్తున్న కుటుంబ సభ్యులు ఏదైనా ఒక అద్భుతం జరుగుతుందేమోనని ఆశతో కళ్లలో నీరు ఆగనివ్వట్లేదు.

## వెల్లువెత్తిన నేతల పరామర్శలు

విషాదంలో మునిగిన శ్రీనివాస్ కుటుంబాన్ని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, మాజీ మంత్రి జీవన్ రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావులు పరామర్శించారు. అధికారులు వేగంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా నీటి ప్రవాహాన్ని తగ్గించి గాలింపు మరింత సులభం చేయాలని జీవన్ రెడ్డి సూచించారు. దేవుని కోసం బయలుదేరి..దేవుడి విగ్రహాన్ని తెచ్చి..విగ్రహం కింద అవసరమైన బల్లకోసం బయలుదేరిన శ్రీకర్ ఆ మార్గంలోనే 'కనిపించకుండా' పోవడం గ్రామంలో కలచివేసింది. 'వినాయకుడిని స్వాగతించాలనుకున్నాడు.. కానీ వినాయక పండుగనే కన్నీటి పండుగ అయిపోయింద'ని గ్రామస్తులు రోదనలు కంటతడిపెట్టిస్తోంది.

# కనువిందు చేసిన తుంబుర వినాయకుడు..!

- పరమేశ్వరుని ఒడిలో ధ్యానం చేస్తున్నట్టుగా రూప కల్పన
- 10 అడుగుల ఎత్తు 7 అడుగుల వెడల్పుతో మట్టి విగ్రహం
- తుంబుర వినాయకున్ని దర్శించిన భూమన



**నేటి సాక్షి తిరుపతి(బాదూరు బాల):** వినాయకచవితి పర్వదినం వస్తోందంటే చాలు.. అందరి చూపు తుమ్మలగుంట వైపు చూస్తాయి.. గత పాతికేళ్లుగా చెవిరెడ్డి కుటుంబీకులు రకరకాల కళాకృతులతో వినాయకుని ప్రతిమను తయారు చేయించడం ఆనవాయితీ. ఈ ఏడాది 10 అడుగుల 5 అడుగుల వెడల్పు, 300 కేజీలకుపైగా బరువుతో ప్రత్యేక ఆకర్షణగా తయారు చేసిన వినాయకుని ప్రతిమను భక్తులు దర్శించారు. శివలింగంతో పాటు పానవటంపై కూర్చుని చేతిలో తుంబర బట్టుకుని ధ్యానం చేస్తున్నట్టుగా విగ్రహాన్ని తయారు చేయించారు. ఆ విగ్రహం మొత్తం బంకమట్టి, గడ్డితో తయారు చేయడం, రసాయనాలకు దూరంగా సహజ సిద్ధమైన రంగులు అద్దడం జరిగిందని వినాయకుని ప్రతిమను తయారు చేసే రూప శిల్పులు చెప్పారు. విగ్రహాల తయారీలో నిపుణులైన చిట్టి, రాజ్ కుమార్‌ల ఆధ్వర్యంలో 10 మంది కార్మికులు నాలుగు రోజులు శ్రమించి ఆ విగ్రహాన్ని తయారు చేశారు. శ్రీ బాల వినాయక కమిటీ ఆధ్వర్యంలో జరిగే ఉత్సవాలకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి హాజరై స్వామిని దర్శించారు.

## బంక మట్టితో ప్రత్యేక ఆకర్షణగా..

ప్రతి ఏటా మట్టి గణపతికి ఏదో ఒకరకమైన కళాకృతులను జోడించి భక్తులను ఆకర్షింప చేయడం చెవిరెడ్డి ప్రత్యేకత. ఈ దపా ఆయన కుమారులైన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్ రెడ్డిలు ఆ బాధ్యతను తీసుకుని బంక మట్టితో తుంబర వినాయకుని ప్రతిమను తయారు చేయించారు. ఆ ప్రతిమను తయారు చేయించారు. చూడముచ్చటగా తయారవుతున్న ఆ విగ్రహాన్ని ఆలయంలోని కల్యాణ మండపంలో విద్యుత్తు వెలుగులతో సెట్టింగ్ వేసి కొలువుదీర్చారు.

## చవితి వేడుకలకు దూరంగా చెవిరెడ్డి

ప్రతి ఏటా వినాయక చవితి వేడుకులను దగ్గరుండి పర్యవేక్షిస్తూ భక్తులు అందరినీ ఆత్మీయంగా పలుకరించే చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి ఈ ఏడాది చవితి వేడుకలకు దూరమవుతున్నారు. కూటమి ప్రభుత్వం అక్రమ కేసుల్లో ఇరికించి ఆయనను జైలులో నిర్బంధించడంతో చవితి వేడుకలకు దూరం కావాల్సి వచ్చిందని చెవిరెడ్డి కుటుంబీకులు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. తమ కుటుంబం ఎంత కష్టాల్లో వున్నా భగవంతునికి కొరత లేకుండా, తమ నియోజక వర్గప్రజల సంక్షేమం, శ్రేయస్సు దృష్ట్యా ఎప్పటిలాగానే వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగిందని ఆయన కుమారులు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్ రెడ్డిలు స్పష్టం చేశారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శుక్రవారం
29 ఆగస్టు 2025


# లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- భారీ వర్షాలతో గోదావరి ఉ ప్పొంగుతుంది
- గోదావరి తీర ప్రజలకు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హెచ్చరిక



**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తోంది. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాల కారణంగా ఎస్ఆర్ఎస్పి, కడెం ప్రాజెక్టుల గేట్లు ఎత్తివేయడంతో గోదావరిలో నీటి ప్రవాహం మరింత పెరిగింది. ఈ పరిస్థితుల్లో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సూచించారు.

### ప్రాజెక్టుల నుంచి భారీగా నీటి విడుదల

ఎస్ఆర్ఎస్పి ప్రాజెక్టులో 39 గేట్లు, కడెం ప్రాజెక్టులో 6 గేట్లు ఎత్తివేయడంతో గోదావరిలో భారీగా వరద ప్రవాహం వస్తోందని చెప్పారు. ఈ నేపథ్యంలో తీర ప్రాంత ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైతే సురక్షిత ప్రదేశాలకు వెళ్లాలని సూచించారు.

### గోదావరి వంతెనలు, తీర ప్రాంతాల పరిశీలన

గురువారం ధర్మపురి గోదావరి వంతెన, నేరెళ్ల, అనంతారం బ్రిడ్జి, రాయికల్ మండలంలోని రామోజీపేట బ్రిడ్జి, ఇటిక్యాల లో లెవెల్ బ్రిడ్జి వద్ద వరద పరిస్థితులను మంత్రి ప్రత్యక్షంగా పరిశీలించారు. జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్‌తో కలిసి ఆయన గోదావరి పరివాహక ప్రాంతాల పరిస్థితిని సమీక్షించారు. అధికారులకు కీలక సూచనలు అధికారులు ఎక్కడ సమస్య తలెత్తినా వెంటనే స్పందించాలని, ప్రజలను ముందుగానే అలర్ట్ చేస్తూ తగిన చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా అత్యవసర చర్యలు చేపట్టాలని సూచించారు.

### ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజలతోనే..

'ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదు. ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. ఎక్కడ ఏ సమస్య వచ్చినా అధికారులు, పోలీసులు అందుబాటులో ఉంటారు. అవసరం అయితే నన్ను కూడా నేరుగా సంప్రదించవచ్చ'ని మంత్రి లక్ష్మణ్ కుమార్ స్పష్టం చేశారు.

### సమీక్షలు, పర్యవేక్షణ నిరంతరం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత పదిహేను రోజులుగా వరద పరిస్థితులపై రాష్ట్రంలోని అన్ని జిల్లాల అధికారులతో సమీక్షలు నిర్వహిస్తున్నారని మంత్రి గుర్తు చేశారు. లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడానికి ఇప్పటికే ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన పరిశీలన కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, నీటిపారుదల శాఖ అధికారులు, మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవోలు, తహసీల్దారులు, పోలీస్ అధికారులు, సీఐలు, ఎస్ఐలు మరియు సంబంధిత విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# అధికారులంతా అలర్ట్‌గా ఉండాలి

**వర్షాల ప్రభావంపై జగిత్యాల జిల్లా కలెక్టర్ పర్యటన**



- ప్రజలకు ఏ ఇబ్బంది వచ్చినా
- వెంటనే స్పందించాలి..
- ప్రజా రక్షణే ధ్యేయంగా
- పని చేయాలి.
- గోదావరి లోతట్టు ప్రాంతాల పరిస్థితి సమీక్ష

**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల ప్రభావంతో లోతట్టు ప్రాంతాలు నీటమునిగే పరిస్థితి నెలకొన్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ప్రత్యక్షంగా పర్యటించారు. గురువారం ఆయన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్‌తో కలిసి ధర్మపురి గోదావరి నది పరిసరాలు, రాయపట్నం బ్రిడ్జి, నేరెళ్లలో లో లెవెల్ వంతెన, జగిత్యాల మండలం అనంతారం బ్రిడ్జి, రాయికల్ మండలంలోని రామోజీపేట, మైతాపూర్, ఇటిక్యాల వంతెనలను పరిశీలించారు.

### అధికారులకు స్పష్టమైన ఆదేశాలు

ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు కీలక సూచనలు జారీ చేశారు. వర్షాల ప్రభావం, నీటి ప్రవాహాల స్థితిపై నిరంతరం సమాచారం సేకరించి తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది వచ్చినా వెంటనే స్పందించాల్సిందిగా ఆదేశించారు. "ప్రజా రక్షణే ప్రధాన ధ్యేయం. ఎక్కడా నిర్లక్ష్యానికి తావులేకుండా జాగ్రత్తగా విధులు నిర్వర్తించాలి" అని కలెక్టర్ స్పష్టం చేశారు.

### ప్రజలకు అప్రమత్త సూచనలు

జగిత్యాల జిల్లా ప్రజలు వాగులు, వంతెనలు దాటేటప్పుడు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ సూచించారు. ఇలాంటి పరిస్థితుల్లో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రజలందరికీ జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, మండల తహసీల్దార్లు, ఎంపీడీవోలు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# గోదావరి తీర ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- వాల్గొండలో వరద పరిస్థితులు పరిశీలించిన కలెక్టర్ సత్యప్రసాద్



**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల జిల్లాలోని నిన్నటి నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ సూచించారు. ఎగువ ప్రాంతాలలో భారీ వర్షాలు కురు-స్తున్నందున గోదావరి నదిలోకి నీటిని విడుదల చేశారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు (ఎస్ఆర్ఎస్పి) నుండి 39 గేట్ల ద్వారా నీటిని గోదావరి నదిలోకి వదిలారు. జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం వాల్గొండ గ్రామంలోని గోదావరి నది ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పరిశీలించారు. గోదావరి నది భారీగా నీటి ప్రవాహం వస్తున్నందున గోదావరి నది తీర ప్రాంతాలలో, లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు.

### చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అలెర్ట్ గా ఉండాలి

ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలను దృష్టిలో ఉంచుకొని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఆయన ఆదేశించారు. గోదావరి నదిలో నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్నందున చుట్టుపక్కల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. గోదావరి నదిలో చేపల వేటకు వెళ్లరాదు. పశువుల కాపరులు, రైతులు గోదావరి నది తీర ప్రాంతాలలో, చుట్టుపక్కల దూరంగా ఉండేలా చూడాలని, నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్నప్పుడు తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన హెచ్చరించారు. ఎగువ ప్రాంతాల్లో గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో ఎస్ఆర్ఎస్పి మరియు కడెం ప్రాజెక్టు గేట్లు ద్వారా నీటిని గోదావరిలోకి వదలడంతో గోదావరిలో నీటి ప్రవాహం ఎక్కువై భారీగా వరద వస్తున్న దృష్ట్యా జిల్లా అధికార యంత్రాంగంతో కలిసి గోదావరి నది పరివాహక ప్రాంతాన్ని కలెక్టర్ పరిశీలించారు. గత 15 రోజులుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరదపై రాష్ట్రంలోని అన్ని జిల్లాల అధికారులతో సమీక్ష నిర్వహించారని కలెక్టర్ పేర్కొన్నారు. లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులకు సూచించారని, ప్రజలు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఎప్పటికప్పుడు జిల్లా అధికారులు, పోలీసులు అందుబాటులో ఉంటారని తెలిపారు. అదే విధంగా నది తీర ప్రాంత ప్రజలు అధికారులకు సహకరించాలని కూడా ఆయన సూచించారు. ఈ పర్యవేక్షణలో మెట్పల్లి ఆర్డీవో శ్రీనివాస్, నీటిపారుదల శాఖ అధికారులు, సీఐలు, ఎస్ఐలు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులుగా ముత్తే సత్తయ్య ఎన్నిక



**నేటి సాక్షి - లక్షెట్టిపేట, ఆగష్టు 28(రేగుంట ప్రసాద్) :** మంచిర్యాల జిల్లా భారతీయ జనతా (బీజేపీ) పార్టీ ఉపాధ్యక్షులుగా మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన మాజీ జడ్పీటీసీ ముత్తే సత్తయ్య ను బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు ప్రకటించినట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ గురువారం తెలిపారు. రాష్ట్రంలోని పలువురికి వివిధ హోదాల్లో బీజేపీ పదవులను ప్రకటించింది. దీనిలో భాగంగా ముఖ్యమైన పలువురు సీనియర్స్, రాజకీయ అనుభవం గల నాయకులను పదవులకు ఎంపిక చేశారు. పార్టీని బలోపేతం చేయడంలో కీలకంగా వ్యవహరించే నాయకులను ఎంపిక చేశారు. తనపై నమ్మకం ఉంచి జిల్లా ఉపాధ్యక్ష పదవిని కట్టబెట్టినందుకు మరింత బాధ్యతతో అందరినీ కలుపుకుని శక్తి వంచన లేకుండా పార్టీ అభివృద్ధికి పాటుపడుతానని ముత్తే సత్తయ్య వెల్లడించారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బీజేపీకే పట్టం కడతారన్నారు. తనకు ఈ పదవి రావడానికి కృషి చేసిన బీజేపీ రాష్ట్ర, జిల్లా నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# కొలువు దీరిన గణనాథులు

**నేటి సాక్షి, గన్నేరువరం,(బుర్ర అంజయ్య గౌడ్):** గన్నేరు వరం మండల వ్యాప్తంగా గణేష్ విగ్రహాలు గణేష్ మండపాలకు చేరుకొని పూజలందుకుంటున్నాయి వివిధ కుల సంఘాలు నాయకులు వినాయక విగ్రహాలను ప్రతిష్టించి పూజలు చేస్తున్నారు. గౌడ సంఘం రెడ్డి సంఘం మున్నూరు సంఘం పటేల్ ముదిరాజ్ యువజన సంఘాలు కలిసి ఎంతో ఉత్సాహంగా బ్యాండ్ మేళాలతో ఉత్సాహంగా గణనాథులు కొలువుదీరాయి ఈ కార్యక్రమంలో బుర్ర మల్లేశం గౌడ్, బుర్ర కోటేష్ గౌడ్, బుర్ర శ్రీకాంత్ గౌడ్ శ్రీధర్ గౌడ్, మేరుగు రామ్ గౌడ్, రెబల్ నాగరాజు గౌడ్, బుర్ర శ్రీనివాస్ గౌడ్ నవీన్ గౌడ్ అక్షిత్ గౌడ్ వంశీ, వినేయ్ రాఖీ బమేష్ శ్రీచరణ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# వినాయక చవితి శుభాకాంక్షలు

**చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని కలిసిచవితి శుభాకాంక్షలు తెలిపిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు**



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని చంద్రగిరి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ చెవిరెడ్డిని కలిసి ఉమ్మడి శెట్టిపల్లి పంచాయతీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చవితి శుభాకాంక్షలు తెలిపారు మోహిత్ రెడ్డి అందిరిని ఆప్యాయంగా పేరు పేరునా పలకరించారు అనంతరం నాయకులు మోహిత్ రెడ్డి తో మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో మీ విజయానికి, మళ్ళీ వై ఎస్ జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసేందుకు సైనికుల్లా పార్టీ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామన్నారు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర బిసి సెల్ నాయకులు, మాజీ ఎంపిపి చిలమంద ముని కృష్ణయ్య, జిల్లా పార్టీ నాయకులు నారాయణ రెడ్డి, ఉమ్మడి పంచాయతీ ఇన్చార్జి గుండ్రాజు శివశంకర్ రాజు, రణధీర్ పురం ఉప సర్పంచ్ మల్లె మొగ్గలు ఉమాపతి, శెట్టిపల్లి ఉపసర్పంచ్ రమేష్, ఉమ్మడి చంద్రగిరి నియోజకవర్గ ప్రచార కమిటీ అధ్యక్షుడు తుంటి సుధా యాదవ్, రుద్ర గోపి, చెన్నాయగుంట మురళి, ఎంపిటిసి వరగంటి లక్ష్మయ్య, శ్రావణ్ కుమార్, మోహన్, మంగళం పంచాయతీ వార్డు మెంబర్లు దినేష్ సుధా, రాజశేఖర్, మోహన్ రెడ్డి తదితరులు ఉన్నారు

# వైభవంగా వినాయక చవితి వేడుకలు



**నేటి సాక్షి, బాపట్ల టౌన్ :** బాపట్ల పట్టణం 17వ వార్డు ఎస్ఎన్పి అగ్రహారంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి గుడి వద్ద శ్రీ లక్ష్మీ గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో, జనసేన పార్టీ నాయకుడు మాసా కళ్యాణ్ చక్రవర్తి నేతృత్వంలో వినాయక చవితి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున వినాయకుని విగ్రహాన్ని ఏర్పాటు చేసి, కమిటీ సభ్యులు 17వ వార్డు పరిధిలోని ప్రతి హిందూ కుటుంబాన్ని వ్యక్తిగతంగా సందర్శించి, ఇంటింటికి వినాయకుని ప్రతిమలను అందజేశారు. బాపట్లలో ఇంతకు ముందెన్నడూ జరగని ఈ విధంగా వినాయకుని ప్రతిమలు పంచడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. వినాయక చవితి రోజున మండపానికి విచ్చేసిన ప్రతి మహిళకు మనలి రాజా కుటుంబం తరఫున చీరలను పంపిణీ చేశారు. మనలి రాజా తనయురాలు జాహ్నవి స్వయంగా మహిళలకు చీరలు అందజేయడం విశేషం. భక్తులు మాట్లాడుతూ, మహిళలకు గౌరవం ఇస్తూ చీరలను పంచడం, అలాగే ఇంటింటికీ వినాయకుని ప్రతిమలను అందించడం శ్రీ లక్ష్మీ గణపతి ఉత్సవ కమిటీ చేసిన ఒక గొప్ప సేవ అని అభినందించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, కత్తుల మేఘనాథ్, దూళిపూడి నాగరాజు, విన్నకోట అశోక్, గంగు శిరీష్, గండికోట అంకమ్మ, భీమిరెడ్డి సూర్య, తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# మన్యంకొండలో ముగిసిన శాంతిహెూమం



**నేటి సాక్షి, దేవరకద్ర ఆగస్టు 28 :** మహబూబ్ నగర్ జిల్లాలోని ప్రధాన దేవాలయాలలో ఒకటైన మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శ్రావణమా శాంతి హెూమం గురువారం ఘనంగా ముగిసింది. ప్రతి ఏడాది శ్రావణమాసంలో దేవాలయంలో నెల రోజులపాటు శ్రావణమాసం శాంతి హెూమాన్ని ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఈ ఏడాది కూడా దేవాలయంలో సాంప్రదాయ రీతిలో ఈ శాంతి హెూమాన్ని నిర్వహించారు. ప్రతిరోజు హెూమాలు నిర్వహించారు. దేవాలయంలో శ్రావణమాసం ముగింపు పూజ కార్యక్రమం సందర్భంగ పలు హెూమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్, వంశపారంపర్య ధర్మకర్త అళహరి మధుసూదన్ కుమార్, అళహరి రామకృష్ణ,ఈఓ శ్రీనివాస రాజు, ప్రధాన పూజారులు రాజేష్, నరసింహయ్య, పాలకమండలి సభ్యులు, పర్యవేక్షకుడు నిత్యానంద చారి లతో పాటు దేవాలయం సిబ్బంది, పురోహితులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ ప్రజలకు సరోజ్ రెడ్డి వినాయక చవితి శుభాకాంక్షలు



**నేటి సాక్షి, దేవరకద్ర ఆగస్టు 28 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం ప్రజలకు నియోజకవర్గ బీఆర్ఎస్ యువ నాయకుడు, హైకోర్టు న్యాయవాది మందడి సరోజ్ రెడ్డి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. వినాయకుడి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలంతా సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు.

# టీ స్టాల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి




**నేటిసాక్షి, మిర్యాలగూడ :** పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఎదురుగా మధురై తాటబెల్లం దుకాణం ను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు స్కైలాబ్ నాయక్ తో కలిసి ఎమ్మెల్యే బిఎల్ఆర్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రుచికరమైన, ఆరోగ్యకరమైన తాటి బెల్లంతో పట్టణ ప్రజలు అందుబాటులో ఉన్న ఈ దుకాణాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకొని, ఒక నిరుపేద కుటుంబానికి చెందిన యువకుడు దుకాణం యజమాని పాతులోతు రంగా ని కూడా ప్రోత్సహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ కౌన్సిలర్ లు, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి, చిరుమర్రి కృష్ణయ్య, కాంత రెడ్డి, జిల్లా డిసిసి జనరల్ సెక్రెటరీ చిలుకూరు బాలు, పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, కొమ్ము శ్రీను రుణాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ ధీరావత్ నందిని రవితేజ, రవి నాయక్, నాగు నాయక్, దాస్య శ్రీహరి, రవీందర్ పకిరా రవీందర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# పోరాటాలతోనే గుణపాఠం

## సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు గీట్ల ముకుందరెడ్డి




**నేటిసాక్షి, కరీంనగర్ టౌన్:** ఆశా వర్కర్ల శ్రమను దోచుకుంటూ వారిని కార్మికులుగా కూడా గుర్తించని పాలకులకు పోరాటాల ద్వారానే తగిన గుణాపాఠం చెప్పాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు గీట్ల ముకుందరెడ్డి పిలుపునిచ్చారు. కరీంనగర్‌లోని ముకుందలాల్ మిశ్రా భవన్‌లో గురువారం నిర్వహించిన ఆశా వర్కర్ల 5వ మహాసభలో ఆయన మాట్లాడారు. రెండు దశాబ్దాలుగా వైద్యరంగంలో సేవలందిస్తున్న ఆశావర్కర్లను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా పేర్కొన్నా కూడా పాలకుల్లో స్పందన లేకపోవడం శోచనీయమన్నారు. ప్రభుత్వాలు మారినా ఆశా వర్కర్లకు న్యాయం జరగడం లేదని, పీఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్, పెన్షన్, గ్రాట్యుటీ తదితర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. నిత్యం ప్రజారోగ్యానికి పాటుపడుతూ అహర్నిశలు సేవలందిస్తున్న ఆశా వర్కర్లను ప్రభుత్వాలు కనీసం గౌరవించడం లేదని, పోరాడి సాధించుకున్న హక్కులనూ లేబర్ కోడ్స్ ద్వారా హరించడం దారుణమన్నారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేశ్ మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని, బీఆర్ఎస్, బీజేపీ ప్రభుత్వ అడుగుజాడల్లోనే నడిస్తే ఎక్కడికక్కడ వారి మోసపూరిత వైఖరిని ఎండగడతామన్నారు.నూతన కార్యవర్గం ఆశావర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్షురాలిగా కాల్వ సారిక, ప్రధాన కార్యదర్శిగా మారెల్ల శ్రీలత, కోశాధికారిగా రామగిరి రాజమణి, ఉపాధ్యక్షులుగా లత, రజిత, సహాయ కార్యదర్శిగా లక్ష్మి, పద్మ, సత్యలక్ష్మి, సరిత, సభ్యులుగా ప్రియాంక, రజిత, పుష్పలత, కవిత, సుమలత, సరోజన తదితరులను ఎన్నుకున్నారు.

# పోలీసులు.. అప్రమత్తంగా ఉండాలి

- భారీ వర్షాలు కురిసిన ప్రాంతాల్లో జగిత్యాల ఎస్పీ పర్యటన

**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల జిల్లా వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని విభాగాల సమన్వయంతో చర్యలు చేపట్టినట్లు తెలిపారు. గురువారం ఎస్పీ అశోక్ కుమార్ జగిత్యాల కేంద్రంతో పాటు అనంతారం వద్ద గల వాగు, ధర్మపురి గోదావరి ప్రాంతం, రాయపట్నం బ్రిడ్జి వద్ద వరద పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా నది వద్ద నీటి మట్టం, ప్రవాహం వేగం, సేఫ్టీ బారికేడ్లు, రక్షణ చర్యలను సమీక్షించారు. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాల కారణంగా ఎస్సారెస్పీ, కడెం ప్రాజెక్టుల గేట్లు ఎత్తివేయడంతో గోదావరిలో నీటి ప్రవాహం ఉధృతంగా ఉందని, నది పరివాహక ప్రాంత ప్రజలు తప్పనిసరిగా అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.

### ప్రజలకు పోలీసుల హెచ్చరికలు

ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ..నీటి ప్రవాహాన్ని అంచనా వేయకుండా గోదావరిలోకి స్నానాలకు వెళ్లరాదని హెచ్చరించారు. వరద నీటి ఉధృతిని పట్టించుకోకుండా నదులు, కాలువలు, కుంటలు దాటే ప్రయత్నం చేయరాదని స్పష్టం చేశారు. విద్యుత్ స్తంభాల సమీపానికి వెళ్లరాదని, అత్యవసర పరిస్థితుల్లో తప్ప బయటకు రావద్దని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే డయల్ 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

### అధికారులకు ఎస్పీ ఆదేశాలు



పోలీస్, రెవెన్యూ, మున్సిపల్ శాఖల అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ అలర్ట్‌గా ఉండాలని ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశించారు. వరద పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు చేపట్టాలని తెలిపారు. వర్షాలు, వరదల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు సామాజిక మాధ్యమాలను వినియోగించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్, టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్, ధర్మపురి సీఐ రామ్ నరసింహారెడ్డి, ఎస్ఐ ఉదయ్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ హెలికాప్టర్లు బీహార్ పంపిన కాంగ్రెస్ సర్కార్



- రేవంత్ రెడ్డి పాలనలో ఆంధ్ర ప్రాంతానికే లాభం
- స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయం పక్కా
- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఆర్ఎస్.డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

**నేటి సాక్షి కొమరం భీమ్ ఆసిఫాబాద్ ప్రతినిధి ఆగస్టు 28 :** బెజ్జూర్ బిఆర్ఎస్ మండల కార్యకర్త లా సమావేశంలో మాట్లాడిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్. ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్.కామారెడ్డి,సిరిసిల్ల, మెదక్ జిల్లాల్లో వరదల్లో చిక్కుకొని,రైతులు యువకులు ప్రాణాపాయ స్థితిలో ఉంటే,హెలికాప్టర్ల సాయంతో వారిని కాపాడకుండా, తెలంగాణ రాష్ట్రానికి చెందిన హెలికాప్టర్లను బీహార్ ఎన్నికల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం వాడుకున్నదని బి ఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ విమర్శించారు. వరదల్లో చిక్కుకున్న ప్రజలను పరామర్శించడానికి బిఆర్ఎస్ నాయకులు కేటిఆర్, హరీష్ రావు వెళితే,రాష్ట్ర ముఖ్యమంత్రి 2036 ఒలింపిక్స్ ఆటల నిర్వహణ కోసం,42 శాతం రిజర్వేషన్లతో స్థానిక ఎన్నికల్లో గెలవడానికి సమీక్షలు నిర్వహిస్తున్నారని, ప్రజల ప్రాణాల కంటే ఎన్నికలే ముఖ్యమా? అంటూ రేవంత్ రెడ్డిని నిలదీశారు. ఈ రోజు సిర్పూర్ నియోజకవర్గంలోని బెజ్జూర్ మండలంలో స్థానిక సంస్థల నేపథ్యంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో భాగంగా, సులుగుపల్లి నుండి బెజ్జూర్ వరకు నిర్వహించిన భారీ బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం సమావేశంలో మాట్లాడుతూ, రేవంత్ రెడ్డి పాలనలో తెలంగాణ ప్రయోజనాలు, ఆంధ్రోళ్లకు తాకట్టు పెట్టారని ఆరోపించారు. బనకచర్ల ప్రాజెక్టు ద్వారా తెలంగాణ నీళ్లు ఆంధ్రకు తరలిస్తున్నారని,కొడంగల్ నారాయణపేట ఎత్తిపోతల పథకం, ఫోర్త్ సిటీ కాంట్రాక్టర్ల పేరుతో ఆంధ్ర కాంట్రాక్టర్లు సిఎం రమేష్ వంటి వారికి కట్టబెడుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో ఇచ్చిన ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని, ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు సొంత నియో జకవర్గంలో కూడా ముఖ్యమంత్రి ప్రారంభించలేదన్నారు. విద్యార్థులు స్కాలర్ షిప్స్ ఇవ్వకపోవడం వల్ల అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ,రైతులు యూరియ కోసం ప్రభుత్వ ఆఫీసుల ముందు బారులు తీరుతున్నారన్నారు. బెజ్జూర్ మండలంలో ఒక మహిళ యూరియ కోసం వచ్చి స్పృహ తప్పిపడిపోయారని గుర్తుచేశారు .సిర్పూర్ లోని దిందా రైతులు హైదరాబాద్ వరకు పాదయాత్ర చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. దిందా రైతుల కష్టాలకు స్థానిక ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబే కారణమన్నారు. అసెంబ్లీ వేదికగా సిర్పూర్ ప్రజలు 600 టేకు చెట్లు నరికారని,అటవీ అధికారులు ఏం చేస్తున్నారని నిలదీయడం వల్లనే, అటవీ అధికారులు పోడు వ్యవసాయం ఆపేశారని స్పష్టం చేశారు. సిర్పూర్ లో ఎన్ని కష్టాలు ఉన్నా ఎమ్మెల్యే పట్టించుకోవడం లేదన్నారు. అటవీ శాఖ మంత్రిని,కేంద్ర అటవీశాఖ అధికారులను ఎందుకు కలవలేదో చెప్పాలని నిలదీశారు.సిర్పూర్ లో చట్టబద్దంగా ఎన్నికల ద్వారా లారీ అసోసియేషన్ అధ్యక్షులుగా తెలంగాణ ప్రాంత వ్యక్తి గెలిస్తే, ఆంధ్ర ప్రాంతానికి చెందిన కొందరు ఓర్చుకోలేక చట్ట విరుద్ధంగా రెబల్ అసోసియేషన్ ప్రారంభించి, తెలంగాణ నాయకుల మీద ఫేక్ కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అంశంపై స్థానిక ఎస్పికి ఫిర్యాదు చేశామన్నారు.కేసిఆర్ పాలనలో రైతులు సంతోషంగా ఉన్నారని,రైతు బంధు, రైతు భీమా,కేసిఆర్ కిట్,దళిత బంధు, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాల ద్వారా ఇంటింటికి ఒక పథకం అందించారని గుర్తుచేశారు. సిర్పూర్ ప్రజల బతుకులు మరేదాక,నియోజకవర్గం సంపూర్ణ అభివృద్ధి చెందేదాక, పిల్లలకు మంచి చదువులు అందించేందుకు, రైతులు కష్టాలు తీర్చేందుకు సిర్పూర్ లోనే ఉంటానని, సిర్పూర్ ప్రజలను వదిలి ఎక్కడికి వెళ్లేదిలేదన్నారు.అందుకే రాబోయే స్థానిక ఎన్నికల్లో మళ్లీ కేసిఆర్ పార్టీని గెలిపించాలని కోరారు. స్థానిక ఎన్నికల గెలుపు ద్వారానే కాంగ్రెస్ ,బిజెపి ప్రభుత్వాలకు గుణపాఠం చెప్పాలన్నారు. బెజ్జూర్ నాయకులు అర్షద్ హుస్సేన్ సభా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో, నియోజకవర్గ కన్వీనర్ లెందుగురె శ్యాంరావు, అర్షద్ హుస్సేన్, మండల అధ్యక్షులు సారయ్య, బిఆర్ఎస్ నాయకులు తిరుపతి,ఖాజా,ఇతర మండలాల నాయకులు లహెంచు, విశ్వనాథ్ బండు పటేల్,పార్వతి అంజన్న,నక్క మనోహర్, షాకీర్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..


# శ్రమ దోపిడీ చేస్తున్న యాజమాన్యం



**నేటి సాక్షి అమీన్ పూర్:** అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని మెడికల్ డివైస్ పార్క్ సుల్తాన్ పూర్ లోని యస్ ఇంటర్నేషనల్ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులకు జీవో నెంబర్ నాలుగు ప్రకారం కనీస వేతనం 23 వేల రూపాయలు చెల్లించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి నాగేశ్వరరావు పరిశ్రమ యాజమాన్యాన్ని, జిల్లా అధికార యంత్రంగాన్ని డిమాండ్ చేయడం జరిగింది. గురువారం నాడు పరిశ్రమ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ గత వారం రోజులుగా సిఐటియు ఆధ్వర్యంలో కార్మికుల సమస్యలపై సర్వే నిర్వహించడం జరిగిందని అన్నారు. అందులోనే భాగంగా మెడికల్ డివైస్ పార్క్ లోని ఎస్ ఇంటర్నేషనల్ పరిశ్రమలో కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వడం లేదని అన్నారు. పరిశ్రమ గత ఐదు సంవత్సరాల క్రితం ప్రారంభించడం జరిగిందని గుర్తు చేశారు. గతంలో బాలనగర్, గాంధీనగర్ ప్రాంతంలో పరిశ్రమ ఉండేదని అన్నారు. ప్రస్తుతం 550 మంది కార్మికులు పరిశ్రమలో పనిచేస్తున్న కేవలం 10000 నుండి 12,000 మాత్రమే కార్మికులకు పరిశ్రమ యాజమాన్యం వేతనాలు చెల్లిస్తున్నదని అన్నారు. పర్మినెంట్ పేరుతో కార్మికులకు పూర్తిస్థాయిలోపల ఈఎస్ఐ,పిఎఫ్ సౌకర్యాలు, బోనస్ లాంటి సౌకర్యాలు కల్పించడం లేదని అన్నారు. మిగతా 450 మంది మహిళా ఇతర కార్మికులు పనిచేస్తున్న కార్మికుల వద్ద శ్రమదోపిడి గురిచేస్తూ, పరిశ్రమ యాజమాన్యం కార్మికులకు రావలసినటువంటి చట్టపరమైన సౌకర్యాలు కల్పించకుండా శ్రమదోపిడి గురి చేస్తున్నదని అన్నారు. కనీస వేతనాలు, ఈఎస్ఐ,పిఎఫ్, బోనస్, ఓటి డబుల్ ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవ హరిస్తుందని అన్నారు. కార్మికులకు రావలసిన చట్టపరమైన సౌకర్యాల కోసం ప్రశ్నించిన కార్మికులను బెదిరింపులకు గురి చేస్తూ విధుల్లో నుండి యాజమాన్యం తొలగిస్తున్నదని అన్నారు. పరిశ్రమలో ప్రతినెల 3లక్షల ఫ్యాన్లను తయారు చేస్తున్నదని, ఇందులో ప్రతినెల 1,50,000 ఫ్యాన్లను మార్కెటింగ్ చేస్తున్నదని అన్నారు. ఇన్ని లాభాలు కలిగిన ఫ్యాన్ల తయారీ పరిశ్రమలు ఎందుకు వేతనాలు పెంచడం లేదని ప్రశ్నించారు. ఏ ఒక్క కార్మికునికి పండుగ సెలవులు ఇవ్వడం లేదని అన్నారు. బొల్లారం, పటాన్చెరు, ఇస్నాపూర్ ప్రాంతాల నుంచి వచ్చే కార్మికులకు రవాణా సౌకర్యం కల్పిం చకుండా. వారి జీతాల నుంచే రవాణా సౌకర్యం డబ్బులు చెల్లించవలసి వస్తుందని అన్నారు. కార్మికుల జీవితాలతో పరిశ్రమ యాజమాన్యం చెలగాటమాడుతున్నదని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో కూడా వేతనాలు కార్మికుల అకౌంట్లో వేయకుండా, నగదు రూపంలో వేతనాలు చెల్లించడం పరిశ్రమ దోపిడీకి నిదర్శనం అని అన్నారు. అందుకోసం పరిశ్రమ యాజమాన్యం సమస్యలు పరిష్కారం చేయాలని లేని పక్షంలో కార్మికులతో కలిసి ఆందోళనను మరింత తీవ్రతరం చేస్తామని, 29న జరిగే ధర్నా సందర్భంగా జిల్లా కలెక్టర్, కార్మిక శాఖ అధికారులకు సమస్యను విన్నవించి, సమస్యను పరిష్కరించేలా తీవ్రంగా ప్రయత్నం చేస్తామని, లేనిపక్షంలో ఆందోళన మరింత తీవ్రతను చేస్తామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు సురేష్,సురేందర్ రెడ్డి, యాదయ్య, పోచయ్య, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కుండే కుమార్ పుట్టినరోజు వేడుకలు

- **జననేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన నాయకులు**
- **బిజెపి పార్టీ ఓబిసి మోర్చా రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కుండే కుమార్**



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 28:**రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో... బిజెపి పార్టీ ఓబిసి మోర్చా రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కుండే కుమార్ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో అభిమానులు నాయకులు హిందూ బంధువులు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది అభిమానులు శుభాకాంక్షలు తెలియజేస్తూ.. చత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటాని అందజేయడం జరిగింది అలాగే అయోధ్య రామ మందిరం సంబంధించిన.. రాముడితో ఉన్న చిత్రపటాన్ని అభిమానులు ఇవ్వడం జరిగింది మరియు భరతమాత చిత్రపటాన్ని అందజేయడం జరిగింది ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని మంచి కార్యక్రమాలు మరెన్నో చేయాలని ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని అలాగే గ్రామంలో ఎప్పుడు పిలిచినా అందుబాటులో ఉండే వ్యక్తి కుండే కుమార్ అన్న అంటూ అభిమానులు తెలియజేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాజీ ఎంపీటీసీ కుండే వెంకటేష్ తో పాటు మాజీ వార్డు మెంబర్లు బిజెపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు హిందూ బంధువులు పెద్ద సంఖ్యలో జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది

# సీజనల్ వ్యాధుల బారి నుండి ప్రజలను కాపాడండి

- **సీజన్ వ్యాధులపై గ్రామాల్లో అవగాహన కల్పించండి**
- **సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఎంపిడిఓ కు వినతిపత్రం అందజేత**



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** నియోజకవర్గ పరిధిలోని దామరచర్ల మండలంలోని గ్రామాలలో సీజనల్ వ్యాధులు, టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ జ్వరాలు చర్మవ్యాధులు మరియు దోమల బారి నుండి ప్రజలను కాపాడాలని శుక్రవారం ఎంపిడిఓ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మాలోతు వినోద్ నాయక్ మాట్లాడుతూ, గ్రామాలలో ప్రత్యేక అధికారి పరిపాలనలో పర్యవేక్షణ లేక ఎక్కడ పనులు అక్కడే కుంటుబడి ఉన్నాయని, ఇంతవరకు గ్రామాలలో డ్రైనేజీల వద్ద బ్లీచింగ్ పౌడర్ కానీ దోమల మందు గాని, చల్లిన పాపాన లేదని, కాలువల వెంబడి వీధులలో పిచ్చి మొక్కలు బాగా పెరిగిపోయి, గ్రామాలలో దోమలు విపరీతంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మండల వైద్యాధికారి అన్ని గ్రామాలలో పర్యటన చేసి, సీజన వ్యాధులు రాకుండా ఉండడానికి కావలసిన జాగ్రత్తల గురించి అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పాప నాయక్, ఎర్రనాయక్, దయానంద్, శ్రీను, సుభాని, విజయ్, బాలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

**జిల్లా బిఆర్ఎస్ నాయకులు తిరందాసు విష్ణు**



**నేటిసాక్షి మిర్యాలగూడ:**తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆర్ టి సి బస్టాండ్లలో మరుగుదొడ్ల వినియోగానికి ప్రభుత్వం మళ్లీ రుసుము ప్రవేశపెట్టాలని చూడడం చాలా దౌర్భాగ్యం అని జిల్లా బిఆర్ఎస్ నాయకులు తిరందాసు విష్ణు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బస్టాండ్లను ప్రధానంగా సామాన్య ప్రజలు ఎక్కువగా వినియోగించుకుంటారని, అలాంటి సమయంలో రుసుము విధించడం ప్రజలకు అదనపు భారంగా మారుతుంది ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని వెంటనే ఎత్తివేయాలని, బస్టాండ్లలో మరుగుదొడ్ల వినియోగం ఉచితంగా కొనసాగించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని గురువారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# 'ఫ్రెండ్లీ ప్రెస్ క్లబ్-కోరుట్ల' ఆధ్వర్యంలో వినాయక వేడుకలు



**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** కాసేపు..పెన్నూ..పేపరూ..కెమెరా పక్కనబెట్టి.. వినాయకుడి ముందు మోకరిల్లారు పాత్రికేయులు.వినాయక నవరాత్రోత్సవాల 'వార్త'లనే కవర్ చేయడమేగాక..తామూ ఈ నవరాత్రోత్సవాలను నిర్వహించుకునేందుకు కంకణబద్దులయ్యారు. కోరుట్ల పట్టణంలోని 'ఫ్రెండ్లీ ప్రెస్ క్లబ్-కోరుట్ల' ఆధ్వర్యంలో తొలి వినాయక వేడుకలు ఘనంగా నిర్వహించారు.స్థానిక ప్రెస్ క్లబ్ లో 'మట్టి విగ్రహాన్ని' ప్రతిష్టించి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చిలువేరి లక్ష్మీరాజం,ప్రధాన కార్యదర్శి కత్తిరాజ్ శంకర్, ఉపాధ్యక్షులు గిన్నెల శ్రీకాంత్,ముఖ్రమ్ మిర్జా,సహాయ కార్యదర్శి వనతడుపుల సంజీవ్,మహ్మద్ జాకీర్ హుస్సేన్,కోశాధికారి శోభన్ రావు, లీగల్ అడ్వైజర్ బద్రి సృజన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణపతి పూజ



**నేటి సాక్షి, దేవరకద్ర ఆగస్టు 28 :**మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు, హైకోర్టు న్యాయవాది మందడి సరోజ్ రెడ్డి స్వగృహంలో వినాయక చవితి పూజలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు పూజా కార్యక్రమాలను సాంప్రదాయ రీతిలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సరోజ రెడ్డి కుటుంబ సభ్యులతో పాటు, బిఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు

# రిటైర్డ్ పోస్టుమాస్టర్ కన్నుమూత..




**నేటి సాక్షి ఆత్మకూర్ :** ఆత్మకూరు మండలం నీరుకుళ్ళ వాస్తవ్యులు సురావు శ్రీనివాసరావు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం ఉదయం కన్ను మూశారు. సూరవు శ్రీనివాసరావు మూడు గ్రామాల ప్రజలకు తన సేవలను అందిస్తూ ఉద్యోగరీత్యా పేరు ప్రఖ్యాతలు సంపాదించిన వ్యక్తి ఆయనకు ఇద్దరు కుమారులు ఒక కూతురు ఉన్నారు. విషయం తెలుసుకున్న మూడు గ్రాముల ప్రజలు భౌతిక గాయాన్ని చూసి కన్నీరు పెట్టుకున్నారు.

# పలు దొంగతనాల్లో పట్టుబడ్డ నలుగురు మైనర్ బాలురులు



**నేటి సాక్షి ఆత్మకూర్ :** ఆత్మకూరు మండలంలోని పలు దొంగతనాల్లో నలుగురు మైనర్లు బాలురులు పట్టు పడ్డారని సిఐ సంతోష్ తెలిపారు అక్కెంపేట గ్రామంలోని సమ్మక్క సారలమ్మ ఆర్చి వద్ద పెట్రోలింగ్ చేస్తుండగా ఓకే బైకుపై నలుగురు వస్తుండగా అనుమానం వచ్చి వారిని విచారించగా వారు జల్సాల కోసం వివిధ బైకుల్లో పెట్రోల్ తీయడం టూ వీలర్ బైక్లను దొంగతనం చేయడం అలాగే కరెంటు మోటార్లను దొంగలిస్తున్నామని ఒప్పుకున్నారు మండలంలోని కందిబండ పెద్దాపూర్ గ్రామాల్లో ఇంటి ముందు పార్కు చేసి ఉన్న రెండు బైకులను కామారం గ్రామపంచాయతీలోని కరెంట్ మోటర్ ను కటాక్షపూల్ చెరువు కట్ట కింద బిగించిన రెండు వ్యవసాయ మోటార్లను దొంగలించినట్లు ఒప్పుకున్నారని ఆత్మకూరు సిఐ తెలిపారు ఈ దొంగతనంలో పాల్గొన్న కాణిపాక వరుణ్, ఎండి ఖాలీ అలకుంట సుశాంత్ కుమ్మరి అభిరామ్, ఉన్నారని వీరిని అరెస్ట్ చేశామని తెలిపారు.

# ప్రారంభమైన రహమాన్ దూలె దర్గా ఉర్సు వేడుకలు



**నేటి సాక్షి, దేవరకద్ర ఆగస్టు 28 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో కొలువుదీరిన హజరత్ సయ్యద్ రహమాన్ ధూలే సాహెబ్ దర్గా ఉరుసు వేడుకలు గురువారం రాత్రి అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ప్రతి ఏడాది సాహెబ్ దర్గా ఉర్సు వేడుకలను ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఈ ఏడాది కూడా ఉరుసు వేడుకలను అనాదిగా వస్తున్న ఆచారం ప్రకారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉర్సు వేడుకల మొదటి రోజు గుసూల్ షరీఫ్ ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉరుసు సందర్భంగా సాహెబ్ దర్గాను రంగరంగుల విద్యుత్ బలుపులతో శోభాయ మానంగా అలంకరించారు. ఉరుసు వేడుకలలోని ప్రధాన ఘట్టమైన గంధోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం ఉదయం 8 గంటలకు నిర్వహించనున్నారు. కావున ఈ ఉరుసు కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరుకావాలని ఉర్సు నిర్వాహకులు కోరారు.